nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూలై 30, 2025 | సంపుటి - 21 | సంచిక 315 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భూ వివాదం కేసులో సీఎం రేవంత్‌కి ఊరట

- పెద్దిరాజు తదితరులు వేసిన పిటిషన్ తిరస్కరణ
- ఫిర్యాదుదారుకు కోర్టు ధిక్కరణ నోటీసులు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసి.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది..



2

## వానదేవుడే బొగ్గును మాయం చేశాడు


6



- భారీ వర్షా లకు కొట్టుకు పోయి ఉంటుంది
- మేఘాలయ మంత్రి ఆసక్తికర సమాధానం
- 4వేల టన్నుల బొగ్గు మాయంపై హైకోర్టు ఆగ్రహం

## ఉద్యోగమే దొడ్డిదారి..

• పదోన్నతికోసం మళ్లీ పైరవీ.. • జీసీసీలో బోగస్ సర్టిఫికెట్ల దందా!



ఉద్యోగమే దొడ్డి దారిన పొందిన ఆయన మళ్లీ ప్రమోషన్ కోసం పైరవీలు చేస్తూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఆ శాఖకే మచ్చ తెస్తున్నాడు.

మహదేవపూర్,జూలై 29(నినాదం):

ములుగు జిల్లా ఏటురు నాగారం ఐటీడీఏ పరిధి లోని గిరిజన కోఆపరే టివ్ కార్పొరేషన్ సంస్థ (జిసిసి)లో కొంతమంది బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ప్రమోషన్ల కోసం ఆ శాఖలో పైరవీలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ సంస్థ బలోపేతానికి కృషి చేయాల్సిన అధికారులే కమీషన్లకు కక్కుర్తి పడి మరి ఆ సంస్థను దివాలా కోరుతనానికి తీసుకు వెళ్ళేటట్లు కొంతమంది అధికారులు ప్రవర్తిస్తుండటం గమనార్హం. ఆ శాఖలో పని చేసే ఓ అధికారి తన బోగస్ సర్టిఫికెట్లతో ప్రమోషన్ పొందడానికి ఆ శాఖ ఉన్నతాధి కారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నట్లు తెలిసింది. అ అధికారి ప్రస్తుతం మేనేజర్ స్థాయిలో నుండి డి ఎం స్థాయికి వెళ్లడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నసదరు అధికారి ప్రస్తుతం ఐటీడీఏ పరిధి లోని జిసిసి లో రెండు చోట్ల మేనేజర్ గా ఇన్చార్జి మేనేజర్ గా పనిచేస్తుండటం, ఆ అధికారివి బోగస్ సర్టి ఫికెట్లని తెలిసిన శాఖపరంగా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం చర్చనీయాంశంగా మారింది.



హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికా రులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్

హైదరాబాద్,జూలై29(నినాదం):

అధికారులతో సీఎం రేవంత్ పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసు కోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదు పాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు**

**అధికారులకు సీఎం రేవత్ ఆదేశం**

## సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య



2

- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్

## అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

**నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఒక ఆధునిక దేవాలయం**

- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
- 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- మంత్రి అడ్లూరితో కలసి గేట్లు ఎత్తిన మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్



నల్లగొండ ప్రతినిధి, జులై 29(నినాదం):

రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ▸▸తరువాయి2లో..

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

3

- హుజూర్‌నగర్‌ను రాష్ట్రంలోనే నెంబర్-1 గా చేస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ గేమ్ చేంజర్స్‌గా అభివర్ణన..

## అడవుల్లో చెట్లే స్మారక స్థూపాలు

**నిర్బంధ పరిస్థితులకు మావోల చెక్**

**సరిహద్దు అడవుల్లో ఘనంగా వారోత్సవాలు**

శిలలపై శిల్పాలు చెక్కినారు అన్నట్లుగా మావోయిస్టులు సైతం వారోత్సవాల నేపధ్యంలో చెట్లనే స్మారక స్థూపాలుగా చెక్కి నివాళులు అర్పి స్తున్నారు. మావోయిస్టు అమర వీరుల వారోత్సవాల నేపధ్యంలో పచ్చని అడవుల్లో చెట్లనే స్మారక స్థూపాలుగా మారుస్తున్న తీరుకు భద్రతా బలగాలు సైతం నివ్వెరపోతు న్నాయట.





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):


సిమెంట్, కంకర, రాళ్లతో స్థూపం నిర్మించడం ఇప్పుడున్న నిర్బంధ పరిస్థి తుల్లో అసాధ్యమని భావించిన మావోయిస్టు పార్టీ గ్రామ కమిటీలు ఒకటి, రెండు రోజుల్లోనే చెట్లను అమరవీరుల 'స్మారక స్థూపాలుగా చెక్కుతున్నారు. అయితే వచ్చే మార్చి నెలాఖరుకల్లా నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం పదే పదే పునరుద్ఘాటిస్తున్న సంగతి తెలిసిందే. ▸▸తరువాయి2లో



## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు

- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థైర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం

2



## ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా ?

**ఆపరేషన్ సిందూర్‌పై సందేహాలా**

- మాజీ హోంమంత్రికి ఉగ్రవాదుల ఉనికిపై అనుమానాలా
- లోక్‌సభలో సిందూర్‌పై అమిత్ షా ప్రసంగం
- చిందబరం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్
- ముగ్గురు పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి

ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చార నేందుకు.. ఆధారాలు ఉన్నాయా అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు. పాక్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వాల్సిన అవసరం ఏంటంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశ్నించారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు.

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తాయనుకుంటే.. సందేహాలు వ్యక్తం చేస్తున్నాయంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిత్ షా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు.

న్యూఢిల్లీ,జూలై29(నినాదం):

ఉగ్రవాదులను మట్టు-బెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అమిత్ షా అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలున్నా యని స్పష్టం చేశారు. ఉగ్రవాదుల నుంచి కొన్ని పాక్ వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నా మని అమిత్‌షా క్లారిటీ ఇచ్చారు. ▸▸తరువాయి2లో..





## మూడోరోజు బిజీగా సీఎం సింగపూర్ పర్యటన

- వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో భేటీ
- కెప్పెల్ కార్పొరేషన్ ఈడీతో సమావేశం

అమరావతి, నినాదం:

నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మౌలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు.

2

## ఏపీలో రేషన్ మరింత స్మార్ట్

- క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు
- ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ
- రేషన్ పంపిణీలో ఇక మరింత పారదర్శకత
- మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

5

## సరస్వతీ పవర్ షేర్ల బదిలీ కుదరదు

**జగన్‌కు భారీ ఊరట**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు భారీ ఊరట లభించింది. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ వాటాల బదిలీపై జగన్ వేసిన పిటిషన్‌ను అనుమతించింది. విజయలక్ష్మి, షర్మిలకు వాటాలు బదిలీ నిలుపుదల చేయాలని జగన్ పిటిషన్‌పై ఏకీభవించింది. విజయలక్ష్మి, షర్మిలకు బదిలీ అయిన వాటాలను నిలుపుదల చేస్తూ తీర్పు వెలువరించింది.



5

## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక



2



## భూ వివాదం కేసులో సీఎం రేవంత్‌కి ఊరట

**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధించిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు– సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు–, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ– స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ .. పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.పెద్దిరాజుతోపాటు– ఆయన తరపు న్యాయవాది రితేష్ పాటిల్‌కు ధర్మాసనం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. కోర్టు సాక్షిగా పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సీజేఐ.. పిటిషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటిషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితీష్ పాటిల్ కోరగా.. అందుకు సీజేఐ నిరాకరించారు. పిటిషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీసుపై లిఖిత పూర్వకంగా సమాధానం ఆదేశించారు. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని స్పష్టం చేస్తూ... విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

## అడవుల్లో చెట్లే స్మారక స్థూపాలు

**మొదటిపేజీ తరువాయి**

ఇందులో భాగంగానే ఆయుధాలను చేబూనిన మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని, ఆపరేషన్ కగార్ ను నిలిపేసే ప్రసక్తే లేదని కేంద్రంతోపాటు ఛత్తీస్ గఢ్ రాష్ట్ర పాలకులు సైతం స్పష్టం చేస్తున్న విషయం కూడా విదితమే. భద్రతా బలగాల గాలింపు చర్యలు, నిర్వహిస్తున్న వరుస ఆపరేషన్ల ఫలితంగా మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలు అనేక మంది ఎన్కౌంటర్లలో మరణిస్తున్నారు. ఇదే దశలో వందలాది మంది నక్సలైట్లు లొంగుబాటు మార్గంను కూడా ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్ గఢ్ లోని తీవ్రవాద ప్రాబల్యం గల నారాయణ్ పూర్, దంతెవాడ, బీజాపూర్, కాంకేర్, సుక్మా తదితర జిల్లాల్లో భద్రత బలగాలు నక్సల్స్ ఏరివేతతోపాటు వారి ఆనవాళ్లను సైతం లేకుండా చేస్తున్నాయి. అబూజ్ మడ్, కర్రెగుట్ట, నేషనల్ పార్క్ వంటి కీలక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆపరేషన్లలో భద్రతా బలగాలు భారీ విజయాలనే సాధిస్తున్నాయి. ఇదే దశలో గతంలో నక్సల్స్ నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాలను కూల్చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. కాంక్రీట్ పదార్థాలతో గతంలో నిర్మించిన భారీ స్థూపాలను పేల్చేసిన, గునపాలతో కూల్చేసిన ఘటనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఛత్తీస్ గఢ్ అడవుల్లో సరికొత్త రీతిలో నక్సల్స్ స్మారక స్థూపాలు కనిపిస్తున్నాయి. ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ కకావికలమవుతున్న పరిస్థితుల్లో, పరిణామాల్లోనూ ఈ సరికొత్తగా అడవుల్లో చెట్లనే అమర వీరుల స్మారక స్థూపాలు నిర్మించుకోవడం కలకలం రేపుతున్నాయి.

## మూడోరోజు బిజీగా సీఎం సింగపూర్ పర్యటన

**మొదటిపేజీ తరువాయి**

సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో బేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్టాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ–, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు. అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగాలలో పెట్టు–బడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి భేటీ– అయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడులపై ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టు–బడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం స్పష్టం చేశారు. అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ– అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టు–బడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ – టె–క్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది.



# కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు



**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచ్చారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్చాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణు బాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని, స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది. తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మోడీ మండిపడ్డారు.తద్వారా సైన్యం మనోస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు. మీడియా హెడ్‌లైన్లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు మీడియా హెడ్‌లైన్లలో ఉండొచ్చేమో గానీ.. ప్రజల మనస్సుల్ని గెలవలేరని అన్నారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దౌర్భాగ్యం. సర్జికల్ `టస్టైక్స్' విషయంలోనూ కాంగ్రెస్ నేతలు ఇలాగే మాట్లాడారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడూ ఇలాగే మాట్లాడారు. పాక్ నుంచి అభినందన్‌ను మోదీ ఎలా తెస్తారో చూస్తామన్నారు. మేం ఆయన్ను సురక్షితంగా భారత్‌కు తీసుకొచ్చాం. విపక్షాల తీరు చూసి దేశమంతా నవ్వుకుంటోంది. భారత రక్షణ దళాల శక్తి, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది. భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. నేనెప్పుడూ భారత ప్రజల పక్షమే. భారతీయుల భావనలతో నా స్వరం మిళితం చేసుకొని ముందుకెళ్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో నాపై నమ్మకం ఉంచినందుకు దేశ ప్రజలకు రుణపడి ఉన్నానని మోడీ అన్నారు. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంని స్పష్టం చేశారు. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాంఅని ప్రధాని మోదీ హెచ్చరించారు. పహల్గాం దాడి ఉగ్రవాదులను సైతం మట్టు–బెట్టామన్నారు. ఆపరేషన్ మహాదేవ్ చేపట్టి ఉగ్రవాదుల్ని ఏరివేస్తున్నట్లు– చెప్పారు.



## ఉగ్రమూకలను అణచివేస్తే సంతోషించరా ?

**మొదటిపేజీ తరువాయి**





ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు– కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. పహల్గాం ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడిరచారు. పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మంతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు– నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు– పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్లు– అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు– పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతిస్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్‌ఐఎకు అప్పగించామని వివరించారు.ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు– స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హోంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడి వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్తాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హోంశాఖ మంత్రి తెలియజేశారు.

## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

### ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక

**హైదరాబాద్, నినాదం:**



బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేడ్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండిరగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండిరగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు–న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఫీషియల్ గా అఖిలపక్షంను ఢల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఢల్లీకి రావాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీలకు ప్రభుత్వం లేఖలు రాయలన్నారు. పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం డ్రామా చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా శూన్యం అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ తప్పించుకుంటోందని విమర్శించారు. బీజేపీ బీసీ సీఎం, బీసీ పీఎం అంటు–న్న బీజేపీకి బీసీలపై చిత్తశుద్ధి లేదని కవిత ధ్వజమెత్తారు.

## అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

**మొదటిపేజీ తరువాయి**



ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగు నీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జున రావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య

**న్యూఢిల్లీ,జూలై29(నినాదం):**

ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిరదని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడిరచారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.మరోవైపు.. భారత్–పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు– తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

### మూసీ కాలువలో భారీ కబ్జాల కూల్చివేత

**హైదరాబాద్, నినాదం:**

హైడ్రామరోమారు కొరడా ఝుళిపించింది. ఆక్రమణలపై వేటు వేసింది. హైదరాబాద్ ఎంజీబీఎస్ వద్ద మూసీ నదిలో ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. కొందరు ప్రైవేటు– వ్యక్తులు మూసీలో మట్టి పోసి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సు నుంచి రూ.300, ఒక్కో గుడిసె నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ స్థలంపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించారు. ప్రభుత్వ ఆదేశాలతో పార్కింగ్ స్థలాన్ని హైడ్రా పరిరక్షించింది. ఇలా మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు.




# రేషన కార్డుల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

**పేదల మోహములో సన్నాల సంతోషం**
**సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత**
**దొండపాడు-2 లిఫ్ట్ కి క్యాబి నెట్ ఆమోదం.. మంత్రి ఉత్తమ్**
**అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు...**
**ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**



**హుజూర్ నగర్,జూలై 29 ( నినాదం) :** పేదవారికి కడుపు నింపి ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమాలన్ని మించిన సంక్షేమ పథకాలు భారత దేశ చరిత్రలో లేవన్ని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య పంక్షన్ హాల్ నందు మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో లబ్ధిదారులకి నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పంపిణి చేసిన ఉగాది పర్వదినం నిలిచి పోతుందని,అలాగే తిరుమలగిరి నుండి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కార్యక్రమం కూడా చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో సూర్యాపేట జిల్లా నుండి ప్రారంభించిన రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. గతంలో 10,600 కోట్లు ఖర్చు పెట్టి 89.95 లక్షల కార్డులకు 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవారి కడుపు నింపేలా 13,000 కోట్లతో 97.90 లక్షల కార్డులకు 3.10 కోట్ల మందికి కేజీ 57 రూపాయలు ఖర్చు పెట్టి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకి సన్న వడ్లు పండించేందుకు బోనస్ 500 ఇస్తున్నామని, సన్న వడ్లు సేకరించి మిల్లింగ్ చేసి దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వారు కడుపు నిండా తినేలా రాజకీయాలకి అతీతంగా నూతన కార్డులు,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చింతలపాలెం మండలంలో గతంలో 12,000 కార్డులుంటే 1116 కొత్తగా ఇవ్వనున్నామని, గరిడేపల్లి మండలంలో పాతవి 17000 ఉంటే కొత్తవి 2446,హుజూర్నగర్ లో పాతవి 18000, కొత్తవి 2300, మట్టంపల్లి మండలంలో పాతవి 13,800 ఉంటే కొత్తవి 1400,మేళ్లచెర్వులో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1200,నేరేడుచర్ల లో పాతవి 11,000 ఉంటే కొత్తగా 1700 అలాగే పాలకీడులో 7000 పాతవి ఉంటే 812 కొత్తవి మొత్తం 11,000 కార్డులు నూతనంగా మంజూరు చేశామని దీని ద్వారా 52,000 మందికి సన్న బియ్యం తినే హక్కు కల్పించామని తెలిపారు. 18 సంవత్సరాల తర్వాత జూలై మాసంలో సాగు నీరు వదలటం జరుగుతుందని నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఇందిరా గాంధీ ప్రారంభించారని నేటికీ చెక్కు చెదరలేదు అని తెలిపారు.396 కోట్ల రూపాయలతో 10,000 ఎకరాలకి నీరు అందించే రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ దొండపాడు 2 కి క్యాబినెట్ ఆమోదం తెలపటం జరిగిందని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గం ని రాష్ట్రములోనే నెంబర్ 1 గా చేస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఇంచార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, 200 యూనిట్ల కరెంట్, ఉచిత బస్సు, ఉద్యోగాలు,ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషితో ప్రతి పేదవారికి ఆహార భద్రత కల్పించే సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డులు అందిస్తామని, అర్హులైన అందరూ రేషన్ కార్డులకి దరఖాస్తు చేసుకోవచ్చు అని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి ఎస్ చౌహాన్,జిల్లా ఎస్పీ కె నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ మోహన్ బాబు,తహసీల్దార్ లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్య ఇది తగునా!

**ఆరోగ్యశ్రీ చెక్కులు ప్రభుత్వం నుండి మంజూరైన ఎదురుచూపులే**
**లబ్ధిదారులకు అందకుండా అధికార పార్టీ నాయకుడు ఇష్టారాజ్యం**
**పట్టించుకోని మండల అధికారులు**
**కలెక్టర్‌ను ఆశ్రయించిన రామ్ క్యా తండా బాధితుడు**



**ఖమ్మం జూలై 29(నినాదం):** మంత్రివర్య ఇది మీకు తగున అని రఘునాథపాలెం మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండి మంజూరైన ఏ పథకమైనా అధికారులు అందించవలసి ఉంది. కానీ ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో వింత పోకడ నడుస్తుంది. మంత్రి క్యాంప్ ఆఫీస్ నుండి లబ్ధిదారులకు మంజూరైన ఆయా పథకాలు అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందించవలసి ఉంది. కానీ ప్రభుత్వం నుండి మంజూరైన ఆరోగ్యశ్రీ చెక్కు తమ పార్టీ వారు కాదని, ఆ చెక్కును మంత్రి కార్యాలయం నుండి రాంక్యా తండా గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు తీసుకొని వచ్చి లబ్ధిదారులకు ఇవ్వకుండా తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఈ విషయంపై మంగళవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

**బాధితుడు చెప్పిన వివరాలు ప్రకారం...**



నేను బానోత్ జాలోత్ లచ్చు, తండ్రి: ..., నివాసం: రాంక్యాతండా గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా, విషయమేమనగా నా ఆరోగ్యం బాగోలేక మోకాళ్ల సర్జరీ చేయించుకున్నాను. ఇందుకు గాను రూ.4,00,000/- రూపాయలు ఖర్చు అయినది. నేను 2024 ఆగస్ట్ న ప్రభుత్వ సహాయం కోసం నా యొక్క సర్జరీ బిల్లులు పెట్టి మంత్రిగారి క్యాంప్ కార్యాలయంలో బిల్లులు ఇచ్చాను. వాళ్లు మాకు పెట్టడం జరిగింది. అందుకు గాను ప్రభుత్వం ద్వారా మార్చి 2025 న రూ.60,000/- చెక్ ను ప్రభుత్వం మంజూరు చేసింది. చెక్ రిలీజ్ అయిన నెంబర్: 183453 అట్టి చెక్కు మాకు తెలియకుండా మా గ్రామానికి చెందిన తేజావత్ వెంకన్న తండ్రి: తులిస్యా అను వ్యక్తి చెక్కు ఇంట్లో పెట్టుకొని అడిగినా ఇవ్వకుండా మమ్మల్ని మీ చెక్ రాలేదు మీరు మంత్రిగారి కార్యాలయం కు వెళ్లి ఎవరికైతే బిల్లులు ఇచ్చారో వాళ్లని మీ చెక్ అడుక్కోండి. మేము మంత్రిగారి కార్యాలయానికి వెళ్లి అడుగగా మీ చెక్కు రాలేదు అని చెప్పినారు. అట్టి విషయం గురించి నేను హైదరాబాద్ సెక్రటేరియట్ కార్యాలయం కు వెళ్లి అడుగగా మీకు చెక్ రిలీజ్ అయినది. అని చెప్పి మాకు చెక్ రిలీజ్ అయిన ఐ.డి.నెంబర్: 183453 ఇచ్చారు. ఈ నెంబర్ తీసుకొని వచ్చి మంత్రిగారి కార్యాలయంలో చూపించగా అక్కడ సిబ్బంది వారు ఆన్ లైన్ లో ఇట్టి నెంబర్ ను చూడగా మీ చెక్ రిలీజ్ అయినది. మీ ఊరికి సంబంధించిన తేజావత్ వెంకన్న తండ్రి: తులిస్యా అనే వ్యక్తికి మీ చెక్కు 21 మార్చి, 2025న ఇచ్చినామని అని తెలియచేసారు. మేము వెళ్లి మరల వెంకన్నను అడుగగా నేను చెక్ ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకోపో అని దురుసుగా మాట్లాడి నన్ను మీరు ఏం చేయలేరు అని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇలా మా ఊరిలో ఎంతోమందిని ఎన్నో రకాలుగా ఇలానే బెదిరిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి చెక్కు ను మంత్రి గారి క్యాంపు కార్యాలయం నుంచి తీసుకొచ్చి అందర్నీ ఇలానే బెదిరిస్తున్నారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**కార్పొరేట్ కార్యాలయం :** 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. **రిజిస్టర్డ్ కార్యాలయం :** కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన** [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడినది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు, రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 606107510404101 1) హోరుట్ల నంద కిషోర్ తండ్రి హోరుట్ల ఈశ్వరయ్య, 2) హోరుట్ల శృతిక భర్త హోరుట్ల నంద కిషోర్. | తెలంగాణ, హైదరాబాద్, నాంపల్లి వద్ద గల 60 చ.గ.లు లేదా 50.22 చ.మీ.ల విస్తీర్ణంలో మున్సిపల్ ఇం.నెం.11-6-741, ఇంటి యూవదాస్తి. సరిహద్దులు : ఉత్తరం : ఇం.నెం.677, దక్షిణం : ఇం.నెం.675, తూర్పు : ఇం.నెం.767/బి, పడమర : రోడ్. | 13.05.2025 10.05.2025 నాటికి రూ.16,95,237.12 (రూపాయలు పదహారు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ముప్పై ఏడు మరియు పైసలు పన్నెండు మాత్రమే) | 28.07.2025 |

సం/-
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ — అధీకృత అధికారి,
తేది : 28.07.2025 — SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | Loan A/C. No(S). :HL24CTP000118569 1. శ్రీ/శ్రీమతి మహమ్మద్ నస్రీన్ 2. శ్రీ/శ్రీమతి షేక్ హకీమ్ అందరి నివాసం: ఇం.నెం. 5- 280/6డి బంగారిగడ్డ చౌటుప్పల్ మండలం, ప్రభుత్వ ఆలయం దగ్గర, నల్గొండ, తెలంగాణ - 508252 ఇక్కడ కూడా : ప్లాట్ నెం. 1, నార్త్ పార్ట్/1 మరియు 1, నార్త్ పార్ట్/2, చౌటుప్పల్ మునిసిపాలిటీ, బ్లాక్ నెం. 3, ఇంటి నెం. 3-549/2, చౌటుప్పల్ గ్రామం, చౌటుప్పల్ మండలం, యాదగిరి భువనగిరి జిల్లా, తెలంగాణ, 508252 | Rs. 28,80,000/- | 23.07.2025 10.07.2025 నాటికి రూ. 29,67,488/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జెడ్.పి.యాదాద్రి భువనగిరి, ఎం.పి.చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ వద్ద ఉన్న నివాస జోన్, తంగడ్‌పల్లి వివారు రాజీవ్ విగ్రహం, బ్లాక్ నెం.3, సర్వే నెం.320లోని 114.00 చ.గ.లు లేదా 95.3 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము (కట్టుబడి ప్రదేశము మరియు ఖాళీ ప్రదేశముతో కలుపుకొని) మొత్తం ప్లింత్ ఏరియా 1118 చ.అ.లు, మొదటి అంతస్తు 559.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ 559.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ కట్టుబడి ప్రదేశముతో బ్రిక్ వాల్స్‌లో నిర్మించబడిన ప్లాట్ నెం. 1 ఉత్తర భాగము/1 మరియు ఓపెన్ ప్లాట్ నెం. 1 / ఉత్తరం పార్ట్/2లోని ఇం.నెం. 3-549/2, అసెస్‌మెంట్ నెం. 1256105221 యూవదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దోనూరు లావణ్య ప్లాట్, దక్షిణం: బూరుగు రాములమ్మకు ఉత్తరం వైపున 11 ప్లాట్, తూర్పు: 18'-0' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఎ.పి.ఆర్.జె.సి. స్కూల్ |
| 2 | Loan A/C. No(S). :HL29EIL000138417 1. శ్రీ/శ్రీమతి పొడుగు సాయి కుమార్ 2. శ్రీ/శ్రీమతి నారాయణశెట్టి సుష్మా అందరి నివాసం: :- హెచ్ నెం.3-88/60, సాయి వైభవ్ కాలనీపటాన్చెరు, ఇంద్రేశం, సంగారెడ్డి, వైభవ్ కాలనీ ఫేజ్ 2 దగ్గర, మెదక్, తెలంగాణ - 502319 అలాగే వద్ద: హెచ్. నెం. 3-88/60, మొత్తం గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నంబర్లు. 1117/ ఎండ్ వైభవ్/ఎ. మహేశ్వరి నిలయం, ఇంద్రేశం గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 502319 | Rs. 34,70,000/- | 23.07.2025 10.07.2025 నాటికి రూ. 35,83,177/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఎనభై మూడు వేల నూట డెబ్బై ఏడు మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, ఇంద్రేశం జి.పి క్రింద సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామం, అస్సెస్‌మెంట్ నెం.868, సాయి వైభవ్-2 వద్ద ఉన్న ఆర్‌సిసితో కవర్ చేయబడిన రూఫ్, (రూఫ్ కామన్ ఏరియా మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ స్పేస్) (ఉమామహేశ్వరి నిలయం), పూర్తి గ్రౌండ్ ఫ్లోర్, 1085 చ.అ.ల కట్టుబడి ప్రదేశము కలిగిన (మొత్తం ఏరియా 160 చ.గ.లలోనిది) 53.33 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో సర్వే నెం.లు 154లోని ప్లాట్ నెం.117/పార్ట్ & 117/ఎ పై నిర్మించబడిన ఇంటి నెం.3-88/60.సరిహద్దులు: మొత్తం సైట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.117/భాగం, దక్షిణం: ప్లాట్ నెం.118, తూర్పు: ప్లాట్ నెం.128, పశ్చిమం: 20' వెడల్పు గల రోడ్డు. మొత్తం సైట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం : నల్గొండ, సంగారెడ్డి, తెలంగాణ, — సం/- అధీకృత అధికారి
తేది : 23.07.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
A Government of India Undertaking

మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్ (SOL Id: 13831) - మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 8688794150.
e-Mail: ubin0813834@unionbankofindia.bank;

## అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)

**Ref: 13831/SARFAESIA/Sale Notice/ 901250258-3/2025-26 Date: 29-07-2025**

దిగువవారికి: రుణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా దాని భాగస్వామి/ నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి లక్ష్మీనారాయణ గౌడ్, **చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, **చిరునామా-3:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com, **నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, మొబైల్: 9502143404, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956@gmail.com, **భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 5-96, నకిరేకల్ మం॥, చందుపట్ల, నల్గొండ, తెలంగాణ-508211, మొబైల్: 9848993563, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956 @gmail.com, **హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్, చిరునామా-1:** డోర్ నెం. 14-2-24, సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), మామిళ్ళగూడెం (గ్రా॥), నల్గొండ మం॥ & జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 1-4-242/ 132/1, బాలాజీ నగర్, న్యూ బస్టాండ్ దగ్గర, బైపాస్ రోడ్, సూర్యాపేట, తెలంగాణ-508213, మొబైల్: 9963254353, ఇ-మెయిల్ ఐడి: srisrinivasariceindustries956 @gmail.com.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధిగా దాని భాగస్వామి/నిర్వహణ భాగస్వామి: శ్రీ రాపర్తి మణికంఠ గౌడ్ తండ్రి రాపర్తి సత్యనారాయణ గౌడ్, భాగస్వామి: శ్రీ తండు శ్రీనివాసులు తండ్రి తండు లచ్చయ్య, హామీదారు: శ్రీమతి/శ్రీ రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ గౌడ్** లకు చెందిన ఆస్తి అమ్మకము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 13831-మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్, నల్గొండ జిల్లా-508207** వారు **తేది: 04.03.2025తో డిమాండ్ నోటీస్** జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ **13(4)** క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 29.05.2025 (ఖాళీ ప్లాట్లు) & 25.06.2025 (పి & ఎం)**న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనముగా స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల** తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**సెక్యూరిటీ: ప్రాథమిక సెక్యూరిటీ: స్టాక్/బుక్ డెట్స్ & ప్లాంట్ మెషినరీ హైపోథెకేషన్: తెలంగాణ-508001, నల్గొండ మం॥ & జిల్లా, మామిల్లగూడెం (గ్రా॥), హనుమాన్ నగర్ టెంపుల్ (ఓల్డ్ సిటీ), సర్వే నెం. 609/ఆర్‌యు & 609/ఎల్‌యు, డోర్ నెం. 14-2-24 వద్ద మెస్సర్స్ శ్రీ శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ (సిఐఎఫ్ ఐడి: 901250258) కు ప్రాథమిక భద్రతగా హైపోథెకేషన్ చేయబడిన క్రింది ప్లాంట్ & మెషినరీ / పరికరాలు / యుటిలిటీలు మరియు పైన పేర్కొన్న ప్లాంట్ & మెషినరీ యొక్క వివరాలు దిగువ పేర్కొనబడినవి.**

**P & M/పరికరాలు/వినియోగాల వివరణ: 1.** Clarity Colour Sorter 320 channels, 40 MT Silo (2 Sets) & 8 inch Bucket Elevator (2 Sets), **2.** Fully Electronic Lorry Weigh Bridge, **3.** 32 MT Drier Plant (Raw) & Furnace, **4.** Automatic Loading Machine, **5.** Stone Separator, **6.** Blower 7.5 HP, **7.** Husk Fan, **8.** Separator VFD Pannel-CE, **9.** VFD Pannel Sensor for RPS 20-CE, **10.** Rice Whiteners, **11.** Blower 15 HP, **12.** Whiteners, **13.** Blower 12.5 HP, **14.** Silky Polisher, **15.** Blower 10 HP, **16.** Length Grader, **17.** Sifter 125, **18.** Grain Discharger 28 Ft, **19.** 10" Grain Discharger, **20.** Motors 30 HP, **21.** Motors 40 HP, **22.** Motors 60 HP.

**కొల్లటరల్ సెక్యూరిటీ: ఆస్తి యొక్క షెడ్యూల్: శ్రీమతి రాపర్తి రమణ భర్త రాపర్తి సత్యనారాయణ** కు చెందియుండి తెలంగాణ-508213, సూర్యాపేట జిల్లా, చివేముల మం॥, ఐలాపురం గ్రా॥ వద్ద సర్వే నెంలు. 94/ఇ1/1, 95ఎ2, 95ఇఇ, 95ఆర్‌యు1, 95ఎ, 95ఎ4, 95వియు1 లలో 2758.10 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 1, 2, 7, 8, 9, 10, 11 & 12 లలోని నివాస ఖాళీ ప్లాట్ల యూవదాస్తి. **సరిహద్దులు: ప్లాట్ నెం. 1 & 2 కొరకు: ప్లాట్ కొరకు వాస్తవ ప్రకారం:** తూర్పు: ప్లాట్ నెం. 3 & 4, పడమర: ప్రహారిగోడ & రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 5, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు.
**ప్లాట్ నెం. 7 & 12 కొరకు: ప్లాట్ కొరకు వాస్తవ ప్రకారం:** తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: ఇతరుల రోడ్డు, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 6.

ప్రదేశం: మీర్‌బాగ్ కాలనీ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది: 29.07.2025 — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మీర్‌బాగ్ కాలనీ బ్రాంచ్

HINDUJA HOUSING FINANCE

## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
నమోదిత కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, తమిళనాడు, భారతదేశం.

**డిమాండ్ నోటీసు**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు HHFL నుండి మీ స్థిరాస్తిని తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణ సౌకర్యం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద బకాయిలను తిరిగి వసూలు చేయడానికి డిమాండ్ నోటీసును చివరిగా తెలిసిన చిరునామాలకు పంపిన, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3(1) తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన -మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.


| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఏఎన్ నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1.శ్రీ ధార్త్రిక రాజు, ...రుణగ్రహీత, 2.శ్రీ ధార్త్రిక లక్ష్మి, ...సహ-రుణగ్రహీత, 3.శ్రీ. ధార్త్రిక భరత్ కుమార్, ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 4-3-8/2/9/1, తులసి నగర్, జగిత్యాల, టిఎస్-505327, జగిత్యాల రూరల్, జగిత్యాల, తెలంగాణ, భారతదేశం- 505327. రుణ దరఖాస్తు నం. AP/KRM/VMLD/A000000054 & రూ.10,00,000/- | 03-07-2025 | 07/07/2025 RS.7,09,150/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి క్రింద జగిత్యాల మున్సిపాలిటీ, తులసినగర్ లోకాలిటీ వద్ద ఉన్న జగిత్యాల టౌన్ మరియు జిల్లా వద్ద ఉన్న 852.00 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్‌ప్లింత్ ఏరియా, 175.46 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.12లోని సర్వే నెం. 1407లో ఇంటి నెం. 4-3-8/2/9/1 గల గృహం యూవదాస్తి. సరిహద్దులు తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: విక్రేతల ప్లాట్ (ప్లాట్ నెం.11), ఉత్తరం: కోటగిరి పద్మ ప్లాట్ (ప్లాట్ నెం.23), దక్షిణం: 24 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 2 | 1. శ్రీమతి మాదేటి రాధ, ...రుణగ్రహీత, 2. శ్రీ మాదేటి చిన్న రాజు, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-114/14 మండెపెల్లి , మండెపెల్లి సిరిసిల్ల, రూరల్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం- 505405 మరియు సర్వే నెం. 436, డోర్ నెం. 2-114/2/బి/3ఎం అందేపల్లి గ్రామం, తంగల్లపల్లి మండలం, మండేపల్లి, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం- 505405. రుణ దరఖాస్తు నం. No.AP/KRM/VMLD/A000000221 & రూ.10,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.9,84,232/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గ్రామ పంచాయతీ మండేపల్లి & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిరిసిల్ల & జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగల్లపల్లి మండలం, మండేపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.436లోని 159.70 చ.మీ.లకు సమానమైన అనగా 191 చ.గ.లు (ఆర్‌సిసి ప్లింత్: 280 చదరపు అడుగులు, & టిన్ ప్లింత్: 560 చదరపు అడుగులు) విస్తీర్ణము గల జి.పి.డోర్ నెం. 2-114/2/బి/3 గల ఖాళీ ప్రదేశముతో ఆర్‌సిసి & టిన్స్ షీట్స్ ఇల్లు యూవదాస్తి. సరిహద్దులు:- తూర్పు:60 అడుగుల రోడ్డు. పడమర: జడల సంధ్య ఇల్లు. ఉత్తరం:18 అడుగుల రోడ్డు. దక్షిణం: ఇతరుల ఓపెన్ ప్లేస్. | | |
| 3 | 1. శ్రీ మాగిని హనుమంతు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి మాగిని చిన్నక్క ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇక్కడ ఇం.నెం. 5-73/20, మాదాపూర్, మాదాపూర్, రూరల్, భారతదేశం- 505330 మరియు ఇం.నెం. 5-88/14/ఎ, మాదాపూర్, కోరుట్ల, జగిత్యాల, 505326, మాదాపూర్, కోరుట్ల, జగిత్యాల, 505326, అర్బన్, కోరుట్ల, తెలంగాణ, భారతదేశం - 505326. రుణ దరఖాస్తు నెం. AP/WGL/DRMM/A000000061 & రూ.14,00,000/- . | 03-07-2025 | 07/07/2025 Rs.14,19,480 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోరుట్ల మరియు గ్రా పంచాయతీ మాధాపూర్ పరిధిలోని జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, మాధాపూర్ గ్రామం వద్ద ఉన్న 238.98 చ.గ.లు లేదా దానికి సమానమైన 199.81 చ.మీ.ల (ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 741.76 చ.అ.లు) విస్తీర్ణము గల భూమిలోని ఇం.నెం. 5-88/14/ఎ గల ఆర్‌సిసి భవనం యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: జంగాల గంగారాం ఓపెన్ ప్లేస్, పశ్చిమం: వేముల రాజు ఓపెన్ ప్లేస్, ఉత్తరం: మంగళి గోపి ఓపెన్ ప్లేస్, దక్షిణం: రోడ్డు. | | |
| 4 | 1. శ్రీమతి గారిగే ప్రమీల, ...రుణగ్రహీత, 2. శ్రీ గ్యారీగే సచిన్, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-3-198 కొత్త ధోబివాడ, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ 505001 మరియు ఇం.నెం. 2-3-198, ధోబివాడ, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం- 505001. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000672 & రూ.15,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.14,36,240/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కరీంనగర్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ ప్రాపర్, న్యూ ధోబివాడ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం 80.79 చ.గ.లు లేదా 67.54 చ.మీ.ల విస్తీర్ణము గల ఏరియాతో 526.09 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన డోర్ నెం. 2-3-198 గల ఆర్‌సిసి గృహం యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ లేన్, పశ్చిమం: కొత్తకొండ పోచయ్య ఇల్లు, ఉత్తరం: పి.లక్ష్మీకాంతం ఇల్లు, దక్షిణం: 1వ పార్టీ ఆస్తి. | | |
| 5 | 1. శ్రీ సనా శ్రీనివాస్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి సనా లావణ్య, ... సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 8-3-211/2/ఎ/1, టిఎన్‌జిఓ శాంతి నివాస్ ఎన్‌క్లేవ్, కరీంనగర్, కరీంనగర్, భారతదేశం- 505001. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000846 & రూ.20,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.20,00,523/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ టౌన్, భగత్‌నగర్ లొకాలిటీ, రాంపూర్ ఏరియా వద్ద ఉన్న సర్వే నెం.లు 918 & 919లలోని ప్లాట్ నెం.1 నుండి 6లలో "టిఎన్‌జిఓస్ శాంతి నివాస్ ఎన్‌క్లేవ్"కు సంబంధించిన మొత్తం ఏరియా 1632 చ.గ.లు లేదా 1364.46 చ.మీ.ల ఏరియా గల ఖాళీ భూమిలో 54.40 చ.గ.ల భూమి అవిభాజ్య వాటా. మొత్తం అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు:40 అడుగుల వెడల్పు రోడ్డు. పశ్చిమం: జాలి శ్రీరామ్ రెడ్డి యొక్క ఇంటి నం.8-3-211, 30 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు అశోక్ యొక్క ఇంటి నం.8-3-210/2/1. ఉత్తరం: గంగాధర్ యొక్క ఇంటి నం.8-3-211/1. దక్షిణం: కె. రాజి రెడ్డి యొక్క ఇంటి నం.8-3-209/ఎ. ఆస్తి యొక్క షెడ్యూల్: సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కరీంనగర్ టౌన్, భగత్‌నగర్ లొకాలిటీ, రాంపూర్ ఏరియా వద్ద ఉన్న సర్వే నెం.లు 918 & 919లలోని ప్లాట్ నెం.1 నుండి 6లలో "టిఎన్‌జిఓస్ శాంతి నివాస్ ఎన్‌క్లేవ్"కు సంబంధించి కార్ పార్కింగ్‌తో పాటు మొదటి అంతస్థుఓ ఆర్‌సిసి నిర్మాణము మరియు 1173.04 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ డోర్ నెం. 8-3-211/2/ఎ/1 గల ఫ్లాట్ నెం.102. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:6'-6" వెడల్పు కారిడార్. పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: లిఫ్ట్ మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ ప్రదేశం. | | |
| 6 | 1. శ్రీ చిన్నాల సదయ్య, ...రుణగ్రహీత, 2. శ్రీమతి చిన్నాల రమాదేవి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 5-5 వల్భాపూర్ వీణవంక, వల్భాపూర్, ఇం.నెం. 5-5 వల్భపూర్ వీణవంక, తెలంగాణ రువాన్నపూర్, తెలంగాణ 505129. మరియు ఇం.నెం. 5-17/1, వల్భాపూర్, వీణవంక, జమ్మికుంట.505129, రూరల్, వీణవంక, తెలంగాణ, భారతదేశం- 505129. రుణ దరఖాస్తు నెం. AP/WGL/KRNR/A000000935 & రూ.11,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.11,02,273/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ రిజిస్ట్రార్ హుజూరాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికార పరిధి క్రింద వల్భాపూర్ గ్రా పంచాయతీ పరిధిలోని కరీంనగర్ జిల్లా, వీనవంక మండలం, వల్భాపూర్ గ్రామం వద్ద ఉన్న 608.86 చ.అ.ల ఆర్‌సిసి స్లాబ్ ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడిన 210.71 చ.మీ.లకు సమానమైన 252.02 చ.గ.ల మొత్తం ఏరియాలో ఖాళీ ప్రదేశముతో ఇంటి నెం. 5-17/1 గల ఆర్‌సిసి స్లాబ్ గృహం యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్డు. పశ్చిమం: చిన్నల మల్లయ్య భూమి, ఉత్తరం: 9 అడుగుల రోడ్డు, దక్షిణం: పెరుమల్ల రాజయ్య ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ ప్రశాంత్ బెంకి, ...రుణగ్రహీత, 2. శ్రీ సరస్వతి బెంకి, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-100/7/5/ఎ ఆర్మూర్ మండల్ కోట ఆర్మూర్ నిజామాబాద్ తెలంగాణ- 503224 మరియు ఇం.నెం. 1-100/7/5/ఎ, సర్వే నెం 228/1 & 228/2 ల్యాండ్ ఏరియా 204.75 చ.గ.లు, ప్లాట్ నెం 8 కొత్త ఆర్మూర్ నిజామాబాద్- 503224. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000056 & రూ.20,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.18,47,115/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ ఆర్మూర్, జిల్లా రిజిస్ట్రేషన్ నిజామాబాద్, జిల్లా & జిల్లా పరిషత్ నిజామాబాద్, మండల పరిషత్ ఆర్మూర్, మున్సిపాలిటీ ఆర్మూర్, ఆర్మూర్ మండలం, కొత్తఆర్మూర్ గ్రామం వద్ద ఉన్న 820.78 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ కట్టుబడి ప్రదేశము మరియు మొత్తం సైట్ ఏరియా 1842.75 చ.అ.లు లేదా 204.75 చ.గ.లు లేదా 171.19 చ.మీ.ల విస్తీర్ణము గల ఎల్‌పి నెం. 6/2000, ఆర్‌ఓసి నెం. 154/99-ఎ, సర్వే నెం.లు 228/1 మరియు 228/2లలోని లేఅవుట్ ప్లాట్ నెం. 1 (భాగము) మరియు 8(భాగము) లో నిర్మించబడిన మున్సిపల్ డోర్ నెం. 1-100/7/5/ఎ గల ఆర్‌సిసి రూఫ్ నివాస గృహం యూవదాస్తి. సరిహద్దులు:- ఉత్తర ప్లాట్ నం. 1 (భాగం), దక్షిణ ప్లాట్ నం. 8 (భాగం), తూర్పు: ప్లాట్ నం. 2 మరియు 7, పశ్చిమం: 33'-0" వెడల్పు రోడ్డు | | |
| 8 | 1. శ్రీ జనగాం బాలరాజు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి సర్మెత సుమలత, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-129/3, నందిపేట్, నందిపేట్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, భారతదేశం-503212. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000171&CO/CPC/CPOF/A000006708 & రూ.15,00,000/- | 03-07-2025 | 07/07/2025 Rs.15,10,055/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆర్మూర్, జిల్లా మరియు జిల్లా పరిషత్: నిజామాబాద్, మండల పరిషత్: నందిపేట్, నందిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, నందిపేట్ మండలం, నందిపేట్ గ్రామం వద్ద ఉన్న మొత్తం ఏరియా 140.00 చ.గ.లు లేదా 117.05 చ.మీ.ల విస్తీర్ణము, ప్లింత్ ఏరియా 240.00 చ.అ.లు, జిపి ఇం.నెం. 1-129/3 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోరెమియన్ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: బి దయానంద్ ప్లాట్, దక్షిణం: రోడ్డు. | | |
| 9 | 1. శ్రీ గోండ్లే శంకర్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి గోండ్లే పరావతి, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 1-14/2, మైలారం, మైలారం బీర్కూర్ నిజామాబాద్, మైలారం, నసాబ్‌కూర్, బీర్కూర్, తెలంగాణ, భారతదేశం- 503301. రుణ దరఖాస్తు నెం. AP/WGL/NZBD/A000000283 & రూ.8,50,000/- . | 03-07-2025 | 07/07/2025 Rs.8,65,171/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బాన్సువాడ, మైలారం గ్రామం & గ్రామపంచాయతీ పరిధిలోని కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద్ మండలం, మైలారం గ్రామం వద్ద ఉన్న 309.75 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా మరియు 158.58 చ.మీ.లకు సమానమైన 189.67 చ.గ.లకు సమానమ మరియు మొత్తం ఏరియా తూర్పు వైపు 47'-9" అడుగుల, పశ్చిమం వైపు: 47'-9", ఉత్తరం వైపు: 35'-9" అడుగులు, దక్షిణం వైపు: 35'-9" అడుగులు. నెం. 1-14/2 గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ గృహం యూవదాస్తి. సరిహద్దులు:- ఉత్తరం: ధూళి గంగారాం ఇల్లు. దక్షిణం: గొండ్లె రాజు ఇల్లు. తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు మరియు గొండ్లె వీరయ్య ఇల్లు పశ్చిమ ఇల్లు మరియు మంగళి గంగారాం ఓపెన్ ప్లేస్. | | |
| 10 | 1. శ్రీ మహ్మద్ యూసుఫ్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి మహ్మద్ సఫియా, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-46 తీగలకుంట పల్లి కోహెడ హుస్నాబాద్, హుస్నాబాద్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 505473 మరియు ఇం.నెం. 2-42/ఎ, తీగలకుంటపల్లి కోహెడ హుస్నాబాద్, హుస్నాబాద్ కోహెడ, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 505473. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000071 & రూ.10,10,000/- | 03-07-2025 | 07/07/2025 Rs.9,51,649/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎస్ఆర్ఓ హుస్నాబాద్, సిద్దిపేట్ జిల్లా, కోహెడ మండలం, తీగలకుంటపల్లి గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 274బిబి, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 486 చ.అ.లు, 232.80 చ.గ.లు లేదా 194.62 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఇంటి నెం. 2-42/ఎ గల ఆర్‌సిసి భవనము మరియు భూమి యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: పెరుగు మల్లారెడ్డి యొక్క ఓపెన్ ల్యాండ్, ఉత్తరం: జాలిగం సతీష్ యొక్క ఓపెన్ ల్యాండ్, దక్షిణం: జాలిగం సంపత్ యొక్క ఓపెన్ ల్యాండ్. | | |
| 11 | 1. శ్రీ బోకె మల్లేశం, ...రుణగ్రహీత, 2. శ్రీమతి బోకె లక్ష్మి, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 9-9/1 కొండపాక, సిద్దిపేట, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502372. మరియు ఇం.నెం. 9-9/9/1, సెమిఅర్బన్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం- 502372. రుణ దరఖాస్తు నెం. AP/WGL/SDPH/A000000253 &రూ.12,00,000/- . | 03-07-2025 | 07/07/2025 Rs.12,41,031/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద సిద్దిపేట్ జిల్లా, కొండపాక గ్రామం & మండలం వద్ద ఉన్న 217.0 చ.గ.లు లేదా 181.43 చ.మీ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 9-9/9/1 గల ఎ.సి.సి. ఇల్లు యూవదాస్తి. సరిహద్దు: తూర్పు: బి. రాజా యెల్లయ్య ఓపెన్ ప్లేస్, పశ్చిమం: సి.సి.రోడ్, ఉత్తరం: పొన్నాల లక్ష్మయ్య భూమి, దక్షిణం: సి.సి.రోడ్. | | |
| 12 | 1. శ్రీ మందా రమేష్, ..రుణగ్రహీత, 2. శ్రీమతి మందా సరిత, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 51-5-139(కొత్తది) (పాత జి.పి.ఇం.నెం.: 5-65/1) గ్రామం: వంగపహాడ్, మండలం: హసన్‌పర్తి, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం-506006. రుణ దరఖాస్తు నంబర్: AP/WGL/WRNG/A000000234&AP/WGL/WRNG/A000000795 & రూ.9,00,000/- . | 03-07-2025 | 07/07/2025 Rs.12,44,008/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎస్ఆర్‌క్ష వరంగల్ (ఆర్.ఓ) పరిధిలోని తెలంగాణ, వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, వంగపహాడ్ గ్రామం వద్ద ఉన్న డోర్ నెం. 51-5-139 (పాత జి.పి. ఇం.నెం. 5-65/1) గల 312.88 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి.చంద్రమౌళి యొక్క ఇల్లు, పశ్చిమం: ఎ.రాజేష్ యొక్క ఇల్లు ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: 20-0" వెడల్పు రోడ్డు. | | |
| 13 | 1. శ్రీ పట్టాపురం రాజు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి పట్టాపురం కవిత, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 2-28, వడ్లకొండ, పర్వతగిరి, వడ్లకొండ, నేరా గ్రామపంచాయతీ, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, 506365. మరియు 2-27,వడ్లకొండ, పర్వతగిరి, పర్వతగిరి, సెమిఅర్బన్ , వరంగల్, తెలంగాణ , భారతదేశం- 506365. రుణ దరఖాస్తు నం.: AP/WGL/WRNG/A000000304 & Rs.9,50,000/- . | 03-07-2025 | 07/07/2025 Rs.8,39,949/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎస్ఆర్ఓ వర్ధన్నపేట్ పరిధిలోని తెలంగాణ- 506365, వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామం, నివాస డోర్ నెం. 2-27, భూమి 200 చ.గ.ల విస్తీర్ణము (లేదా) ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 704.00 చ.అ.లుతో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉప్పరపల్లి క్రాస్ రోడ్ నుండి పర్వతగిరి రోడ్, పశ్చిమం: కందికొండ కొమురయ్య యొక్క ఖాళీ ప్రదేశం, ఉత్తరం: పట్టపురం సరెందర్ యొక్క ఖాళీ ప్రదేశం, దక్షిణం: పట్టపురం రమేష్ ఇల్లు. | | |
| 14 | 1. శ్రీ శ్రీనివాస్ గుర్రం, ...రుణగ్రహీత, 2. శ్రీమతి రజిత గుర్రం, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-4-559/ఎ, సుధా నగర్, హనంకొండ, వరంగల్, హన్మకొండ, అమృత థియేటర్ దగ్గర, తెలంగాణ, భారతదేశం- 506001,రుణ దరఖాస్తు నం.: AP/WGL/WRNG/A000000364 & రూ.10,00,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.8,99,024/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- ఎస్ఆర్ఓ వరంగల్ (ఆర్ఓ) పరిధిలోని తెలంగాణ, హన్మకొండ జిల్లా, హన్మకొండ మండలం, సుధానగర్, డోర్ నెం. 3-4-559/ఎ గల భూమిలో 59.03 చ.గ.ల విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు భూమి యూవదాస్తి. సరిహద్దులు: తూర్పు: 15'-0" వెడల్పాటి రోడ్డు, పశ్చిమం: 10'-0" వెడల్పాటి రోడ్డు, ఉత్తరం: కె. జై కిషోర్ యొక్క ఇంటి నెం. 3-4-558, దక్షిణం: గుర్రం కలవతి యొక్క ఇం.నెం. 3-4-559. | | |
| 15 | 1. శ్రీ రాజేష్ పిట్టల, ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాజమ్మ పిట్టల, ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ చంద్రయ్య పిట్టల ..సహ-2 రుణగ్రహీత. అందరి నివాసం: ఇం.నెం. 1-34, జానకిపురం, ధర్మసాగర్, వరంగల్, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం -506151. మరియు ఇం.నెం. 1-35/2, జానకిపురం గ్రామం, ధర్మసాగర్ మండలం హనమకొండ జిల్లా, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506151. రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000466 & రూ.8,50,000/-. | 03-07-2025 | 07/07/2025 Rs.8,68,904/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- హన్మకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, జానకీపురం గ్రామం వద్ద ఉన్న 800.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 258.00 చ.గ.లు లేదా 215.83 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1-35/2 ఖాళీ ప్రదేశముతో ఆర్.సి.సి. ఇల్లు. సరిహద్దులు: తూర్పు: తొట్టే రాజు ఇల్లు, పశ్చిమం: అల్లి యాదగిరి ఇల్లు, ఉత్తరం : ప్లోక్నయ్య రోడ్డు & ఇల్లు, దక్షిణం: మండల కొమురయ్య గృహం. | | |
| 16 | 1. శ్రీ రాచమల్ల పవన్‌కుమార్, ...రుణగ్రహీత, 2. శ్రీమతి రాచమల్ల నిర్మల, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం 4-75 భాగీర్థిపేట్ రేగొండ, రేగొండ, రెగొండ, రూరల్ రెగొండా, భారతదేశం-506345. రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000816&CO/CPC/CPOF/A000006773 & రూ.11,00,000/- | 03-07-2025 | 07/07/2025 Rs.11,54,251/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ- సబ్ రిజిస్ట్రార్ జయశంకర్ భూపాలపల్లి అధికార పరిధి క్రింద జయశంకర్ భూపాలపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ (ఆర్‌సిసి 633-06) మండలం, భగీరధిపేట్ గ్రామం వద్ద ఉన్న 297.00 చ.గ.లు లేదా 248.49.05 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 4-75 గల ఖాళీ ప్రదేశముతో ఇల్లు. సరిహద్దులు: తూర్పు: ఆర్.రవీందర్ యొక్క ఓపెన్ ప్లేస్, దక్షిణం: జిపి రోడ్. ఉత్తరం: టి.పెద్ద లక్ష్మయ్య యొక్క ఇంటి నం 4-74, దక్షిణం: రోడ్డు | | |

సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని పైన పేర్కొన్న రుణగ్రహీతలకు సూచించడమైనది. అలా చేయకపోతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 30-07-2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# మొదటి విడతలోనే 3500 ఇండ్లు పూర్తి చేయాలి

## జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం) : నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో నిరుపేదలు సొంత ఇల్లు లేక కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్నారని, గత 11 ఏళ్ల నుండి ఒక్క ఇల్లు కూడా గరిబోలకి లబ్దిచేకూరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలని, సొంత జాగా లేని వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో మొదటిసారి జిల్లా అధికార యంత్రాంగంతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్కను ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారా యణ శాలువాతో సత్కరించి పూల బుకేతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో గత 11 ఏళ్ల నుండి ఒక్కఇల్లు కూడా గరిబోలకి లబ్దిచేకూరలేదని అన్నారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలని, జాగా లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు. గత సంవత్సరం హౌసింగ్ మినిస్టర్ ఇదే కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించి దసరాకే ఇండ్లు మంజూరు చేస్తామని ఇప్పటికి అతీ, గతి లేదన్నారు. మూడు నెలలో ప్రభుత్వం చొరవ తీసుకొని 3500 ఇందిరమ్మ ఇండ్ల భర్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరమ్మత్తులు చేసిలబ్దిదారులకు పంపిణి చేయకపోతే ప్రజల తరుపున ఉద్యమం చేపడతాం అన్నారు అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు పునుకుంటాం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుం దన్నారు రోజుకి 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో ఫ్యాన్లు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత, వివిధ సమస్యల వలయంగా మారిన సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మదర్, చైల్డ్ విభాగం ప్రారంభనికి నోచుకున్న వైద్యానికి నోచుకోవడం లేదన్నారు, వెంటనే సేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ఉన్న బస్తి దావఖన లో సకల సౌకర్యాలు ఉన్నప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అన్నారు జిల్లా వైద్య అధికారి ప్రత్యేక దృష్టి పెట్టలని సూచించారు. అర్బన్ నియోజకవర్గానికి ఇంట గ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అర్బన్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు 100 కోట్లు మంజూరు చేయాలన్నారు. అమ్మ ఆదర్శపాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పిం చాలని అన్నారు. అర్బన్ నియోజకవర్గం పలు సమస్యల పైన ఇంచార్జ్ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలి

**ఎంత వేగంగా ఇల్లు పూర్తి చేస్తే, అంతే వేగంగా ప్రతివారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జమ.**

**అర్హులందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.**

**రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



ఖమ్మం, జూలై29 (నినాదం): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్దిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకునేలా ప్రోత్సహించాలనిసూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరించి వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా చూడాలని స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ఆన్లైన్ లో నమోదు చేయాలని, లబ్దిదారులకు ప్రత్యేక తేదీ నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకొని కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం పనులు చేస్తే అధికారులు దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు డ్రోన్ల వినియోగంపై అవగాహన సదస్సు



గుండాల జులై 29(నినాదం ): మండలంలోని ముత్తాపురం గ్రామంలో మంగళవారం డి ఏ ఓ బాబురావు ఆధ్వర్యంలో నానో యూరియా నానో డిఏపి లను డ్రోన్లతో పిచికారి చేయడంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ విధానం ద్వారా రైతులు తమ శ్రమను తక్కువ సమయంలో మందులను పిచికారి చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడిఏ తాతారావు, డిపిడి ఆత్మ సరిత, ఏఈఓలు బాలరాజు, లెనిన్, మండల పిఎసిఎస్ చైర్మన్ గొగ్గుల రామయ్య , వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, మానాల ప్రణీత్, తిరుక్కోవలూరి వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.19,500 వేతనం అమలు చేయాలి

**బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**



నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం) : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ తరహాలో కనీస వేతనం రూ.19,500 అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మంగళవారం శివాజీనగర్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ సమక్షంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (బిఎల్ టీయూ) జాయింట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.19,500 అమలు చేయడం లేదని బిఎల్ టీయూ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి లేబర్ కమిషనర్ సమక్షంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జాయింట్ సమావేశాలు జరుగనున్న కావాలనే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఔట్ సోర్సింగ్ కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమ దోపిడి పాల్పడుతున్నారన్నారు. ఇదే విధంగా వ్యవహరిస్తే ఆగస్టు మొదటి వారంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టీయూ నగర అధ్యక్షులు అనిల్ కుమార్, వాటర్ సెక్షన్ అధ్యక్షులు కె.రాహుల్, నాయకులు ఆర్ మురళి, గోపాల్, రతన్, శానిటేషన్ జవాన్ల యూనియన్ అధ్యక్షులు కె.వెంకటస్వామి, కిరణ్, బాబు, స్ట్రీట్ లైట్స్ యూనియన్ నాయకులు అమీర్, నారాయణ, అక్మల్ తోపాటు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన వివిధ సెక్షన్ల కార్మికులు పాల్గొన్నారు.

## భక్తి శద్దలతో నాగేంద్రునికి

# ప్రత్యేక పూజలు

**పలు ఆలయాల్లో భక్తులతో కిటకిట**

**నాగేంద్రస్వామి ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం) : నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారా యణ వీక్లీ బజార్ బోయి గల్లీలోని శ్రీ నాగేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయిగల్లీ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతించి, సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ పండుగ సంప్ర దాయాలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాల పునరుద్ధరణ జరుగుతుందని, హిందూ ధర్మం యొక్క ఖ్యాతి ప్రపంచదే శాల వరకు మారు మ్రోగుతుంది అన్నారు. నాగేంద్రుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, సమాజంలో శాంతి, సమృద్ధి కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, పూజ కార్యక్రమాలను శ్రద్ధతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలకు పుస్తకాలు, షటిల్ బ్యాట్స్ వితరణ





దమ్మపేట, జూలై 29(నినాదం): మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విధుల నిర్వహిస్తున్న తెలుగు పండితులు ఎస్ రాజేష్ పాఠశాల గ్రంథాలయానికి 1000 రూపాయల విలువైన పుస్తకాలని ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళకు అందజేశారు. ఈ క్రమంలోనే కృష్ణాపురం గ్రామానికి చెందిన బర్మావత్ రవీంద్ర కుమార్ తండ్రి బాలు పాఠశాల విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించే దిశగా నాలుగు సెటిల్ బ్యాట్స్ క్రీడకు సంబంధిత మెటీరియల్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువులో రాణించడానికి, కొత్త విషయాలు నేర్చుకోవడానికి గ్రంథాలయ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ దిశలో ఇరువురిని ఆమె అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పాలనలో పారిశుద్ధ్యం ఆగమాగం

**స్థానిక సంస్థల ఎన్నికలు రావు...**

**గ్రామాలు బాగుపడవు**

**పడకేస్తున్న పారిశుద్ధ్యం**

**దోమలకు ఆవాసాలుగా మారుతున్న సైడ్ డ్రైనేజీలు**







గుండాల, జూలై 29(నినాదం): మండలంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కుండపోతగా కురిసి, మూడు రోజుల నుండి కాస్త ఉపశమనం కలిగిం జచాయి. మండలంలో కురిసిన వర్షపు నీటితో గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సైడ్ కాలువలలో చెత్తా చెదారం చేరి, మురుగునీరుతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. మూడు రోజులుగా వర్షం లేకపోయినా గ్రామపంచాయతీ సిబ్బంది ఈ డ్రైనేజీలను శుభ్రపరచకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే,ఇక పల్లెల్లో చెప్పనవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో, ప్రత్యేక అధికారులతో గ్రామపంచాయతీలు పరిపాలన కొనసాగిస్తుండటంతో నిధులు లేక, ఉన్న నిధులు సరిపోక గ్రామపంచాయతీలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దోమల వల్ల సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా, తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలని, ఈ ప్రత్యేక పాలన మాకొద్దంటూ, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించి, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని మండలంలోని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


# తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు సన్మానం



నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం) : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించి పతకాలు సాధించిన క్రీడాకారులకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుర్రం కృష్ణ అధ్యక్షులు కొమురయ్య కార్యదర్శి మీరు వహాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. రాష్ట్ర స్థాయి లో తైక్వాండో క్రీడాకారులు సహర్ష్ రెడ్డి, శివశ్మిక, అధ్య, శీతల్, మహిన్ ఫిర్దోస్, సంజన, రాం నాయక్, వర్షిణి బంగారు పతకాలు సాధించారు. మయాంక్ తేజ్, స్వరిత్ తేజ్, స్వాతిశ్రీ, రాంనాయక్‌లు సిల్వర్ మెడల్ సాధించారు. వర్ధన్, అక్షోభ్య,వర్షిణి, అస్మిత, వేద శ్రీ,అద్వితలు బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ రమేష్ పవర్ అధ్యక్ష కార్యదర్శులు అజ్మత్ ఖాన్, వినోద్ నాయక్ ల ఆధ్వర్యంలో నగరంలోని క్యూరియస్ టైక్వాండో అకాడమీలో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించి జిల్లా కీర్తిని చాటిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడలు మానసిక దృఢత్వం తో పాటు చదువులో రాణించడానికి తోడ్పడతాయని ఉద్యోగాలలో సైతం క్రీడా కోటా క్రింద 2% మినహాయింపు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి పథకం సాధించిన క్రీడాకారులు నిరాశ చెందకుండా త్వరలో జిల్లా తైక్వాండ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జిల్లా స్థాయిలో రాణించి తమ సత్తా చాటాలని కోరారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి మెడల్స్ సాధించి జిల్లా అసోసియేషన్‌కు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వీళ్లను తర్ఫీదునిచ్చి మెడల్ సాధించేలా కృషిచేసిన కోచ్ వినోద్ నాయక్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ వినోద్ నాయక్ సీనియర్ క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నీమ్స్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జారె

**అత్యవసర వైద్య నిమిత్తం 80 వేలఎల్ఓసి అందజేత**



దమ్మపేట, జూలై 29 (నినాదం): అశ్వ రావు పేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ హైదరా బాదులోని నిమ్స్ ఆసు పత్రిని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మందలపల్లి గ్రామానికి చెందిన పాల డు గుల శిరోమణికి అత్యవసర వైద్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉచిత వైద్యం పొందే విధంగా చర్యలు చేపట్టి 80 వేల విలువైన ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో మెరుగైనవైద్యం అందించాలని సంబంధిత డాక్టర్లకుసూచించారు.ప్రజలసమస్యలు పరిష్కార దిశగా ముందడుగెస్తూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పలు ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నుంచి వచ్చిన 125 సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను స్వయంగా హైదరాబాదులోని సెక్రటేరియట్‌లో అధికారులకు అందజేశారు.



# క్రికెట్ టోర్నమెంట్‌కు ముళ్ళపూడికి ఆహ్వానం



దమ్మపేట,జూలై29 (నినాదం):మండల ఫోటోగ్రాఫర్స్,వీడియోగ్రాఫర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలోఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావుకు 2025 ఆహ్వాన పత్రికను నిర్వాహకులు మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడకం రాజేష్, తంగేళ్ల విశ్వనాథ్ ఆలమూరు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

**వనమహోత్సవంలో**

**బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ.**

**వనమహోత్సవం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి..**

**జిల్లా కలెక్టర్ అనుదీప్.**



ఖమ్మం,జూలై29(నినాదం): భావితరాలకు పచ్చదనం ఇచ్చే మొక్కలు పెంచే వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రఘునాథపాలెం మండలం జింకల తండా గుట్ట వద్ద వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు కోసం మేగా బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. గుర్తించిన స్థలంను ఎర్రమట్టితో చదునుచేసి మంత్రులతో వివిపి మెగా ప్లాంటేషన్‌లో మొక్కలు నాటే కార్యక్రమా నికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వన మహోత్సవం క్రింద బ్లాక్ ప్లాంటేషన్ కొరకు జిల్లాలో గుర్తించిన స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవస రమైన మొక్కలు, మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నర్సరీలో అందుబాటులో ఎన్ని ఎత్తైన మొక్కలు ఉన్నాయి, బయట నుంచి ఎన్ని తెప్పించుకోవాలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. వనమహో త్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలన్నారు. నాటిన మొక్కలకు రెగ్యులర్ గా నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కలెక్టర్ వెంట జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఎంపీడివో, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# సేవ చేయండి.. సేవ కోసం నాయకత్వం వహించండి

**ఘనంగా డాక్టర్ మురళీకృష్ణ బర్త్డే వేడుకలు**





వైరా జూలై 29 (నినాదం) వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకా రం వైరాలో మిట్టపల్లి గార్డెన్ నందు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా జిల్లాలీడ్ ఫోర్స్ జిల్లా మానిటర్ యూత్ లీడ్ ఫోర్స్ మాజీ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ. ఈనెల నుండి 2025 26 లయన్స్ నూతన సంవత్సరం ప్రారంభమైందని. ఈ సంవత్సరం ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను ఎలా సాధించాలో ఆలోచించే సమయం ఇదని ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను వాటిని ఎలా సాధించాలో ఆలోచించాలని ప్రతిఒక్కరు నాయకత్వం కోసం సేవ చేయండి సేవ కోసం నాయకత్వం వహించండి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎందుకంటే నాయకత్వం సేవ పరస్పరంగా సహజంగా కలిసి నడుస్తాయని ఒకటి మరొక దానిని ప్రేరేపిస్తాయని అన్నారు. మనమందరం సేవా నాయకులం గా ప్రవర్తిస్తే అది గొప్ప ఉద్దేశంతో కూడుకున్న చర్య గా ఉంటుందని ఇప్పటికే ప్రపంచంలోనే అతి పెద్ద సేవ సంస్థగా నిలిచిన లయన్స్ క్లబ్ సేవలు ముందున్న నాయకులుగా నిలుస్తాయని ఇది ప్రారంభం మాత్రమే కానీ ఇంకా చాలా మందిని మరింత ప్రభావం చూపాలి మన సమాజాన్ని ఇంకా మెరుగుపరచాలన్నారు. మనందరం కలిసి పని చేస్తూ దీని గొప్ప నాయకత్వం మానవతా సేవ అభివృద్ధి మరియు విజయం సాధిస్తామని అన్నారు. ఇప్పటికే వైరాలోని రెండు క్లబ్బులు కూడా ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చాయని ముందు కూడా సేవలో ముందుండాలని ఆయన పేర్కొన్నారు. నూతన క్లబ్బుల ప్రమాణ స్వీకారం ఇన్స్టాలేషన్ ఆఫీసర్ అమృతవల్లి కోటేశ్వరరావు, వైరా అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా జాల పుల్లారావు మరియు నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు. ఇండక్షన్ ఆఫీ సర్గా యానాల మోహన్‌రెడ్డి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. వారు మాట్లాడుతూ ఈసం వత్సరం నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి జిల్లాను ముందంజలో ఉంచాలని తెలిపారు. అనంతరం పాస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ పుట్టినరోజు వేడుకలను జిల్లా 320 గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆదేశాల మేరకు అత్యంత ఘనంగా క్లబ్బు లు కేక్ కటింగ్ చేసి సభ్యుల మధ్య శుభాకాంక్షలు తెలియజేశారు. నిరుపేద నలుగురు మహిళలకు కుట్టుమిషన్లను అతిధులచే అందించారు.కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ చిలుకూరి రామకృష్ణ, వైస్ డిస్టిక్ గవర్నర్ టు సతీష్‌కుమార్ కోడె, జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు,జోన్‌చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, బెల్లం కొండ ఆంజనేయులు,ఇన స్టాలేషన్ ప్రో గ్రాం చైర్పర్సన్ ఉండ్రు శ్యాంబాబు, కో చైర్పర్సన్ కొమ్మినేని ఆంజనేయ శివప్రసాద్, రీజన్ చైర్ప ర్సన్ పెనుగొండ ఉపేంద్రరావు, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, జిల్లా కమిటీసభ్యులు వనమా విశ్వేశ్వరరావు,నూకల ప్రసాద్‌రావు, నూకల శ్రీనివాసరావు, చింత నిప్పు వెంకటయ్య, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చైల్డ్‌వుడ్ క్యాన్సర్ కోఆర్డినేటర్ కొరకుప్పుల శ్రీధర్ గౌడ్, లయన్స్ క్లబ్బు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, గద్దె నీరజ, వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ, ఏపూరి రాజా రావు, పిఆర్ఓ పులి కృష్ణ అర్జున్‌రావు, జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం): గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు."తెలంగాణ ఆదివాసి గిరిజన" కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ పట్టణంలోని హరిత హొటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాలు మహమ్మద్ అలీ షబ్బీర్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్. బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జల్ – జమీన్ – జంగిల్ ( నీరు,అటవీ, భూవనరులు) పై గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది. సహజ వనరులపై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని మనందరి కల అని, ఈ కల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యమని అన్నారు. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని, పెట్టుబడిదారుల లబ్ధి కోసం మోదీ ప్రభుత్వం గిరిజనుల హక్కులను లాక్కోవడానికి కుట్ర పన్నుతోందని అన్నారు. బీజేపీ ఇప్పటికీ మతం పేరిట రాజకీయాలు చేసి ఓట్ల లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని అన్నారు. గిరిజనుల కోసం పరితపిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అంటూ కాంగ్రెస్ పార్టీ ఆదివాసిల పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిందని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసులు గిరిజనులు అమాయకులు వారు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, వారిపై కొన్ని దుష్టశక్తులు మను వాదాన్ని రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాం నుండి ఆదివాసుల కోసం దళిత గిరిజనులకు సమాజంలో సమానత్వం కోసం నేటి వరకు పనిచేస్తూనే ఉందనిఅన్నారు. ఆదివాసుల మేలుకోరకు కుల గణన సర్వే తెలంగాణలో చేసిన సర్వే పై దేశ వ్యాప్తంగా చర్చ జరగుతుందని తెలిపారు. కుల గణన సర్వే 90 శాతం పూర్తయిందని, గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని, గిరిజ నులు మొదట విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గిరిజనులు అటవీ భూములు, ఇతర వనరులు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని, గత పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణాను అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. రానున్న రోజుల్లో మిగతా హామీల అమలు కోసం కృషి చేస్తాం. ఈ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన వారు ఆదివాస గిరిజనులకు సరైన మార్గంలో నడిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు కష్టపడాలి పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా, రాష్ట్ర నాయకులు, మహిళలు, గిరిజన యువకులు పాల్గొన్నారు.


# సరస్వతీ పవర్ షేర్ల బదిలీ కుదరదు

## జగన్‌కు భారీ ఊరట



**హైదరాబాద్,జూలై 29(నినాదం):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు భారీ ఊరట లభించింది. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ వాటాల బదిలీపై జగన్ వేసిన పిటిషన్‌ను అనుమతించింది. విజయలక్ష్మి, షర్మిలకు వాటాలు బదిలీ నిలుపుదల చేయాలని జగన్ పిటీషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం.. జగన్ వాదనలతో ఏకీభవించింది. విజయలక్ష్మి, షర్మిలకు బదిలీ అయిన వాటాలను నిలుపుదల చేస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును విజయమ్మ, షర్మిల హైకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గతంలో తన అన్న వదిన కలిసి తమకు సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్‌లో రావాల్సిన వాటాలను ఇవ్వడం లేదని షర్మిల, విజయలక్ష్మి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

# టిటిడికి విరాళంగా ఇంటిని రాసిచ్చిన దంపతులు



**తిరుమల, జూలై 29 (నినాదం):** ఇటీవల మృతిచెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు స్ఫూర్తితో హైదరాబాద్‌కు చెందిన దంపతులు తమ ఇంటిని టిటిడికి విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు అదనపు ఈవోకు సంబంధిత పత్రాలను అందజేశారు. మల్కాజ్‌గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.కనకదుర్గ ప్రసాద్, సునీత దేవి దంపతులకు సంతానం లేదు. తమ తదనంతరం రూ.18.75లక్షల విలువైన 250 గజాల ఇల్లు శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామిపై అపారమైన భక్తిని చాటుకున్నారు. ఇటీవల మాజీ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్‌రావు వీలునామా ద్వారా రూ. 3కోట్ల విలువైన ఇల్లు, రూ. 66లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆయన నుంచి స్ఫూర్తి పొందిన కనకదుర్గ ప్రసాద్ మల్కాజ్‌గిరికి చెందిన తమ ఇంటికి సంబంధించిన ఆస్తి పత్రాలను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి అప్పగించారు. భక్తితో ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని వెంకయ్యచౌదరి అన్నారు. టి.కనకదుర్గ ప్రసాద్, సునీత దేవి దంపతులను ఆయన అభినందించారు.


**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, డోర్ నం. 1-7-1, టీవీఎస్ఆర్ కాంప్లెక్స్, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ- 500 003. ఇమెయిల్: cb7619@canarabank.com.

Ref: SAM/7619/SAM 41/ REDMPTION /2025-26/R Date :25-07-2025

**విమోచన నోటీసు**

**రుణగ్రహీత/గ్యారంటర్లు/తనఖాదారునికి:** మెస్సర్స్ ఆర్‌కెఐ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పూర్వపు రిజల్యూషన్ ప్రొఫెషనల్ ప్లాట్ నం 3/ఏ/18 3/ఏ/2, ఐడిఏ చెర్లపల్లి, ఫేజ్-1 టిఎస్ఐఐసి ఐఎఎల్ఎ, చెర్లపల్లి, హైదరాబాద్ రంగారెడ్డి, తెలంగాణ 500051 ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతుంది. శ్రీ ఎ. రాజేంద్ర ప్రసాద్ విల్లా నం 6, మాపుల్ టౌన్, సన్‌సిటీ బండిగూడ జాగీర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ -500093. శ్రీ ఎ రాజేంద్ర ప్రసాద్ తండ్రి ఎ. గురవయ్య ఫ్లాట్ నం బి-304, ఇం.నెం.6-3-581/బి/304 కేసవ్ దేల్ అపార్ట్‌మెంట్స్, ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004. శ్రీమతి కె. రజనీ దేవి ఫ్లాట్ నెం సి-3, ఇం.నెం 6-3-581/సి/203 కేసవ్ దేల్ అపార్ట్‌మెంట్స్ ఆనంద్ నగర్ కాలనీ, హైదరాబాద్, 500004. శ్రీమతి ఎన్ లీలా ఇం.నెం. 2-1-287/1, వెజిటబుల్ మార్కెట్ లైన్ నల్లకుంట, హైదరాబాద్-500044. శ్రీ కె. శ్రీధర్ రెడ్డి ఫ్లాట్ 302, డి నెం 22 & 23, సాయి శ్రీనివాస నివాసం, సమతాపురి కాలనీ, నాగోల్, హైదరాబాద్, 500035, తెలంగాణ. శ్రీ ఎన్.దీపక్ రాజ్ ఫ్లాట్ నం. సి-3, ఇం.నం. 6-3-581/సి/203 కేశవ్ దేల్ అపార్ట్‌మెంట్స్ ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004. శ్రీ టి. సతీష్ కుమార్ ఫ్లాట్ 405, ఎమినెన్స్ హైట్స్, విశాల ఆంధ్ర కాలనీ, రాక్ హిల్స్ కాలనీ, మన్సురాబాద్, ఎంఎం జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ. శ్రీ సి.ఎన్. విజయ చంద్రన్ ఫ్లాట్ నం. బి-1, బ్లాక్-బి కేశవ్ దేల్ అపార్ట్‌మెంట్స్ ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్ హైదరాబాద్-500004. శ్రీ పి. కిషోర్ డోర్ నం. 1-8-533, జి1, ప్రసన్న నిలయం, చిక్కడపల్లి, ముషీరాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ. శ్రీమతి దీపా చంద్రన్ ఫ్లాట్ నం. బి-1, బ్లాక్-బి కేశవ్ దేల్ అపార్ట్‌మెంట్స్ ఆనంద్ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004 యొక్క అంతస్తు. శ్రీమతి ఎ సుమిత్రా దేవి విల్లా నెం 6, మాపుల్ టౌన్, సన్‌సిటీ బండిగూడ జాగీర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ - 500093. శ్రీ కె. వెంకటేశ్వరరావు ఫ్లాట్ నెం 72-ఎ, జానకి ఎన్‌క్లేవ్ కర్మన్‌ఘాట్, లింగోజిగూడ సరూర్‌నగర్, హైదరాబాద్-500 004. శ్రీమతి. %ఖ% ప్రమధ ఫ్లాట్ నెం 72-ఎ, జానకి ఎన్‌క్లేవ్ కర్మన్‌ఘాట్, లింగోజిగూడ సరూర్‌నగర్, హైదరాబాద్-500004.

ప్రియమైన సర్/మేడమ్,

విషయం: SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కొరకు నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని గౌరవనీయ హైకోర్టు నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు, తనఖాదారునికి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు 30 రోజుల విడివిడిగా నోటీసు ఇవ్వడం ద్వారా, ఈ నోటీసు జారీ చేయబడింది.

మీకు తెలిసినట్లుగా, సికింద్రాబాద్‌లోని ఎస్ఎఎం బ్రాంచ్‌లోని కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తదుపరి చర్య కోసం **15.02.2022న** డిమాండ్ నోటీసు జారీ చేశారు, మీరు **రూ. 39,51,51,116.86 (రూపాయలు ముప్పై తొమ్మిది కోట్లు యాభై ఒక్క లక్షల యాభై ఒక్క వేల నూట పదహారు ఎనభై ఆరు పైసలు మాత్రమే) పూర్తి మరియు ఖర్చు మొదలైన వాటితో పాటుగా చెల్లించమని కోరుతూ 22.02.2022న నమస్తే తెలంగాణ (తెలుగు) మరియు ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)లో డిమాండ్ నోటీసును ప్రచురించినారు.**

పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కెనరా బ్యాంక్ (పూర్వపు సిండికేట్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి **06.05.2022** నాటి స్వాధీనత నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనప్రాయముగా /భౌతిక స్వాధీనంలోకి తీసుకున్నారు మరియు చట్టం ప్రకారం **07.05.2022న** మన తెలంగాణ (తెలుగు) & ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో స్వాధీనత నోటీసును ప్రచురించారు.

**08.07.2025 నాటికి రూ.58,16,84,583 (రూపాయలు: యాభై ఎనిమిది కోట్ల పదహారు లక్షల ఎనభై నాలుగు వేల ఐదు వందల ఎనభై మూడు మాత్రమే) మరియు 09.07.2025** నుండి వర్తించని వడ్డీ, బ్యాంక్ ఛార్జీలు మరియు ఖర్చులతో సహా ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించమని మరియు బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందేందుకు మీకు ఇందుమూలంగా చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. లేని పక్షంలో క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదాన్ని పేర్కొంటూ అమ్మకపు నోటీసు వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది. (ఎ) ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఇతరత్రా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారాబీ లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా (సి) ఇ-వేలం విధానము ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా, లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కును కలిగి ఉంటారు, లేకుంటే సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకునే మీ హక్కు రద్దవుతుంది.

చట్టం లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఇది భంగం కలిగించదు.

తేదీ: 25.07.2025, ప్రదేశం: హైదరాబాద్, అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం 4 — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12ఈ) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమిచంబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు HHFL వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ గెంటి రవీంద్ర తండ్రి జి.వన్నూరప్ప (రుణగ్రహీత), 2. 2. శ్రీమతి. జి.చంద్రకళ తండ్రి జి.రవీంద్ర (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 1-32, ముత్తాల, ఆత్మాకూర్ (మం), అనంతపూర్ జిల్లా-515751. రుణ ఖాతా సంబర్లు AP/ANP/ANPR/A000000084 | 18-03-2025 Rs. 8,34,997/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆర్‌డి అనంతపురం మరియు ఎస్ఆర్‌డి అనంతపురం రూరల్, గౌరిదిండ్ల గ్రామ పోలం, ముత్తాల పంచాయితీ ప్రాంతం ముత్తాల గ్రామం, ఆత్మకూర్ మండలం, అనంతపురం జిల్లా, బాబు వివరం: సర్వారుకుస్కీ, సర్వే నెం. 140 పైకి, ఎ. 0.02 హెచ్ఎస్: 0.008, డోర్ నెం.: 1-32, అస్సెస్‌మెంట్ నెం.: 432 యావదాస్తి.. ఉత్తరం: తలారి అనేష్ ఇల్లు, దక్షిణం: తలారి పెద్ద ఆంజనేయులు భూమి, తూర్పు: అనసూయమ్మ భూమి, పశ్చిమం: రోడ్డు. ఇంటి కొలతలు తూర్పు-పశ్చిమం: 32 అడుగులు లేదా 9.75 మీటర్లు ఉత్తరం-దక్షిణం: 27 అడుగులు లేదా 8.23 మీటర్లు విస్తీర్ణం : ఆర్‌సిసి బిల్డింగ్‌తో 96.8 చ.గ.ల సైట్. | | |
| 2 | 1. శ్రీ మంత్రి నాగరాజు (రుణగ్రహీత), 2. శ్రీమతి మంత్రి కొండమ్మ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: భర్త మంత్రి నాగరాజు నివాసం: ఇం.నెం. 2/437, వద్యంపేట అనంతపురం (టి) & జిల్లా- 515731. రుణ ఖాతా నెం. AP/ANP/ANPR/A000000112. | 26-03-2025 Rs. 8,01,002/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం, పోడ్రల్లగ్రామంలోని ఆర్‌డి అనంతపురం మరియు ఎస్ఆర్‌డి బుక్కరాయసముద్రం గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆస్తి. బాబు వివరం ఎస్.వై.నెం. ఎ.సి., ఎ.సి.సి.ఎ.సి, హెచ్.ఎస్. గవర్నమెంట్ డ్రై 274/1బి 2, 6.12 పైకి, 0.30 0.06 పైకి, 0.02 0.008 పశ్చిమ వైపు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అదే ఎస్.వై.నెం.లో నా వద్ద ఉన్న మిగిలిన 4 సెంట్ల ఫ్లాట్, దక్షిణం: హరిజన అంజినేయులు భూమి, పశ్చిమం: అదే ఎస్.వై.ఎన్‌లో మిగిలిన స్థలం, ఉత్తరం: రోడ్డు కొలతలు తూర్పు-పడమర: 17 1/2 అడుగులు లేదా 5.33 మీటర్లు ఉత్తరం-దక్షిణం: 50 అడుగులు లేదా 15.25 మీటర్లు విస్తీర్ణం: 97.22 చదరపు గజాలు. | | |
| 3 | 1. శ్రీ ముత్తా అశన్న నాయుడు తండ్రి ఎం.లక్ష్మణ, (రుణగ్రహీత), 2. శ్రీమతి ముత్తా జ్యోతి రాణి భర్త ఎం. అశన్ననాయుడు, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 3-67, అయ్యవారిపల్లి(గ్రా), వనపర్తి జిల్లా, తెలంగాణ-509104. రుణ ఖాతా సంబర్లు AP/KUR/KURL/A000000784 AND AP/KUR/NDKT/A000000080. | 16-04-2025 Rs. 13,64,913/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): 562.50 చ.అ.లుతో ఎస్ఆర్‌ఓ వనపర్తి, ఆర్‌ఓ మహబూబ్‌నగర్, తెలంగాణ, వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, అయ్యవారిపల్లి గ్రామం, 260 చ.గ.ల విస్తీర్ణము ఇం.నెం. 3-67, (అస్సెస్‌మెంట్ నెం: 272) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రామన్ గౌడ్ ఇల్లు, పశ్చిమం: బెమపల్లి ఇల్లు, ఉత్తరం: చింతలమ్మ ఇల్లు, దక్షిణం: 14 వెడల్పు రోడ్డు మరియు ఉషన్న ఇల్లు. | | |
| 4 | [illegible] ... AP/KUR/KURL/A000000791 | 01-11-2024 Rs. 8,60,436/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 5 | [illegible] ... అనంతపురం జిల్లా-515711. రుణ ఖాతా సంబర్లు AP/ANP/ANPR/A000000092. | 25-04-2025 Rs.8,21,362/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 6 | [illegible] ... 515611. రుణ ఖాతా సంబర్లు AP/ANP/ANPR/A000000095. | 25-04-2025 Rs.6,44,639/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 7 | [illegible] ... కర్నూలు జిల్లా-518002. రుణ ఖాతా నెం.లు AP/KUR/KURL/A000000721 | 25-04-2025 Rs 9,31,542/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 8 | [illegible] ... 509153. రుణ ఖాతా సంబర్లు AP/KUR/NDKT/A000000006 & CO/CPC/CPOF/A000000579 | 25-04-2025 Rs.13,38,345/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 9 | [illegible] ... 518501. రుణ ఖాతా సంబర్లు AP/KUR/KURL/A000000686 | 25-04-2025 Rs.9,61,477/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 10 | [illegible] ... 515751. రుణ ఖాతా సంబర్లు AP/ANP/ANPR/A000000131. | 18-03-2025 Rs. 5,73,102/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 11 | [illegible] ... 518533. రుణ ఖాతా సంబర్లు NOAP/KUR/KURL/A000000743. | 25-04-2025 Rs.10,91,644/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 12 | [illegible] ... 518003. రుణ ఖాతా సంబర్లు AP/KUR/KURL/A000000624 | 18-03-2025 Rs. 9,02,763/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 13 | [illegible] ... 517643. రుణ ఖాతా సంబర్లు. AP/NLR/TPTI/A000000235. | 25-04-2025 Rs.5,65,192/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): [illegible] | | |
| 14 | 1. శ్రీ ముడియం సురేష్ బాబు తండ్రి ఎం.రామకృష్ణయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి జి.అమరావతి భర్త ఎం.సురేష్ బాబు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 3-3-1, జంగాలపల్లి, యెర్పాడు, చిత్తూరుజిల్లా- 517619. రుణ ఖాతా సంబర్లు. AP/NLR/TPTI/A000000092. | 20-03-2025 Rs. 6,60,454/- | 29-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి ఉప జిల్లా, యేర్పేడు మండలం, పంగురు గ్రామ ఖాతాలు, సర్వే నం: 365, జంగాలపల్లి గ్రామకంఠం, ఈ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం డోర్ నం: 3-1, అసెస్‌మెంట్ నం: 3 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: శేషయ్య ఇల్లు మరియు కళ్యాణమ్మ ఖాళీ స్థలం, దక్షిణం: రాములవారి ఆలయం, తూర్పు: సిసి రోడ్డు, పశ్చిమం: వెంకటేశ్వర్లుసెట్టి మరియు అతని కుమారుల ఖాళీ స్థలం. తూర్పు వైపు: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు, పశ్చిమ వైపు: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు ఉత్తరం వైపు: 22 అడుగులు, లేదా 6.70 మీటర్లు, దక్షిణం వైపు: 22 అడుగులు, లేదా 6.70 మీటర్లు ప్రకటన కొలత 990 చదరపు అడుగులు, లేదా 110 చదరపు గజాలు లేదా 91.96 చదరపు మీటర్లు, నిర్మించిన స్థలం ఆర్‌సిసి భవనం (31×16) 496 చదరపు అడుగులు, మరియు ఆ భవనం అటాచ్డ్ డోర్లు, డోర్ ఫ్రేమ్‌లు, వాస్తువల్చిచి, విద్యుత్ కనెక్షన్ నం: 5433310000193, పంచాయతీ ట్యాప్ మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించబడి ఉన్నది. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 30-07-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఏపీలో ఇక రేషన్ మరింత స్మార్ట్

**క్యూఆర్ కోడ్‌తో చిన్నసైజులో కార్డులు**

**ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ**

**రేషన్ పంపిణీలో ఇక మరింత పారదర్శకత**

**మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



**అమరావతి, జూలై29(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు- తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదని మంత్రి నాదెండ్ల తెలిపారు. జాతీయ ఆహర భద్రతా చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డులని పంపిణీ చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కార్డులను భరిస్తున్నాయని వెల్లడించారు. 4.72 శాతం రేషన్ కార్డు దరఖాస్తులు తిరస్కరించామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య కోటి 40 లక్షల 96వేల 86 మందికి కార్డులు ఉన్నాయని వివరించారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. ఈ కార్డులపై ఎక్కడ కూడా నాయకుల ఫొటోలు ఉండకూడదని డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే రేషన్ కార్డులో ఉంటాయని.. వీటిని డెబిట్, క్రెడిట్ కార్డు సైజుల్లో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్ బాగా కనిపించేలా రూపొందించామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సెక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ కార్డులు అందిస్తామని ప్రకటించారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్డులు పంపిణీ చేస్తారని వెల్లడించారు. 94శాతం మందికి ఈ కేవైసీ చేశామని తెలిపారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని వెల్లడించారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మినహా అన్నిచోట్ల పంపిణీ బాగానే జరుగుతోందని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో ఉన్న ఇబ్బందులను స్వయంగా తామే వెళ్లి పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. రెండో విడతలో దీపం పథకంలో ఈరోజు వరకూ 93లక్షల 86వేల మందికి దీపం పథకం డెలివరీలు పంపిణీ చేశామని తెలిపారు. దీపం-2 పథకాన్ని లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై డైరెక్ట్‌గా వినియోగదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడానికి 4281 మంది లబ్ధిదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా డిజిటల్ వ్యాలెట్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ దీపం పథకాన్ని 30శాతం మంది ఉపయోగించుకున్నారని గుర్తుచేశారు. 2580 మంది లబ్ధిదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీపం పథకంలో 86వేల మంది లబ్ధిదారుల అకౌంట్లు- సక్రమంగా లేక పోవడంతో వారికి డబ్బులు పడలేదని.. వారి వివరాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 4516 ట్రాన్సెక్షన్‌లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని తెలిపారు. వేర్వేరు బ్యాంకు అకౌంట్లు-, ఫోన్ నెంబర్‌లు వేరే ఉండటంతో డబ్బులు పడలేదని చెప్పుకొచ్చారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ కింద గ్యాస్ ఏజెన్సీకి మాత్రమే ఆ కూపన్ చెల్లుతుందని... దీంతో వ్యాలెట్‌లోని పైసలు వేరే అవసరాలకు వాడటానికి వీలుండదని స్పష్టం చేశారు. 86 వేల మంది లబ్ధిదారులని గుర్తించడం చాలా కష్టం అయిందని... అయితే అర్హత ఉన్నవారికి నూటికి నూరుశాతం అందజేస్తామని హామీ ఇచ్చారు. చివరి నిమిషంలో గ్యాస్ బుకింగ్ చేసుకోవడం వల్ల కూడా డబ్బులు పడే అవకాశం లేదని... కాబట్టి ముందే బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపీలో అన్ని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఓ అర్హతగా ఉందని తెలిపారు. ప్రస్తుతం డెత్ కేసుల వరకే ఇప్పుడు తొలగిస్తున్నామని.. ఇప్పటి వరకూ ఏపీలో 3 లక్షల 56 మంది వరకూ డెత్ కేసులుగా గుర్తించి వాటిని తొలగించామని వివరించారు. వలంటరీగా కార్డులు సరెండర్ చేయమని అడగటంతో 12 నుంచి 13 వందల మంది ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీ పిటిషన్‌ల కమిటీ ఇచ్చిన సిఫార్సులని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని... ఈ విషయంపైనా ఆలోచిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యత అని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# నువ్వు ఏదైతే విత్తావో అదే చెట్టవుతుంది చంద్రబాబూ..

**వైఎస్ జగన్**

**తాడేపల్లి, జూలై29(నినాదం):** రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇదే సంప్రదాయం కొనసాగితే.. టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని ఆయన హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమన్నారు. “మిథున్‌ను, గౌతం రెడ్డిని రాజకీయాల్లో నా ద్వారా వచ్చారు. నన్ను చూసి ప్రేరణ పొంది రాజకీయాల్లోకి వచ్చారు. వారి తండ్రులతో కన్నా, వీరితోనే నాకు ఎక్కువ సాన్నిహిత్యం. నన్ను చూసి వాళ్లు రాజకీయాల్లోకి వచ్చారు. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌కు ఏం సంబంధం?. మిథున్ తండ్రి పెద్దిరెడ్డిగారు ఆ శాఖను కూడా చూడలేదు. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారు. చంద్రగిరి చంద్రబాబు సొంత నియోజకవర్గం. గతంలో చంద్రబాబు మంత్రిగా పనిచేసి చంద్రగిరిలో ఓడిపోయారు. తర్వాత ఎన్టీఆర్ కాళ్లు పట్టుకుని మళ్లీ టీడీపీలో చేరాడు. తర్వాత చంద్రగిరి నుంచి కుప్పం పారిపోయాడు. ..కుప్పం బీసీల నియోజకవర్గం కాబట్టి అక్కడికి వెళ్లిపోయాడు. చంద్రబాబు కంట్లో భాస్కర్‌రెడ్డి కంట్లో నలుసులా మారాడు. భాస్కర్ కొడుకును కూడా జైలులో పెట్టాలని కుట్రపన్నాడు. భాస్కర్ కొడుకు లండన్‌లో చదువుకుని వచ్చాడు. అలాంటి వారిమీద కూడా కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారు. నందిగం సురేష్, ఒక సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగాడు. గట్టిగా తన స్వరాన్ని వినిపిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కేసు మీద కేసు పెట్టి వేధిస్తున్నారు. కాకాణి గోవర్ధన్ మీద కూడా కేసులు మీద కేసులు పెట్టారు.

..టోల్‌గేట్ల వద్ద ఫీజుల వద్దకూడా వసూలు చేశారని తప్పుడు కేసు. లేని అక్రమాలు చూపించి.. తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇప్పుడు మళ్లీ మరో మాజీ మంత్రి అనిల్ కుమార్ మీద తప్పుడు కేసులు పెడుతున్నారు. దీని కోసం తప్పుడు వాంగ్మూలం చెప్పించే ప్రయత్నంచేశారు. మెజిస్ట్రేట్ వద్ద తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని శ్రీకాంత్‌రెడ్డి అనే వ్యక్తి చెప్పాడు. పార్టీలో ఇలా ముఖ్యమైన, క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించనీయకూడదన్నది చంద్రబాబు ఉద్దేశం. చంద్రబాబు పాలన ఘోరంగా ఉంది. అసలు పరిపాలనే కనిపించడంలేదు

..సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ సహా ఏ హామీలు నిలబెట్టుకోలేదు. ఘోరంగా వైఫల్యం చెందాడు కాబట్టే%ొ% ఈ తప్పుడు కేసులు. మాజీ మంత్రి రోజామీద తీవ్రంగా దుర్భాషలాడారు. మన పార్టీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా?. బీసీ మహిళ, కృష్ణాజడ్పీ ఛైర్మన్ హారిక మీద నేరుగా దాడులు చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిమీద హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. ఆ రోజు ప్రసన్న ఇంట్లో ఉండి ఉంటే.. ఆయన పరిస్థితి ఏంటి?. రాడ్లతో, కర్రలతో దాడులు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లలేకపోతున్నాడు.

..ఏకంగా సీఐ గన్ చూపించి మనుషులను భయపెట్టే ప్రయత్నంచేస్తున్నాడు. కొంతమంది డీఐజీలు, పోలీసు అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కొంతమంది పోలీసులు కలెక్షన్ ఏజెంట్లుగా మారారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలకు కలెక్షన్లు పంచుతున్నారు. ముఖ్య నేతకు, ముఖ్య నేత కొడుక్కి.. కలెక్షన్లు పంచుతున్నారు. వ్యవస్థీకృతంగా అవినీతి జరుగుతోంది. బెల్టుషాపులకు వేలం పాటలు వేస్తున్నారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, క్వార్ట్జ్, సిలికా, లెటరైట్ మాఫియాలు జరుగుతున్నాయి. కొంతమంది పోలీసు అధికారుల సహాయంతో అవినీతిపై పంచాయతీలు చేయిస్తున్నారు. మనం ఎప్పుడూ చూడని విధంగా అవినీతి జరుగుతోంది. రేషన్ బియ్యం మాఫియా కొనసాగుతోంది. పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి. కొంతమంది డీఐజీలు కలెక్షన్ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత అధ్వాన్నమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని, ఇప్పుడు రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు, ఇంతకన్నా పచ్చిమోసం ఉంటుందా?. ఫీజురియింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మానేస్తున్న పరిస్థితులు వచ్చాయి. రూ.4200 కోట్లు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయలు ఉన్నాయి, ఆరు క్వార్టర్లనుంచి పెండింగ్. వసతీ దీవెన కింద రూ.2200 కోట్లు బకాయిలు ఉన్నాయి.

# వైఎస్ జగన్ భద్రతపై ఆందోళనగా ఉంది: రోజా



**తాడేపల్లి, జూలై29(నినాదం):** వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భద్రతపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పీఏసీ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆర్కే రోజా మీడియాతో మాట్లాడారు. జెడ్ ప్లస్ భద్రత ఇస్తున్నట్లు కోర్టులో ప్రభుత్వం అబద్ధం చెప్తోంది. జిల్లాలకు వెళ్లినప్పుడు వైఎస్ జగన్‌కు భద్రత కల్పించడం లేదు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం. ఎన్టీఆర్‌పైనే చెప్పులేసి చావుకు కారణమైన పార్టీ టీడీపీ. జగనన్నపై ఎలాంటి కుట్రలు చేస్తారోనని ఆందోళనగా ఉంది. మా నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసులు పెట్టేవారి వివరాలు నమోదు చేస్తాం. ఇందు కోసం ప్రత్యేకంగా యాప్‌ని రూపొందిస్తున్నాం. అధికారంలోకి రాగానే చక్రవడ్డీతో చట్టప్రకారం బదులిస్తామని వ్యాఖ్యానించారు

# వైఎస్ జగన్ పర్యటనలకే.. అడ్డంకులు ఎందుకు ?



**తాడేపల్లి, జూలై29(నినాదం):** తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలకు ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్. ప్రజాదరణ ఉన్న వ్యక్తికి భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందనే విషయాన్ని భరత్ గుర్తు చేశారు. తాడేపల్లి నుంచి మాట్లాడిన మార్గాని భరత్.. ‘ మేము అడ్డంకులు సృష్టిస్తే లోకేష్ పాదయాత్ర చేసేవారా?, జగన్ భద్రతపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డుపైకి చంద్రబాబు వెళ్తే ప్రజలు రావడం లేదు. అందుకే జగన్ పర్యటనలపై కక్ష కట్టారు. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి జగన్ వెళ్తే మీ రూల్స్ ఏంటి?, జగన్ పర్యటనలకు రోప్ పార్టీ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో ఉన్నంత మాత్రాన రాజులు కాదు.. ఇది రాచరికం కాదని ప్రభుత్వం గుర్తు పెట్టకోవాలి రెడ్‌బుక్ పేరుతో చేస్తున్న అరాచకాలను రాయడానికి ఏ బుక్ సరిపోవడం లేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులు చేసిన ఎవరినీ వదిలిపెట్టం. డిజిటల్ లైబ్రరీ తెస్తున్నాం అందరి పేర్లు డేటాతో సహా సేవ్ చేస్తున్నాం. దాడులు వేసిన వారికి అసలు, వడ్డీతో సహా కలిపి ఇస్తాం’ అని మార్గాని భరత్ హెచ్చరించారు.



# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

సంపాదకీయం

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయ పులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి

పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతో పాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడిరది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రిరపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

## హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్స్

# నాయకత్వానికి మహిళలు అనర్హులా !

**అధిక జనాభా కలిగిన భారతాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యల్లో అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, నైపుణ్యాలు కొరవడిన విద్య, ఆర్థిక అసమానతలు లాంటి పలు సవాళ్లతో పాటు అన్ని రంగాల్లో లింగ వివక్ష లేదా జెండర్ డిస్కిమినేషన్ కోరలు చాస్తున్నది. భారతీయ మహిళాలోకం ఎలాంటి స్వేచ్ఛ లేకుండా వంటింటి కుందేలు వలె లేదా ఇంటి పని మనిషి వలె చీకట్లో దుర్భర బతుకులు ఈడుస్తున్నారు.**

లింగ వివక్ష కనిపించని రంగం లేదు. అందులో దేశవ్యాప్త ఉన్నత విద్యా సంస్థల్లో మహిళా నాయకత్వం కేవలం 11.24 శాతానికే పరిమితం అయ్యిందని ఇటీవల అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. 2029లో రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తూ "నారీ శక్తి వందన్ ఆక్ట్" కూడా చేయడం జరిగిందని మనకు తెలుసు.

**కేవలం 11.42 శాతం సంస్థలకు మహిళా నాయకత్వం:**

భారత దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ యూనివర్సిటీలు, ఐఐటీ, ఐఐఎం, డీమ్డ్ యూనివర్సిటీలు మొత్తం 1352 ఉండగా, ఆ సంస్థల్లో కేవలం 152 ఉన్నత విద్యా సంస్థలకు మాత్రమే మహిళా నాయకత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. భారతీయ ఉన్నత విద్యా సంస్థలకు మహిళా నాయకత్వం 11.24 శాతం మాత్రమే ఉండడంతో సింగ్ వివక్ష ఏ స్థాయిలో ఉన్నది అర్థం అవుతున్నది. విద్యా సంస్థల్లో మహిళా నాయకత్వం పాతాళాని దిగజారడానికి ప్రధాన కారణాలుగా పురుషాధిక్య సమాజం, మహిళా శక్తిని చిన్నచూపు చూడడం, సమాజంలో మహిళల్ని చులకన చేసి చూడడం, వారి శక్తి సామర్థ్యాలను తక్కువ అంచనా వేయడం, ఉన్నత విద్యార్హతకు కలిగిన మహిళల శాతం తక్కువగా ఉండడం, అర్హత కలిగిన మహిళలు ముందుకు రాకపోవడం లాంటి పలు అంశాలను పేర్కొనవచ్చు. 2021లో విద్యా సంస్థల్లో మహిళా నాయకుల భాగస్వామ్యం 9.56 శాతం మాత్రమే ఉండడం గమనించారు. నాటి నుంచి నేటి వరకు మహిళల నాయకత్వం 2 శాతం వరకు పెరిగి 11.24 శాతానికి చేరడం కొంత ఊరటను కలిగిస్తున్నది అమెరికా, యూకె, ఆస్ట్రేలియా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళా నాయకత్వం దాదాపు 25 శాతం వరకు ఉండడం, బ్రెజిల్ దేశంలో 47.3 శాతం వరకు ఉండడం



గమనార్హం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తొలి 100 యూనివర్సిటీలకు 25 శాతం మహిళలు నాయకత్వం వహించడం జరుగుతోంది.

**టెక్నికల్ ఇనిస్టిట్యూట్లలో అతి తక్కువ మహిళా నాయకత్వం:**

ఉన్నత విద్యా సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావడంతో పాటు నేటి యువతులకు ప్రేరణ కల్పించటానికి మహిళా నాయకత్వ విజయ గాథల్ని విస్తృతంగా ప్రచారం చేయడం లాంటి ప్రయోగాలు సత్ఫలితాలను ఇవ్వనున్నట్లు నిపుణులు తేల్చుతున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలు, కేంద్రీయ ఉన్నత విద్యా సంస్థల్లో మహిళా నాయకత్వం 14.04 శాతం, డీమ్డ్ యూనివర్సిటీల్లో 13.76 శాతం, రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల్లో 13.2 శాతం, ప్రైవేట్ యూనివర్సిటీల్లో 9.18 శాతం, జాతీయ స్థాయి ప్రాధాన్యం కలిగిన సంస్థల్లో 8.53 శాతం వరకు మహిళా నాయకత్వం కొనసాగుతున్నది. టెక్నికల్ విద్యా సంస్థల్లో మహిళా నాయకత్వం చాలా తక్కువగా కనిపిస్తున్నది. మన దేశంలోని 23 'ఐఐటీ'ల్లో ఏ ఒక్క సంస్థకు మహిళా నాయకత్వం లేక పోవడం సోచనీయం. దేశంలో ఉన్న 120 'ఐఐటీ', 'ఐఐఐటీ', 'ఎన్ఐటీ', 'ఐఐఎస్‌సిఆర్' సంస్థల్లో కేవలం ఇద్దరు మహిళలు మాత్రమే నాయకత్వ స్థానాల్లో పని చేస్తున్నారు. దేశంలో ఉన్న 21 'ఐఐఎం'ల్లో కేవలం రెండింటికి మాత్రమే మహిళా నాయకత్వం కనిపిస్తున్నది. అలాగే 15 'ఏఐఐఎంఎస్'ల్లో కేవలం ఒక్క దానికి మాత్రమే మహిళ నాయకత్వం వహిస్తున్నది.




**"ఎడ్యుశైన్ సర్చ్ పార్టనర్స్" సంస్థ అధ్యయనం:**

భారతీయ ఉన్నత విద్యా సంస్థల్లో మహిళల నాయకత్వం పెంచడానికి పలు చర్యలు, ఉన్నత విద్యా సంస్థల్లో మహిళా ఉద్యోగుల సంఖ్యను పెంచడం, ఆర్థిక సామాజిక సంస్కరణలు తీసుకోవడం కనీస అవసరంగా తోస్తున్నది. "ఎడ్యుశైన్ సర్చ్ పార్టనర్స్" సంస్థ ఇటీవల చేసిన అధ్యయనంలో ఈ విషయాలు వెల్లడి కావడంతో నేటి ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు ఈ దిశగా చర్యలు తీసుకొని మహిళా నాయకత్వాన్ని పెంచడానికి గట్టి కృషి చేయాలి.

**అవసరమైతే 33 శాతం ఉన్నత విద్యా సంస్థల నాయకత్వాలకు మహిళా రిజర్వేషన్లు తీసుకువద్దాం.**

అమ్మ లేనిదే జన్మ లేదు. ఆమె లేనిదే గృహం లేదు. ఆమె అన్నింట్లో పురుషులను ఢీకొట్టగలదు. ఆమెకు అవకాశం ఇస్తే అద్భుత ఫలితాలను చూపగలదని తెలుసుకొని అన్ని సంస్థల్లో 50 శాతం వరకు మహిళా నాయకత్వాన్ని పెంచడానికి పటిష్ట ప్రయత్నాలు మొదలు పెట్టాలని కోరుకుందాం. ఆమె కూడా కుర్చీలో కూర్చొని ప్రేమగా వ్యవస్థలను నడుపగలదు లేదా అవసరమైతే కొరడాను కూడా జులిపించగలదని నమ్ముదాం.

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# దివ్య దేశ్‌ముఖ్: చదరంగంలో దూసుకుపోతున్న యువరాణి

దివ్య దేశ్‌ముఖ్ ప్రస్తుతం పంతొమ్మిది ఏళ్ల యువతి భారత చదరంగంలో ఒక సంచలనం మాత్రమే కాదు! కోట్లాదిమంది యువతకు ఒక జీవన స్ఫూర్తి. ఆమె ఆటతీరు, మొక్కవోని ఆత్మవిశ్వాసం, అత్యంత ఒత్తిడిలోనూ ప్రదర్శించే అసాధారణమైన ప్రశాంతత అందరినీ మంత్రముగ్ధులను చేస్తున్నాయి.



2025 జూలై 28న జార్జియాలోని జరిగిన ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 ను గెలుచుకోవడం ద్వారా దివ్య చరిత్రను తిరగరాసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ఫైనల్‌లో భారత చెస్ దిగ్గజం కోనేరు హంపిని ఓడించి ' ఫిడే ' మహిళల ప్రపంచ కప్‌ను గెలిచిన మొట్టమొదటి భారతీయ మహిళగా రికార్డు సృష్టించింది. ఈ అద్భుతమైన విజయంతో పాటు ఆమెకు గ్రాండ్‌మాస్టర్ బిరుదు కూడా లభించింది. దీనితో ఆమె గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించిన నాల్గవ భారతీయ మహిళగా 88వ భారతీయ గ్రాండ్‌మాస్టర్గా నిలిచింది. ఈ విజయంతో ఆమె ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2026కి అర్హత సాధించింది. ఆమె వరల్డ్ రాపిడ్, బ్లిట్జ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో అగ్రస్థానంలో ఉన్న హౌ యిఫాన్‌ను కూడా ఓడించింది. ఈ విజయం దివ్య ధైర్యానికి ఆమెలో ఉన్న అంతులేని ఆత్మవిశ్వాసానికి, అసాధారణమైన సంకల్పానికి నిదర్శనం. యువత పట్టుదల, కష్టపడే తత్వం ఎంత శక్తివంతమైనదో కలలను ఎలా నిజం చేసుకోవాలో దివ్య తన ప్రయాణం ద్వారా స్పష్టంగా నిరూపిస్తోంది.

**బాల్యం నుండి ఆట పట్ల అసాధారణ పట్టుదల:**
దివ్య దేశ్‌ముఖ్ 2005 డిసెంబర్ 9న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించింది. ఆమె ప్రయాణం కేవలం ఒక చదరంగ క్రీడాకారిణిది మాత్రమే కాదు, ఒక సాధారణ బాలిక అసాధారణ లక్ష్యాలను ఎలా చేరుకుందో చెప్పే కథ. చాలా చిన్న వయసులోనే ఆటలు, పాటలపై ఆసక్తి చూపే వయసులో దివ్య చదరంగం ఎత్తుగడలను నేర్చుకోవడం ప్రారంభించింది. అది కేవలం ఒక ఆటగా కాకుండా, ఆమె జీవితాన్ని మలుపు తిప్పే మార్గంగా మారింది. ఆట నేర్చుకోవడం మొదలుపెట్టిన కొద్ది కాలంలోనే ఆమె అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించడం మొదలుపెట్టింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తనదైన ముద్ర వేసింది. 2012లో, కేవలం ఏడేళ్ల వయసులో ఆమె అండర్-7 జాతీయ ఛాంపియన్‌గా నిలిచి, భవిష్యత్ విజయాలకు పటిష్టమైన పునాదులు వేసింది. ఆ తర్వాత 2014లో అండర్ -10 ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించింది. ఈ విజయాలు ఆమె ప్రతిభకు, నిరంతర సాధనకు, అకుంఠిత దీక్షకు సజీవ నిదర్శనం. దివ్య ప్రయాణం అంచెలంచెలుగా సాగింది. ప్రతి అడుగు ఆమె కెరీర్‌లో ఒక మెట్టుగా నిలిచింది. 2013లో ఆమెకు ఉమెన్ ఫిడే మాస్టర్ బిరుదు లభించింది. ఆ తర్వాత 2021లో ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ బిరుదును సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఒక గుర్తింపును తెచ్చుకుంది. 2023లో ఆమెకు ఇంటర్నేషనల్ మాస్టర్ బిరుదు లభించింది. 2024లో ఆమె వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. పోటీ ప్రపంచంలో చిన్న వయసులోనే ఇంతటి శిఖరాలను అధిరోహించడం అనేది అసాధారణమైన సంకల్పానికి, నిరంతర అభ్యాసానికి, విజయం పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనం.

**దూకుడుతో కూడిన తెలివైన ఎత్తుగడలు:**
అచంచలమైన ఆత్మవిశ్వాసమే ఆమె విజయం రహస్యం. దివ్య దేశ్‌ముఖ్ ఆటతీరును "అతి దూకుడు", "వ్యూహాత్మకం" "చమత్కారమైనది" అని దగ్గర నుండి చూసినవారు అంటారు. ఒత్తిడిలో ఆమె ప్రశాంతత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చడానికి దారితీసింది. ఆమె ఎప్పుడూ దాడి చేయడానికి వెనుకాడదు. ఆటలో క్లిష్టమైన, ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టించి ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడానికి ఇష్టపడుతుంది. ఆమె మాజీ కోచ్ ఆర్‌బి రమేష్ ఆమెకున్న అసాధారణమైన ఆత్మవిశ్వాసాన్ని, అలాగే క్లిష్టమైన వ్యూహాత్మక ఆట పరిస్థితుల పట్ల ఆమెకున్న అసాధారణమైన ఆసక్తిని తరచుగా ప్రశంసిస్తుంటారు. దివ్య ఎప్పుడూ సంక్లిష్టమైన పరిస్థితులకు భయపడదు. తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా, పట్టుదలతో పోరాడగల మానసిక బలం ఆమెకు ఉంది. కీలకమైన మ్యాచ్‌లలో ఆమె చూపిన ప్రశాంతత, ఏ మాత్రం తొట్రుపడకుండా ఆడే తీరు ఆమె ఆటతీరుకు నిదర్శనం. ఆమె అనేకసార్లు ఓటమి అంచున ఉన్నప్పుడు కూడా చివరి వరకు పోరాడి మ్యాచ్‌లను టై-బ్రేక్‌లకు తీసుకెళ్లి విజయం సాధించిన సందర్భాలు అనేకం. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్‌లో కోనేరు హంపితో ఆమె తలపడినప్పుడు రెండు విభిన్న ఆటతీరులు కనిపించాయి.

**ఆమె నవతరం స్ఫూర్తి ప్రదాత:**
భవిష్యత్ ఆశాకిరణంగా ఒక అద్భుతమైన సందేశం ఆమె విజయం. దివ్య దేశ్‌ముఖ్ కథ కేవలం చదరంగంలో ఆమె సాధించిన విజయాలకే పరిమితం కాదు! ఆమె ఒక శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది. ఆమె యువత, అసాధారణ విజయాలు ఆమెను శక్తివంతమైన ఆదర్శంగా నిలబెట్టాయి. వయసు విజయానికి అడ్డంకి కాదని, అంకితభావం, భయం లేని దృక్పథంతో ఏదైనా సాధించవచ్చని ఆమె నిరూపించింది. భారత చదరంగంలో ముఖ్యంగా మహిళల చదరంగంలో ఆమె ఒక గొప్ప మార్గదర్శి. కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి, వైశాలితో సహా గ్రాండ్‌మాస్టర్ బిరుదును సాధించిన నాల్గవ భారతీయ మహిళగా ఆమె నిలిచింది. ఇది భారత చదరంగ చరిత్రలో ఒక మైలురాయి.

"కలలు కనడం ప్రారంభం మాత్రమే, వాటిని నిజం చేసుకోవడం అద్భుతమైన ప్రయాణం" అని దివ్య విజయగాథ మనకు నేర్పుతుంది.

- జనక మోహన రావు దుంగ
8247045230



## 4వేల టన్నుల బొగ్గు మాయంపై

# హైకోర్టు ఆగ్రహం

**వానదేవుడే బొగ్గును మాయం చేశాడు**
**భారీ వర్షాలకు కొట్టుకు పోయి ఉంటుంది**
**మేఘాలయ మంత్రి ఆసక్తికర సమాధానం**

షిల్లాంగ్ : మేఘాలయాలో సుమారు నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది. ఆ నల్ల బంగారం మాయం కావడం పట్ల రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్ అయ్యింది. బొగ్గు ఎక్కడికెళ్లిందో చెప్పాలని కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ మంత్రి కిర్మెన్ షిల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుశా వర్షాలు, వరదల వల్ల ఆ బొగ్గు కొట్టుకుపోయి ఉంటుందని ఆయన అన్నారు. జోరు వానల వల్ల బొగ్గు మాయమై ఉంటుందన్నారు. రాజాజూ, డెంగన్‌గాన్ గ్రామాల్లో ఉన్న బొగ్గు నిల్వల నుంచి సుమారు 4 వేల టన్నుల బొగ్గు కనిపించకుండాపోయింది. ఆ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బొగ్గు మాయం గురించి అడిగిన సమయంలో మంత్రి మాట్లాడుతూ.. మేఘాలయాలో అత్యధిక వర్షపాతం కురుస్తుందని, మీకు ఈ విషయం తెలియదని, ఆ వానల వల్ల బొగ్గు కొట్టుకుపోయే ఛాన్సు ఉందని అన్నారు. బొగ్గు ఎలా అదృశ్యమైందో చెప్పడం తన ఉద్దేశం కాదు అని, సహజ పద్ధతిలో ఆ బొగ్గు మాయమైందా లేక అక్రమ విధానాల వల్ల అది పోయిందా అన్న విషయాన్ని తేల్చలేకపోతున్నట్లు- ఆయన చెప్పారు. మేఘాలయాలో 2014 నుంచి బొగ్గు మైనింగ్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆపేసింది. పర్యావరణ కారణాలు, అసురక్షిత పద్ధతుల వల్ల బొగ్గు తొవ్వకాలను నిలిపివేశారు. మేఘాలయాలో అక్రమ రీతిలో మైనింగ్ జరుగుతున్నట్లు- ఆరోపణలు ఉన్నాయి. అయినా ఈ ఏడాది ఆరంభంలో ఈస్ట్ జైంతియా కొండల్లో బొగ్గు మైనింగ్‌ను ప్రారంభించారు. ఒకవేళ బొగ్గు మాయమైనా.. అది బ్రతకడం కోసమైతే అక్రమంగా జరిగి ఉంటుందేమో అని, లేదంటే ఆ బొగ్గును ఎవరు తీసుకెళ్తారని మంత్రి అన్నారు.

# నిండుకుండలా నాగార్జున సాగర్



**- 14 గేట్లు ఎత్తి నీటిని విడదల చేసిన మంత్రులు**
**- 18 ఏళ్ల తరవాత జూలైలో ఈ మోతాదులో నీటి చేరిక**

నాగార్జునసాగర్, :

ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థం 590.00అడుగులకుగాను ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు గేట్లు- ఎత్తిన నేపథ్యంలో.. దిగువ భాగంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. 18 ఏళ్ల తర్వాత.. నెల ముందుగానే నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి. వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం నాగార్జున సాగర్ గేట్లను ఎత్తారు. మంత్రులచేతుల మీదుగా ఉదయం 11 గంటలకు గేట్లను తెరిచారు. మొత్తం 14 గేట్లను 5 అడుగుల మేర ఓపెన్ చేశారు. అయితే సాగర్ గేట్లను ఎత్తడానికి ముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో మంత్రుల గొడవపడ్డారు. షెడ్యూల్ ప్రకారం నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం 10 గంటలకు నాగార్జున సాగర్ గేట్లను తెరువాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటలకు అందరూ బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కానీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గంట ఆలస్యంగా 10 గంటలకు వచ్చారు. ఈ విషయంలో కోమటిరెడ్డికి, ఉత్తమ్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాను నాగార్జునసాగర్‌కు రానని అలిగి బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లిపోయారు. దాంతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మాత్రమే హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లారు. పూజా కార్యక్రమం నిర్వహించి సాగర్ 14 గేట్లను ఎత్తారు. దాంతో కృష్ణమ్మ దిగువకు పరవళ్లు తొక్కుతూ పరుగులు తీస్తోంది. కాగా నాగార్జునసాగర్ జూలై నెలలో ఈ స్థాయిలో నిండటం గడిచిన 18 ఏళ్లలో ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.



# ఏరువాక సాగాలో....

గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఏరువాక జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో రైతన్నలు ఎవుసంలో బిజీ బిజీ అయ్యారు. పొద్దున్నే రైతులు, కూలీలు ఎవుసం పనుల్లో నిమగ్నమవుతున్నారు. పనులు ఊపందుకోవడంతో పొలాలన్నీ కూలీలు, రైతులతో కళకళ లాడుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని అటవీ గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వరినాట్లు ఊపందుకోవడంతో పొలాలన్నీ కూలీలు, రైతులతో నిండిపోతున్నాయి.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**



**బ్రెడ్ పిజ్జా...**

తొలుత ఉల్లిగడ్డ, క్యాప్సికం లను సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద పెనం పెట్టి కొద్దిగా బటర్ వేసి కాగాక బ్రెడ్‌ముక్కను ఒకవైపు కాల్చుకోవాలి. తర్వాత తీసి కాల్చిన వైపు టమాటా కెచప్ రాయాలి.

**బ్రెడ్ పిజ్జా...**

కావలసిన పదార్థాలు

బ్రెడ్: నాలుగు, బటర్: ఒక ముక్క, మొజారెల్లా చీజ్: 100 గ్రా., అమూల్ చీజ్: 100 గ్రా., టమాటా కెచప్: నాలుగు స్పూన్లు, క్యాప్సికం: ఒకటి, ఉల్లిగడ్డ: ఒకటి




## హిమాలయాల్లో మణుగూరు

# యువకుడి బైక్ విన్యాసాలు

## సంకల్ప బలంతో గగుర్పాటు కలిగించే సాహస యాత్ర

**మణుగూరు జూలై 29 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతానికి చెందిన యువకుడు హిమాలయాల్లో బైక్ విన్యాసాలు ఒళ్ళు గగుర్పాటు కల్పించే సాహస యాత్ర పలువురుని ఆకట్టుకుంటుంది. మణుగూరు నుంచి మోటార్ సైకిల్ పైహిమాలయ పర్వతాలకి కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణం కొనసాగించాడు. కానీ అతని సంకల్ప బలమే అతని ముందుకు నడిపించింది. బైకు ప్రయాణంలో ఎన్నో అవంతరాలు, అడ్డంకులను అవరోధాల్ని తొలగించుకుంటూ మనోబలంతో ముందుకు సాగాడు. అతనేమణుగూరు పట్టణానికి చెందిన జాన్ వెస్లీ కుమారుడు డేనియల్ వెస్లీ బైకుపై హిమాలయాలకు వెళ్లేందుకు విభిన్నలక్ష్యాలత అద్భుతమైన ప్రయాణం చేశాడు. హిమాలయాల్లో పాకిస్తాన్ బోర్డర్ లో ఉన్న లద్దాక్ ప్రాంతాల్లో అత్యంత క్లిష్టమైన మార్గాల్లో ప్రయాణించి, ప్రపంచంలో ఎత్తైన మోటర్ బుల్ పాస్ అయిన ముమ్మ్లింగ్ లాపాస్ అలాగే కార్దు దుంగ్ లాపాస్, చాంగులా పాస్ భారతదేశం పాకిస్తాన్ సరిహద్దునున్న వాంగ్ గ్రామానికి చేరుకున్నాడు. ఆ ప్రాంతంలో ఒకరోజు నివాసం ఉండి అక్కడ ప్రజలు బాగోగులు తెలుసుకున్నాడు. అక్కడి నుంచి చైనా సరిహద్దులు ఉన్న డెన్సాంగ్ ప్రాంతం వరకు బైక్ మీద సాహస యాత్ర చేశారు. రెండు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రజల జీవన విధానాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నాడు. పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతం నుంచి తీవ్రమైన ఉద్రిక్తత ప్రాంతం తీవ్రవాదులు సంచరించే మార్గాల నుంచే బైకుపై ప్రయాణించటం సాహస యాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ ప్రయాణం ద్వారా ఆ యువకుడు గొప్ప సందేశాన్ని అందించారు. మీ మీద మీకు నమ్మకం ఉంచుకుంటే ఏదీ అసాధ్యం కాదనేది సంకల్ప బలమే నిరూపిస్తుందని ఆయన పేర్కొన్నాడు. హిమాలయాల్లో చైనా పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో తక్కువ ఆక్సిజన్ స్థాయిలు తీవ్రమైన చలి ప్రమాదకరమైన మార్గాలు ఇవన్నీ



ఎదుర్కొంటూ డేనియల్ వెస్లీ తన సంకల్ప బలంతో సాహోసపేతమైన విజయాన్ని సాధించాడు. సహోసపేతమైన ప్రయాణం యువతకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నాడు. మన మీద మనకి నమ్మకమే ఎంత సాధ్యమైనా ఎంత ప్రమాదకరమైన ఎంత కష్టతరమైన నిరూపించే సంకల్ప బలము మనిషికి ఆయుష్షని ఉద్భవిస్తుందని ఆయన అన్నాడు. ఇది బైక్ ట్రిప్ కాదు విశ్వాసంతో ఆత్మవిశ్వాసంతో సాగిన చారిత్రకమైన విజయ యాత్ర అని పేర్కొన్నాడు.

**మణుగూరు జూలై 29 (నినాదం న్యూస్):**

# అల్సర్లకు ఔషధం.. కలబంద

***మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు ఉంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. అలాంటి మొక్కల్లో కలబంద కూడా ఒకటి. కలబంద ఆకుల్లో ఉండే గుజ్జును సౌందర్య సాధన ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. అయితే కలబంద ఆకుల గుజ్జుతో తయారు చేసే కలబంద రసాన్ని మనం తాగవచ్చు. దీన్ని రోజూ ఉదయం తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కలబంద రసాన్ని సేవిస్తే పలు వ్యాధులు నయమవుతాయని అంటున్నారు. ఈ రసంలో అమైలేజ్, లైపేజ్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి కొవ్వులు, పిండి పదార్థాలను జీర్ణం చేయడంలో సహాయం చేస్తాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.***



**అల్సర్లకు ఔషధం..**

కలబందలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ రసాన్ని తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. కలబంద రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణా లు ఉంటాయి. కనుక పేగులు, జీర్ణాశయంలో వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

ఈ రసాన్ని సేవిస్తుంటే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గుతుంది. అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. కలబంద రసం సహజసిద్ధమైన డిటాక్సిఫైర్ గా పనిచేస్తుంది. ఈ రసాన్ని తాగితే శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. శరీర భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తాన్ని శుద్ధి చేసేందు కు కూడా కలబంద రసం పనిచేస్తుంది.

**రోగ నిరోధక శక్తికి..**

కలబంద రసంలో పాలీ శాకరైడ్స్ ఉంటాయి. ఇవి తెల్ల రక్త కణాలను ఉత్పత్తి చేస్తాయి. దీంతో శరీరం బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. వ్యాధులు, ఇన్‌ఫె క్షన్లను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కలబంద రసంలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ రసంలో ఉండే జింక్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది.

కలబంద రసం సేవిస్తుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. కలబంద రసం చర్మానికి, జుట్టుకు కూడా మేలు చేస్తుం ది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి.

ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి తేమ లభించేలా చేస్తాయి. దీంతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ రసం మేలు చేస్తుంది. ఈ రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి.

**శిరోజాల ఆరోగ్యానికి..**

కలబంద రసాన్ని తాగుతుంటే శిరోజాలకు బలం చేకూరుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి, దృఢంగా మారుతాయి. ఈ రసం తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్వుత ాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ రసాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ రసాన్ని తాగితే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకో వచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా కలబంద రసం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అయితే దీన్ని 15 నుంచి 20 ఎంఎల్ కన్నా ఎక్కువ మోతాదులో తాగకూడదు. కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ రసాన్ని తాగకపోవడమే మంచిది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులు కూడా ఈ రసాన్ని తాగకూడదు.

# సపోటాతో ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

**డయాబెటిస్ ఉన్నా కూడా..** సపోటా పండ్లలో విటమిన్లు ఎ, సి, ఇ లతోపాటు పలు రకాల బి విటమిన్లు, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్పరస్, ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. శరీరానికి పోషణ లభిస్తుంది. సపోటా పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ ఈ పండ్లలో ఉండేదంతా సహజసిద్ధమైన చక్కెరనే. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ 50 నుంచి 60 మధ్యలో ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను ఎలాంటి అభ్యంతరం లేకుండా తినవచ్చు. కానీ మోతాదులో తినాల్సి ఉంటుంది. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల కడుపు ఉబ్బరంతోపాటు గ్యాస్, అసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు.



**రోగ నిరోధక శక్తికి..**

సపోటా పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ చక్కెరలు నిరంతరాయంగా రిలీజ్ అవుతూనే ఉంటాయి. దీంతో శక్తి లభిస్తూనే ఉంటుంది. ఈ పండ్లను ఉదయం తింటే రోజంతటికీ శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా ఉంటారు.




## మరింత వేగంగా

# ఐటీఆర్ రిఫండ్‌లు!




ఆదాయపన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్! ఐటీ రిఫండ్ లు వేగం పుంజుకొంటున్నాయి. దీంతో, ఐటీ రిటర్నులు దాఖలు చేసి రిఫండ్‌ల కోసం నెలలు, రోజుల తరబడి ఎదురుచూపులు ఇక గతమే. ఎందుకంటే ఇప్పుడు అత్యంత వేగంగా రిఫండ్‌లు జారీ అవుతున్నాయి. ఈ ఏడాది ITR 5 దాఖలు చేసిన పలువురు పన్ను చెల్లింపుదారులు తాము ఐటీ రిటర్నులు ఫైల్ చేసిన కేవలం 4 గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు పొందినట్లు చెబుతున్నారు. ఈ పరిణామం ఐటీఆర్ ప్రాసెసింగ్ విషయంలో పెను మార్పేనని చెప్పొచ్చు. 12 ఏళ్ల క్రితం ఐటీ రిఫండ్‌లు పొందడానికి 90 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టేది. కానీ, ఇప్పుడు డిజిటల్ రంగంలో మార్పులతో ఐటీఆర్‌ల ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతం కావడంతో ఆ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గుతుండటం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించే అంశం. నోయిడాకు చెందిన అరుణ్ ప్రకాశ్ అనే వ్యక్తి ఐటీశాఖ ఈ–ఫైలింగ్ పోర్టల్‌లో ఫారం– 1 ద్వారా తన రిటర్న్ దాఖలు చేసిన కేవలం 4 గంటల్లోనే రిఫండ్ పొందినట్లు వెల్లడించారు. ''నేను సాయంత్రం 5.30గంటల సమయంలో నా రిటర్న్ దాఖలు చేశా. అదేరోజు రాత్రి 9.02 గంటలకు రిఫండ్ నా బ్యాంకు ఖాతాలో జమ అయింది '' అని పేర్కొంటూ సంబంధిత సమయాన్ని సూచించేలా స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు. అలాగే, పన్నుల రంగంలో నిపుణుడు దీపక్ వర్మ మాట్లాడుతూ.. తన క్లయింట్లలో చాలా మంది ఐటీఆర్ దాఖలు చేసిన అదే రోజు రిఫండ్ అందుకున్నట్లు చెప్పారు. ఇది ఐటీ శాఖ డిజిటల్ సామర్థ్యానికి గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. అయితే, ఐటీ రిటర్నులు దాఖలు చేసిన వారిలో ఎక్కువ మందికి ఇలా గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు వస్తున్నాయా, లేదా? అన్న అంశంపై మాత్రం సమాచారం లేదు.

### రిఫండ్ క్రెడిట్‌లో వేగానికి కారణమిదే..

పూర్తిగా డిజిటల్ ప్రాసెసింగ్ కావడం, ఆదాయపన్ను శాఖ రిటర్న్‌ల ప్రాసెసింగ్, ధ్రువీకరణలను ఆటోమేటెడ్ చేయడం
పాత ఎక్సెల్ సిస్టమ్ స్థానంలో ఇప్పుడు JSON ఫార్మాట్ ఉపయోగిస్తోంది. ఇది డేటా రీడింగ్‌ని వేగవంతం చేస్తుంది.
ఇ–వెరిఫై చేసిన వెంటనే రిఫండ్ ప్రాసెసింగ్ మొదలవ్వడం
బ్యాంకు ఖాతా ప్రీ వ్యాలిడేషన్, పాన్ – ఆధార్ అనుసంధానం వంటి దశలు కూడా రిఫండ్ నేరుగా ఖాతాలకు చేరేందుకు దోహదం చేస్తున్నాయి.

## నో శాలరీ హైక్స్, సీనియర్ల

# నియామకాలు నిలిపివేత

భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. అంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు




అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

**టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!**

కృత్రిమ మేధ (AI) రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు.

# పేటెంట్ గడువు పొడిగింపులు

## డేటా ప్రత్యేకత భారత్- యూకే వర్తక ఒప్పందంలో లేవు

పేటెంట్ గడువు పొడిగింపులు, డేటా ప్రత్యేకత... భారత్– యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) ప్రకారం తప్పనిసరి కాదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం మనదేశంలో జనరిక్ ఔషధాల పరిశ్రమకు మేలు చేస్తుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక పత్రంలో పేర్కొంది. 'డేటా ప్రత్యేకత' కోసం యూకే ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చింది. అయినప్పటికీ మన ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఈ వర్తక ఒప్పందంపై రెండు దేశాలు ఈ నెల 24న సంతకాలు చేసిన విషయం విదితమే. ఇది పూర్తిస్థాయిలో అమల్లోకి రావటానికి ఒక ఏడాది కాలం అయినా పడుతుందని అంచనా. భారత పేటెంట్స్ చట్టం, 1970 లోని సెక్షన్ 3(డి) ప్రకారం ఇప్పటికే తెలిసిన మందులపై కొత్త పేటెంట్ల జారీ కుదరదు. ఆ మందులకు సంబంధించి ఇంకేమైనా మార్పులు, పూర్తి కొత్తదనం ఉంటేనే పేటెంట్లు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తారు. అదే విధం




గా ప్రజలకు తప్పనిసరి అవసరం ఎదురైన సందర్భాల్లో పేటెంట్లు జారీ చేయరాదని సెక్షన్ 3(బి) స్పష్టం చేస్తోంది. ఈ నిబంధనలను సవరించాలని బహుళ జాతి కంపెనీలు ఎన్నో ఏళ్లుగా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయినా ప్రభుత్వం ఒప్పుకోలేదు. 'డేటా ప్రత్యేకత' సౌకర్యం కల్పిస్తే ఫార్మా కంపెనీలు, పరిశోధనలు చేపట్టిన ఇతర సాంకేతిక రంగాలకు చెందిన కంపెనీలకు అవి క్రోడీకరించిన 'టెక్నికల్ డేటా'పై రక్షణ లభిస్తుంది. ఫార్మా కంపెనీలు కొత్త మందులపై క్లినికల్ పరీక్షలు నిర్వహించి ఆ మందు ఎంతమేరకు పనిచేస్తుంది, సైడ్ ఎఫెక్ట్‌లు ఏమైనా ఉన్నాయి... అనే అంశాలపై సమాచారాన్ని సేకరిస్తాయనేది తెలిసిన విషయమే. ఈ సమాచారాన్ని 'టెక్నికల్ డేటా' గా పరిగణిస్తారు. దీనిపై సంబంధిత కంపెనీకే హక్కులు ఉంటాయి. ఇతర కంపెనీలు దీన్ని చూపించి మందులకు అనుమతులు పొందటం సాధ్యం కాదు. తక్కువ ఖర్చులో మందులు అందించే జనరిక్ కంపెనీల నుంచి పోటీ ఎదురుకాకుండా ఉండటానికి బహుళ జాతి కంపెనీలు 'డేటా ప్రత్యేకత'ను కోరుకుంటున్నాయి. దీన్ని మన దేశం వ్యతిరేకిస్తోంది. గతంలో యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్‌టిఏ) తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సమయంలోనూ ఈ డిమాండ్ వచ్చింది. కానీ మనదేశం అంగీకరించలేదు. ఈఎఫ్‌టిఏలో ఐస్‌ల్యాండ్, లీచెన్‌స్టెయిన్, నార్వే, స్విట్జర్లాండ్ దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

## రియల్టీ, ఫార్మా అండతో..

# లాభాల్లో ముగిసిన సూచీలు

దేశీయ మార్కెట్లు మంగళవారాన్ని లాభాలతో ముగించాయి. వరుసగా మూడురోజులుగా కొనసాగుతోన్న నష్టాలకు నేడు బ్రేక్ పడింది. రియల్టీ, ఫార్మా రంగాలు సూచీలకు అండగా నిలిచాయి. ఈ ఉదయం 80,973.25 వద్ద సెన్సెక్స్ ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,665కు తగ్గి.. చివరకు 446 పాయింట్లు పుంజుకొని 81,328 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల లాభంతో 24,821 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 15 పైసలు తగ్గి 86.82 గా ముగిసింది. నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, లార్సెన్, రిలయన్స్, ఆసియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్ రాణించగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టైటాన్ కంపెనీ షేర్లు కుదేలయ్యాయి. ఐటీ, లోహ, రియల్టీ రంగాల్లో కొనుగోళ్లకు మదుపర్లు ఆసక్తి కనబర్చడం ఈ లాభాలకు కారణమైంది. మార్కెట్ అస్థిరతను అంచనా వేసే వీఐఎక్స్ సూచీ 2.9 శాతం క్షీణించింది. యూఎస్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం అవుతాయనే సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపించాయి.



## స్తబ్దుగా దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం స్తబ్దుగా ప్రారంభమయ్యాయి అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీల్లో ఊగిసలాట కనిపిస్తోంది. అమెరికా– భారత్ వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి కారణంగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 9.38 గంటల సమయంలో సెన్సెక్స్ 31.11 పాయింట్ల నష్టంతో 80,859 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 24,683 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.83గా ఉంది. నిఫ్టీ సూచీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్షియల్, ఓఎన్‌జీసీ, టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, విప్రో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. తాజా ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.



# అర్హులందరికీ రేషన్‌కార్డులు

## చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు



**నాచారం, జూలై 29 (నినాదం) :** చర్లపల్లి డివిజన్‌లో వివిధ కాలనీల అభివృద్ధి పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ 1.80 కోట్ల నిధులను మంజూరు చేయడం గర్వ కారణం. సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్. కుషాయిగూడకు రూ.10 లక్షలు, వాసవి శివనగర్‌కు రూ.15 లక్షలు, సాయి నగర్‌కు రూ.48 లక్షలు, పెద్ద చర్లపల్లికి రూ.30 లక్షలు, రామకృష్ణ నగర్‌కు రూ.20 లక్షలు, ఈసీ నగర్‌కు రూ.35 లక్షలు, చక్రిపురంకు రూ.22 లక్షలు. నిధుల మంజూరుకు కృషి చేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం బిల్లులు మంజూరుచేయండి



**జవహర్‌నగర్ జూలై 29 (నినాదం):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు అగమ్య గోచరంగా తయారయ్యాయి. సకాలంలో బిల్లులు అందక అప్పులతో మధ్యాహ్న భోజనాన్ని ఉండాల్సి వస్తుందని మధ్యాహ్న భోజన కార్మికులు వాపోతున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధ్యాహ్న భోజన కార్మికులు కాప్రా ఇన్చార్జ్ ఎంఈఓ నరసింహను కలిసి సమస్యలు పరిష్కరించాలని బిల్లులను సకాలంలో విడుదల చేయాలను కోరుతూ ఎంఈఓ నరసింహాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అధిక ధరలతో వస్తువులు కొనాల్సి వస్తుందని అధిక ధరల వలన ఇబ్బందులు పడుతున్నామని బిల్లులు సకాలంలో అందక అప్పులతో వంట చేయాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం బిల్లులను ప్రతినెల సమయానికి విడుదల చేయాలని తద్వారా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తీర్చాలని కోరుతూ విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వంటగ్యాస్ ధర భారీగా ఉన్నందున వంటగ్యాసును రాయితీ ధరతో అందించాలని ఈ సందర్భంగా కార్మికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నాగమణి, లలితమ్మ, మంజుల, కళావతి, ప్రసన్న, అలివేలు, భాగ్యమ్మ, కవిత, పరమేశ్వరి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ధ్యేయం

### బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, జూలై 29 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ వార్డ్ ఆఫీస్ నందు జీహెచ్ఎంసీ తరఫున ప్రతి ఏడాది పంపిణీ చేస్తున్న శానిటైజేషన్ కిట్లను మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి పంపిణీ చేసిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే మనందరి ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ సుదర్శన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



**నాచారం, జూలై 29 (నినాదం) :** నాచారం డివిజన్ సమస్యలపై ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ని కలిసిన నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. నాచారం డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు, హిందూ స్మశాన వాటికను వైకుంఠ ధామముగా తీర్చిదిద్దుట, రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణము. వి ఎస్ టి కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని, బాబానగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై, పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్





**జిన్నారం జూలై 29 (నినాదం):** అర్హతలున్న ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు అందిస్తున్నామని, నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చించి రేషన్ దుకాణాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. డబ్బుల కోసం రేషన్ బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. అలా విక్రయిస్తే శాశ్వత ప్రాతిపదికన రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరించారు. చిన్నచిన్న కారణాలతో రేషన్ కార్డుల దరఖాస్తులను తిరస్కరించవద్దని అధికారులకు ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 2096 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు ప్రారంభమైన మహాపాదయాత్ర

### పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**జిన్నారం జూలై 28 (నినాదం):** మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణం మహంకాళీ ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దకు సీసాల రాజు ఆధ్వ ర్యంలో చేపట్టిన 21వ మహాపాదయాత్రలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీసాల రాజు ని మరియు వారి మిత్రబృందాన్ని ఘనంగా సత్కరించి పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేయాలని ఆకాంక్షించి కాసేపు వారి వెంట నడిచారు, ప్రతి ఏడాది దైవచింతనతో చేపట్టే పాదయాత్ర మంచి పరిణామం అని నీలం మధు ముదిరాజ్ అన్నారు, స్వామివారి కృపాకటక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ "నాగ దేవత ఆలయం" లో నిర్వహించిన నాగదేవత కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత శుభదినమైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి (సాయి కిరణ్), రమ్మీ, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్.ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్.కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు వస్తుంది

### ఉప్పల్ ఏఎస్ఓ సంధ్య



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై29,(నినాదం):** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఇప్పటికే కార్డుల ఎంపిక పంపిణీ లబ్దిదారులకు అందజేయగా ఇంకా అర్హులైన అనేకమంది దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాపితంగా ఇప్పటి వరకు 35 వేల మంది దారకాస్తులు పెట్టుకోగా 16 వేల మందికి కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఇంకా అనేక కుటుంబాలకు అందలేదు. వారంత కొంత ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. ఇదే అదనుగా కొందరు దళారులు కార్డులు ఇప్పిస్తామని డబ్బులు దండుకుంటున్నారు. అనేక మంది సామాన్యులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. అదే విధంగా రేషన్ దుకాణాల వద్ద ఎదురైతున్న సమస్యలు వంటి వాటిపై ఉప్పల్ ఎఎస్ఓ సద్య తో మాట్లాడగా ఆమె వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు ఎంపిక పంపిణి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పారు. ఎవరు కూడ ఆందోళన చెంద వద్దని అరహత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ రేషన్ కార్డు వస్తది అన్నారు. సుమారు రెండువేల అయిదు వందల దరకాస్తులు డీఎస్ఓ కార్యాలయంలో ఎనమిది వేల దరఖాస్తులు ఉప్పల్ ఎఎస్ఓ కార్యాలయంలో 16 వేల దరఖాస్తుకు మండల ఇన్స్పెక్టర్ల పరిధిలో పరిశీలనలో ఉన్నాయని ఆమె ఈ సందర్భంగా వివరించారు. రేషన్ కార్డుల కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వ వద్దని ఏదైనా సమస్య ఉన్నా సమాచారం కోసం తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. సక్రమంగా దరకాస్తులు చేసుకొని కారణంగా సుమారు 12 వందల దరఖాస్తులు రిజక్ట్ చేయటం జరిగింది. వారు మరో సారి దరకాస్తు చేసుకోవాలని ఆమె సూచనలు చేశారు. తమ పరిధి నాలుగు మండలాల్లో 222 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రస్తుతం 18 లైసెన్స్ లు కాలీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది అని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## ఓపెన్ నాలాపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో చేపట్టిన ఓపెన్ నాలా అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మహాదేవపురం లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఓపెన్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, సిద్ధార్థ నాయుడు,వెంకటేశ్వర రెడ్డి, రాధాకృష్ణ,రంగారావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిరుపేదల పాలిట వరం షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 29 (నినాదం) :** నిరుపేదల పాలిట వరం కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. అల్వాల్ సర్కిల్లోని అల్వాల్ మండల రెవిన్యూ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక కార్పొరేటర్లు , ఎమ్మార్వో రాములు తో కలిసి పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.అల్వాల్ మండల పరిధిలోని 64 కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు కార్పొరేటర్లు ఎమ్మార్వో గారితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లో జగదీష్ గౌడ్, మురుగేష్, బి ఆర్ ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్,మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న తోట నరేందర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, చిన్న యాదవ్, మధు సూదన్ రెడ్డి ,శివ గౌడ్, శరణ్ గిరి, సురేష్, హేమంత్ పటేల్, రమేష్,అరుణ్ రావు, ప్రశాంత్ రెడ్డి, పవన్ రేవంత్ రెడ్డి, అరవింద్, సురేష్, జావేద్ , సాయి గౌడ్ , సుమన్ గౌడ్, శోభ, సులోచన , కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలి

### ప్రైవేటు ఆసుపత్రులను నిత్యం తనిఖీలు చేయాలి

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్



**జవహర్ నగర్ జులై 29 ( నినాదం):** జవహర్ నగర్ లో తక్షణమే వంద పడకల ఆస్పత్రిని నిర్మించాలని తద్వారా గరీబోళ్ళు ఎక్కువగా నివసించే కార్పొరేషన్ లో పేదలకు త్వరగా వైద్య సౌకర్యం కల్పించి ప్రజలను ప్రైవేటు ఆసుపత్రిల వైపు వెళ్లకుండా చూడాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మీడియాతో మాట్లాడుతూ, ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని ప్రైవేటు ఆసుపత్రులు ప్రజలను మోసం చేస్తున్నాయని ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల నేడు హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లో మోసం జరిగిందని ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిత్యం తనిఖీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు ఐవీఎస్, సరోగసి పేరుతో టెస్ట్ ట్యూబ్ ద్వారా పిల్లలు పుట్టిస్తామని అమాయక దంపతులను మోసం చేసి వేరే వారి డీఎన్ఏ తో సరోగసి ద్వారా పిల్లలను పుట్టించడం జరుగుతుందని దీనికి సుమారు 30 లక్షల వసూలు చేసి బాబు పుట్టాక ఆ బాబు యొక్క డిఎన్ఏ దంపతులది కాదని తెలిసి ఆ దంపతులు మోసపోయామని గ్రహించేంతవరకు ఆస్పత్రి నిర్వాహకులు చెప్పకపోవడం గతంలో కూడా ఇలాగే చేసిన తూతూ మంత్రం చర్యల వల్ల ఇలాంటి మోసాలు జరుగుతూ ఉన్నాయి అని వారి ఆసుపత్రులను సీజ్ చేయడమే కాకుండా వారి డాక్టరేట్ ను కూడా రద్దుచేసిమరోసారి ప్రాక్టీస్ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ ఒక్క ఆసుపత్రిలోనే కాకుండా అనేక ఆసుపత్రులలో జరుగుతున్నమోసాలని అరికట్టాలని అన్ని ఆసుపత్రులు అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిఘాను పెంచాలని కోరారు. ఈ సమావేశంలో కాప్రా మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి దర్శనం యాదగిరి మాట్లాడుతూ జవహర్ నగర్ లో పుట్టగొడుగుల్లాగా అనుమతులు లేని డాక్టర్లు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజలని మోసం చేస్తున్నారని వారన్నారు. జవహర్ నగర్ లో తక్షణమే పెద్ద ఆసుపత్రిని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇదేరకంగా అనుమతులు లేని డాక్టర్ల చేతులలో పేద ప్రజలు మోసపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమస్యలు పరిష్కరించాలని వినతి



**అల్వాల్, జూలై 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కలిసిన కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు గత కొన్నేళ్లుగా ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణం విషయంలో ఎదురవుతున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ముదిరాజ్ సంఘ భవన నిర్మాణం విషయంలోనడుస్తున్న న్యాయపరమైన కేసులు,భూ వివాదాలు, వంటి కీలక అంశాలపై చర్చ సాగింది. చైర్మన్ సమస్యను గంభీరంగా పరిగణించి, సంఘ నాయకుల నుండి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్య యొక్క ప్రాధాన్యతను గుర్తించిన ఆయన, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయపరమైన పరిష్కారం కోసం ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారని వారన్నారు.చైర్మన్ స్పందనపై సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ విలువైన సమయాన్ని కేటాయించి, సమస్యను ఓపికతో వినడమే కాక, సానుకూలంగా స్పందించినందుకు, కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం తరపున చైర్మన్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నో దఫాలు అధికారులను కలిశాం. కానీ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పందించిన తీరులో నిజమైన నాయకత్వం, బాధ్యతను చూశాం. మాకు ధైర్యం కలిగింది. త్వరలోనే మా భవనం కల నెరవేరుతుందన్న విశ్వాసం కలిగింది."ఈ సమావేశంలో జూపల్లి నాగేంద్రం కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంగినేని శ్రీనివాసులు కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మరియు కొల్లాపూర్ ముదిరాజ్ సంఘానికి చెందిన ముఖ్య నాయకులు, సీనియర్ సభ్యులు, మహిళా ప్రతినిధులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, జూలై 29 (నినాదం):** నేరేడ్‌మేట్ డివిజన్ జె .జె.నగర్ కాలనీ లో గల నాగదేవత దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల అంజయ్య కు అనారోగ్యం ఉన్నారన్న విషయం తెలవగానే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు .ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి , చిందం శ్రీనివాస్, శివ గౌడ్, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, సర్వే నరేష్, శంకర్ రావు , శ్రీనివాస్,రమేష్, నవీన్ రాజ్, అవినాష్,రాజు, సాయి గౌడ్, సుమన్ గౌడ్, రాజేష్, నరేష్,శోభ, మహిళలు , యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలు అనారోగ్యాలకు గురవుతున్నారు

### సెయింటు మైకేల్ స్కూల్ వద్ద ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు



**అల్వాల్, జూలై 29 (నినాదం):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జొన్న బండలోని సెయింటు మైకేల్ స్కూల్ వద్ద మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన చేపట్టారు. నర్సరీ. యూకేజీ. ఎల్కేజీ. పిల్లలను సెల్లార్లో కూర్చోబెడుతున్నారని గాలి ఆడని సెల్లార్ లో కూర్చోవడం పెట్టడం వల్ల పిల్లలు అనారోగ్యాలకు గురి అవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్లు తీసుకున్నప్పుడు మంచి క్లాసు రూమ్ చూపించారని ఇప్పుడు మాత్రం పిల్లలను సెల్లార్ లో కూర్చోబెడుతున్నారని రోడ్డుపై బఠాయించి ఆందోళన చేపట్టారు

## అన్నప్రసాద వితరణలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ లో వెలసిన శ్రీ నాగ ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్లి అమ్మవారి ఒడిబియం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన బీజేపీ నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని స్వయంగా వడ్డన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేవాలయాల్లో ఏర్పాటు చేసే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత పవిత్రమైనదని ఈ అన్న ప్రసాదాలను చెత్తలో పార వేయకుండా అవసరమున్న మేరకే వడ్డించుకుని తృప్తిగా భుజించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు రవి చారి, నిరంజన్, రంగారావు, మురళి, ఎల్లేష్, శివ, సాయి, కుమార్ బస్తీ వాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపండి

**మంత్రి ఉత్తమ్ ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్**



**జగిత్యాల, జులై 29( నినాదం) :** కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్సా రెస్పి ప్రాజెక్టు లోకి భారీగా నీరు చేరిందని ఈ నీటితో మొదటగా చెరువులు నింపాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. మంగళవారం హైదరాబాద్ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ జగి త్యాల రైతన్నలపై ఆలోచన చేసి మంత్రి కి వినతి పత్రం అందించారు. వర్షాల తో ఇప్పటికే ఎస్సా రెస్పిలోకి 93 టి ఎంసిల నీరు చేరిందన్నారు. ప్రస్తుతం లక్ష్య క్యూసెక్కుల స్థిర ఇన్ ఫ్లో ఉందని మరో 40 టి.ఎమ్.సి ల నీరు ఎస్సారెస్పి లోకి రానున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎస్సా రెస్పి లోకి 38 టి. ఎమ్. సిల నీరు చేరగానే పంట పొలాలకు, సాగు అవసరాలకు నీరు విడిచేవా రని పేర్కొన్నారు. ఈ సారి అలా కాకుండా ముందుగా కాకతీయ కాలువ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా చెరువులు నింపాలని కోరారు. ప్రస్తుతం చెరువులు ఎండిపోయి ఉన్నాయని మొదలె చెరువులను నింపితే భూ గర్భ జలాలు పెరుగుతాయని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల జిల్లా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని కాకతీయ కాలువల డిస్ట్రిబ్యూటర్ల ద్వారా చెరువులను నింపేలా జిల్లా కలెక్టర్ కు, ప్రాజెక్టు అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రికి ఇచ్చిన వినతిపత్రం లో కోరారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు**

**6 నెలల్లో నారాయణపూర్ కుడి కాలువ నిర్మాణం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ కార్డులు అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర లోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో గంగాధర మండలానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు ఉత్తర్వులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సర్కారు దశాబ్దం పాటు ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, కార్డులు అందక ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు. ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందని అన్నారు. ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గం లో తొలివిడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అన్నారు. నారాయణపూర్ జలాశయం కుడికాలువ పనులను ఆరు నెలల్లో ప్రారంభించనున్నామని తెలిపారు. దీనివల్ల సాగు విస్తీర్ణం పెరిగి చొప్పదండి నియోజకవర్గం మరింత సస్యశ్యామలం అవుతుందని అన్నారు. రైతుల శ్రేయసే లక్ష్యంగా సాగుకు ముందే ఒకేసారి 9,000 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతు ఖాతాలో జమ చేసామని, 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 78 వేల 500 కు పైగా కొత్త రేషన్ కార్డులు, ఉన్న కార్డుల్లో మార్పు చేర్పులు చేశామని తెలిపారు. ఒక గంగాధర మండలంలోని 5,516 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, ఈ కార్డుల ద్వారా 10 వేల 816 మందికి ప్రతినెలా 64.896 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని, మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా, కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జాగిరపు రజిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ కరుణాకర్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తిరుమలరావు, తహసిల్దార్ అనుపమ రావు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నాటరాజన్‌తో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతల భేటి



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** పార్టీ సంస్థాగత, ఎన్నికల, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల భర్తీపై హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యతన, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు . ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఇంచార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,ఎమ్మెల్యేలు, రాజ్ ఠాకూర్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటపై రైతులు మొగ్గు చూపాలి

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**



**మల్యాల, జులై 29( నినాదం):** ఆయిల్ ఫామ్ పంటలపై రైతులు మొగ్గు చూపాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి భాస్కరు రైతులను కోరారు. మంగళవారం ఆయిల్ ఫామ్ విస్తరణ పథకంపై మల్యాల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట యొక్క అవశ్యకత తెలుపుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై 3 నుంచి 4 ఎకరాలు భూమి కలిగి ఉన్న రైతు మొగ్గు చూపాలని ఆయన సూచిస్తూ ప్రతినెల దిగుబడి ఇస్తూ రైతుకు అధిక ఆదాయం ఇచ్చు ఏకైక పంట ఆయిల్ ఫామ్ అని అన్నారు. కోతుల బెడద, పకృతి వైపరీత్యాల నుంచి తట్టుకునే ఏకైక పంట ఆయిల్ ఫామ్ దీని ద్వారా ఎకరానికి సరాసరి ఆదాయము 10 నుంచి 12 టన్నుల దిగుబడినిస్తూ ఒక్క లక్ష 50 వేల నుంచి 2 లక్షల వరకు ఆదాయము ఉంటుందన్నారు .అనంతరం మండల కేంద్రంలోని కెందే అంజయ్య ఆయిల్ ఫామ్ పంటక్షేత్రంను పరిశీలించి మల్యాల లోని డీసీఎంఎస్, ఫర్టిలైజర్ షాపును అకస్మిక తనిఖీ చేసి షాపులోని లైసెన్స్ ,బిల్లులు పరిశీలించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని ప్రతి షాపు వద్ద స్టాకు బోర్డు, ప్రతి రైతు అమ్మకం రిజిస్టర్లో నమోదు చేస్తూ ఈపాస్ ద్వారా ఎరువులు విక్రయించాలని తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి శ్యాం ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ,లోహియా కంపెనీ ప్రతినిధి అనిల్ ,ఏఈఓ కారుణ్య కుమార్, రైతులు బద్దం రాజేశం, కెంద అంజయ్య, సామ రవీందర్, సంత ప్రతాపరెడ్డి ,బొడ్డు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ఆలిని వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం

**తట్టుకోలేక భార్య ఆత్మహత్యాయత్నం**

**కనీస పలకరింపుకు నోచుకోని వైనం**

**పోలీసులకు ఫిర్యాదు**



**జగిత్యాల, జులై 29(నినాదం) :** కట్టుకున్న భార్యను, కన్న బిడ్డలను వదిలేసిన ఓ ప్రబుద్ధుడు ఏకంగా ఓ ట్రాన్స్ జెండర్ తో సహజీవనం చేస్తున్న ముచ్చట తెలిసిన కుటుంబికులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడగా జగిత్యాల లో చర్చనీయంశంగా మారిన సంఘటన ఇది. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్ కు గత కొన్ని నెలల క్రితం హైదరాబాద్ కు చెందిన దీపు తో జగిత్యాల లో పరిచయం అయ్యింది. ఈ పరిచయం కాస్తా వారిద్దరి మధ్యన సాన్నిహిత్యాన్ని పెంచింది. అన్నపూర్ణ చౌరస్తా లోని బిష్మ నగర్ లో ఉంటున్న దీపు ఇంటికి రాజశేఖర్ రాకపోకలు పెరిగినట్లు స్థానికులు అంటున్నారు. భార్య లాస్యను పిల్లలను పట్టించుకోకుండా ఉంటున్న రాజశేఖర్ గురించి అతని స్నేహితుల ద్వారా లాస్య ఆరా తీసినట్లు తెలిసింది. చివరకు ఓ ట్రాన్స్ జెండర్ తో తన భర్త రాజశేఖర్ సహజీవనం సాగిస్తున్నాడన్న విషయం నిర్ధారణ కాగానే ఆందోళన కు గురైన లాస్య సోమవారం తన ఇంట్లో ఆత్మహత్యాయత్నం చేసినట్లు స్థానికులు అంటున్నారు. కుటుంబికులు చూసి లాస్య ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కై చేర్పించారు. తన భార్యను చూసేందుకు రాని రాజశేఖర్ పై మండిపడ్డ అత్త, మామలు మంగళవారం జగిత్యాల టౌన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు నేరుగా భీష్మ నగర్ లోని దీపు ఇంటికి చేరుకోగా అక్కడే రాజశేఖర్ కంటపడగా పోలీసులు ఇరువురిని స్టేషన్ కు తరలించి విచారణ మొదలెట్టారు. ట్రాన్స్ జెండర్తో ఓ మనిషి సహజీవనం చేస్తున్నాడన్న ముచ్చట జగిత్యాల లో ప్రచారం చర్చనీ యాంశంగా మారింది.

# మైనర్ బాలికపై అత్యాచారం

**నిందితుడికి 10 ఏండ్ల జైలు**

**తీర్పునిచ్చిన న్యాయమూర్తి నారాయణ**

**జగిత్యాల, జులై 29 ( నినాదం )** మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి, పెళ్లి చేసుకొంటానని మాయమాటలు చెప్పి అత్యా చారం చేసిన కేసులో నిందితుడు సంపంగి మహేష్ కు న్యాయమూర్తి నారాయణ 10 ఏండ్ల జైలు శిక్షతో పాటు 5 వేల రూపాయలు జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సెప్టెంబర్ 14 న సంపంగి మహేష్ అనే యువకుడు ఓ మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకొంటానని మోసం చేసి అత్యాచారానికి పాల్పడినట్లు కేసు నమోదైంది. ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసిన పోలీసులు అప్పటి ఇన్స్ పెక్టర్ కోటేశ్వర్, ఎస్. ఐ కిరణ్ కుమార్ లు కోర్టుకు ఆధారాలు సమర్పించగా కేసు పూర్వపరాలను పరిశీలించి, సాక్షులను ప్రశ్నించి తుది తీర్పును వెల్లడించారు. నింది తుడు మహేష్ కు 10 సంవత్సరాల జైలు శిక్ష తోపాటు ఐదు వేల జరిమానా విధిస్తూ ఫస్ట్ ఆడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి నారాయణ తీర్పు నిచ్చారు.

### నేరం చేస్తే శిక్ష తప్పదు..

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌బి మైనర్ బాలికపై అత్యాచారం కేసులో తీర్పు వెల్లడించిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందించి ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సాక్ష్యాలను కోర్టులో సమర్థవంతంగా సమర్పించ డంలో కృషి చేసిన అప్పటి ధర్మపురి ఇన్స్ పెక్టర్ కోటేశ్వర్, ఎస్. ఐ కిరణ్, ఇతర సిబ్బం దినీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారెవరు శిక్ష నుంచి ఎవరు తప్పించుకోలేరన్నారు.


# మున్నూరు కాపులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలి

**సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం**

**అధ్యక్షులు మర్రి అవినాష్**

**మున్నూరు కాపు సంఘం**

**నాయకులకు ఘన సన్మానం**



**జమ్మికుంట, జులై 29 (నినాదం):** మున్నూరు కాపులు ఐకమత్యంతో పోరాడి తమ హక్కు లను సాధించుకోవాలని మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్ అన్నారు. మంగళవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ ల ను మున్సి పల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘ నం గా సన్మానించి, శుభాకాంక్షలు తెలి పారు. రానున్న కాలంలో మున్నూరు కాపులు అందరు ఐక్యం కావాల్సిన అవసరమెంతైన ఉన్నదని రాజకీయంగా,ఆర్థికంగా,అందరం ఎదుగాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య, ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు. మున్నూరు కాపుల ఐక్యత కొరకు పాటు పడతామన్నారు . మున్నూరు కాపుల ను ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు . మున్నూరు కాపులను చైతన్యపరిచి ,రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా కుల బాంధవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కుల ప్రాతిపదికను సంఖ్యాపరంగా మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వారన్నారు. తప్పకుండా మున్నూరుకాపు సోదరులు పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. సన్మానం చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సన్మిత్ర సంక్షేమ సంఘము సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏ బూసి శ్రీనివాస్ (విద్యోదయ), వేల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం

**మంత్రి పొన్నం మాటలు బాధ్యతారహిత్యం**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట, జులై 29 (నినాదం):** రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, కానీ మంత్రి పొన్నం ప్రభాకర్ తమకేమీ సంబంధం లేదన్నట్టుగా కేంద్ర ప్రభు త్వం సరైనటువంటి ఎరువులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని అబద్ధాలు చెప్పడం అతని బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని సంపత్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి రాష్ట్రంలో రైతులు వేసే పంటల వివరాలు, వాటికి కావలసిన ఎరువుల విషయంలో ఒక నివేదిక తయారు చేసుకొని దాని ఆధారంగా ఎరువులు తెప్పించి రైతులను ఆదుకోవడానికి ప్రయత్నించవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం కారణంగానే రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడవలసి వస్తుందని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని సంపత్ రావు ఘాటుగా విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో ఎలాంటి ఎరువుల కొరత లేదని చెప్పడం అతని యొక్క అసమర్థ పాలనకు నిదర్శనమని సంపత్ రావు చురకంటించారు. రైతులు ఎరువుల కొరకు వ్యవసాయ పనులు పక్కనపెట్టి ఎరువుల షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారని, ఈ విషయాలు వ్యవసాయ శాఖ మంత్రికి తెలవకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి వాస్తవ పరిస్థితి తెలుసుకొని రైతులను ఆదుకోవాలని సంపత్ రావు కోరారు. లేనట్లయితే రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఘనంగా నాగుల పంచమి



**వెల్గటూర్,జులై29(నినాదం):**మండలంలో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మండలంలోని పలు గ్రామాలలో మహిళలు వేకువజామునే స్నానమాచరించి,తమకు సమీపంలోని పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.కోరిన కోరికలు తీర్చే నాగమ్మ తమ కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు ప్రార్థించారు.తరతరాలుగా సాంప్రదాయబద్ధంగా పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో శివాలయాలన్నీ కిటకిటలాడాయి.

## నాగుల పంచమి సందర్భంగా ఆలయాల్లో భక్తుల పూజలు



**జమ్మికుంట, జులై 29 (నినాదం):** నాగుల పంచమి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాగ పంచమి పండుగ ను సందర్భంగా మహిళలు ఉదయం నుండి ఆలయాలకు వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని జమ్మికుంట లోని పలు ఆలయాల్లో ప్రజలు ఉదయం వేల నుండే పుట్టల వద్దకు చేరుకొని పూలు పండ్లు నైవేద్యంగా సమర్పించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున పుట్టలో పాలు పోసినట్లయితే కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉండడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనిలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఉదయం వేళ నుండే భారీ సంఖ్యలో మహిళలు తరలి రావడంతో దేవాలయం కిటకిటలాడింది. అదేవిధంగా రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, వీణవంక మండలంలోని శివాలయం రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ పూజారులు నాగుల పంచమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు.

# ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి

**కరీంనగర్ అడిషనల్ డీఎంహెచ్ఓ సుధా రాజేంద్ర**



**జమ్మికుంట, జూలై 29 (నినాదం):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని డాక్టర్ సుధా రాజేంద్ర అడిషనల్ డి ఎం హెచ్ ఓ కరీంనగర్ గారు సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ బిందు,మోహన్ రెడ్డి హెల్త్ హెడ్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ,దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం వాణి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు**

**పంపిణి చేసిన కౌశిక్ రెడ్డి దంపతులు**



**జమ్మికుంట, జూలై 29 (నినాదం):**కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రణవ్**




**జమ్మికుంట, జులై 29 (నినాదం) :** పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రణవ్ బాబు అందజేశారు. నియోజకవర్గపరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు 51,14,000/- విలువ చేసే చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని,చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు.ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.

**ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని, ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజాపాలన చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని ప్రజలు ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నాయకులు వారి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి తెలిసేలా ప్రచారం చేయాల్సిన బాధ్యత ఉందని కార్యక ర్తకు కష్టమొస్తే నాయకుడు కాపాడు కోవాలని మనల్ని నమ్ముకున్న కార్యకర్తలకు ప్రజలకు మనం న్యాయం చేసినప్పుడే వారు మనల్ని విశ్వసిస్తారని వారికి ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు, దేవస్థాన చైర్మెన్ లు సీనియర్ నాయకులు,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్టర్‌ను బంధించిన ఉద్యోగులు





**జమ్మికుంట, జూలై 29 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ నందు విద్యుత్ కాంట్రాక్టర్ను కాంట్రాక్ట్ ఉద్యోగులు తాళం వేసి నిర్బంధించారు.విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగం కోసం గత మూడు సంవత్సరాల క్రితం హుజురాబాద్ మంజు ఎలక్ట్రికల్ సివిల్ వర్కర్ కాంట్రాక్టర్ నరేంద్ర చారి కి రెండు లక్షల మూడు వేల రూపాయలను ఇచ్చినట్లు బాధితులు రచ్చ సతీష్ శ్రీమతి రమేష్ తెలిపారు. తాత్కాలిక ఉద్యోగ పరిమితి పూర్తి అయిన తదుపరి మొదట సెక్యూరిటీ డిపాజిట్ కింద తీసు కున్న రెండు లక్షల మూడు వేల రూపాయలను మాత్రమే అందజేసి దానితోపాటు ఇవ్వవలసిన ఇంట్రెస్ట్ డబ్బులను బ్యాంకు ద్వారా వచ్చినప్పటికీ ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నరేంద్ర చారిని రూములో బంధించి గదికి తాళం వేశారు. దాదాపు 90 వేల రూపా యలను ఇవ్వకుండా మూడు నెలలపాటు తన చుట్టూ తిప్పించు కుంటున్నాడని ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై కాం ట్రాక్టర్ నరేంద్ర చారి మాట్లాడుతూ తాను ఎవరికి ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోలేదని తనకు కుటుంబ సమస్యలు ఉండడం వల్ల వడ్డీ డబ్బులు ఇవ్వడం జాప్యం జరిగిందని బ్యాంకు ద్వారా రావలసిన డబ్బులను వారికి అందజేస్తానని పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తే అద్భుత ఫలితాలు

**వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని**

**విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదవాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**





**మహదేవపూర్ జులై 28, (నినాదం):** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారం వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఆయన అన్నారు. కష్టమైన భౌతిక శాస్త్రంలో పదిమంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాకా శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకుని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని వివరించారు. భవిష్యత్తులో మీరు ఏమవుతారని విద్యార్థులను కలెక్టర్ ప్రశ్నించ లాయర్,ఐఐటి ఇంజనీర్,డాక్టర్,ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా ఉన్నత స్థాయికి తల్లిదండ్రులకు, గ్రామానికి, రాష్ట్రానికి ఆ తర్వాత దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు సాధించుకోవాలని అని అన్నారు. ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కలెక్టర్ కాగలిగానని న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. అనంతరం కనుబొమ్మలతో మహాదేవపూర్ కు చెందిన 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడి వీక్షించారు ఈ టెక్నిక్ ద్వారా మాటలు లేదా సంకేత భాషలు అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదిలికతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమ్మల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్దం అరుణ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, తహసిల్దార్ రామరావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, మధు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగ పంచమి వేడుకలు



**కమలాపూర్ జులై 29 (నినాదం):** మండలంలోని పలు గ్రామాల్లో నాగ పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటుగా పలు గ్రామాల్లో ఉదయం నుండి మహిళలు పిల్లలు నాగ దేవత ఆలయాలు, శివాలయాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల దగ్గర ఉన్న పుట్టలలో పాలు పోసి దుప దీప నైవేద్యాలు సమర్పించి నాగదేవతలకు ఘనంగా పూజలు నిర్వహించారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కమలాపూర్ జులై 29 (నినాదం):** ఆరోగ్య పరిస్థితి బాగా లేక ఆసుపత్రుల పాలై ఇబ్బందులు పడ్డ నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండలంలోని పలు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు రూ 10,76,500 చెక్కులను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు మీ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలన్నారు. చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ అని చెప్పే కౌశిక్ రెడ్డి చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాలా అని ప్రశ్నించారు. ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆశర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్,ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి గూడెపు మోగిలయ్యా, సీనియర్ నాయకులు పోడేటి భిక్షపతి, విష్ణుదాసు వంశీ, మాట్ల రమేష్, తడక శ్రీకాంత్,బాలపురి కనుక రత్నం, కొండ రమేష్,పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల దహనంతో పర్యావరణ పరిరక్షణ

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహాదేవపూర్ జులై 29, (నినాదం):** ఇంటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఇంటింటా జ్వర సర్వే నిర్వహించాలని వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చికిత్స తీసుకుంటున్న ప్రజలను ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని స్నానాలు చేసే భక్తులకు గోదావరిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ నిరంతరం గోదావరి వద్దకు వచ్చే భక్తులపై నిఘా ఉంచాలని ఏదైనా సంఘటనలు జరుగుతే వెంటనే స్పందించాలని గోదావరి నీటిమట్టం ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తే తీర ప్రాంత ప్రజలకు తాగునీరు ఆహారం వైద్య సదుపాయాలు అత్యవసర వనరులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు పాటించాలని అత్యవసర పరిస్థితుల్లో స్థానిక రెవిన్యూ అధికారులను లేదా కంట్రోల్ రూమ్ 9030632608 నెంబర్లను సంప్రదించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామారావు, దేవస్థానం ఈవో మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు

**జాయింట్ కలెక్టర్ రాంబాబు**



**కోదాడ, జులై 29(నినాదం):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు... పట్టణంలోని స్థానిక ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పైలెట్ ప్రాజెక్టు గా ఎంపికైన గుడిబండ గ్రామంలోని లబ్ధిదారులకు నూతనరేషన్ కార్డులు పంపిణీ చేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. ప్రజా పాలన. మీసేవ కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను విచారణ జరిపి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులను ఎంపిక చేశామన్నారు.. ఆర్డీవో సూర్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో తాసిల్దార్ వాజిద్ అలీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి ,కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు ,కాంగ్రెస్ నాయకులు మందలపు శేషు , చిమిరాల పిఏసిఎస్ చైర్మన్ కొత్త రఘు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై స్కాం పై ఈడికి ఫిర్యాదు



**నర్సంపేట, జులై 29 (నినాదం):** హైదరాబాద్‌లో అసెంబ్లీ ఎదురుగా గల ఈడి కార్యాలయం లో సివిల్ సప్లై స్కాం పై మంగళవారం పిర్యాదు చేసినట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శనరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలు దాదాపు 11 వందల కోట్లు కుంబకోణానికి తెర లేపారన్నారు. గతంలోనే అన్ని రకాల ఆధారాలతో హైకోర్టులో చీఫ్ జస్టిస్ ముందు ప్రజా ప్రయోజనాల వాజ్యం వేసినామన్నారు. కోర్టు స్పందించి ఒక నెలలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశించి 17 నెలలైనా వీలు కావటం లేదంటూ కుంటి సాకులతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అప్పటికే నిల్వ ఉన్న 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గ్లోబల్ టెండర్ల రూపంలో నలుగురు బిల్డర్లకు కట్టబెట్టి వాళ్ల ద్వారానే 1100 కోట్ల రూపాయల మామూళ్లు గత ఎంపీ ఎన్నికల ముందు ఢిల్లీకి కప్పం కట్టడానికి వసూలు చేయడం జరిగిందన్నారు. కోర్టు నుండి తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అన్ని రకాల ఆధారాలు, వివరాలతో కూడిన 715 పేజీల ఫిర్యాదును దర్యాప్తు సంస్థ ముందు అందజేశామన్నారు. చాలామంది కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు, ఢిల్లీ పెద్దలు గతంలో ఇన్చార్జిలుగా పనిచేసినవారు ఈ కుంభకోణంలో ఉన్నారని పెద్ది ఆరోపించారు. నేడు అన్ని రకాల ఆధారాలతో, పదిమంది సభ్యులతో కూడిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల బృందం తో కలిసి దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్దితో పాటుమాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ లు శుభాష్ రెడ్డి, నవీన్ కుమార్, మాజీ చైర్మన్ లు సతీష్ రెడ్డి, వాసుదేవరెడ్డి పిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# రైతుల వ్యవసాయ రక్షణకు ఉద్యమాలే శరణ్యం



**నర్సంపేట, జులై 29(నినాదం):** రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపురమేష్ పిలుపునిచ్చారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం మంగళవారం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత,పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారన్నారు. ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని,అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు,పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి ఓంకార్ అన్నారు. నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై, చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర, చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు, మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్ ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్,న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి,కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్,నాయకులు కొండం వీరేంద్ర స్వామి,బిఆర్ఎస్ మండల నాయకులు కడారి కుమారస్వామి, గ్రామ అధ్యక్షులు పెసరు సాంబరాజ్యం,బిఆర్పి నాయకులు బుర్రి సాగర్, తనుగుల శ్రీకాంత్ ఆదివాసి సంఘ నాయకులు ఆకుల కుమార్, మాజీ సర్పంచులు మొలుగూరి చంద్రమౌళి,కర్నే సాంబయ్య, పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య,ఆకుల రాజేందర్,కొప్పుల సమ్మక్క,వక్కల రాజమౌళి, సూరయ్య,గుర్రం రవి,శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**డాక్టర్ వి.నరేష్**

**ఇంటింటి సర్వే నిర్వహించిన వైద్య బృందం**



**హుజూర్‌నగర్, జులై 29(నినాదం):** సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఇంటింటా ఫీవర్ (జ్వరాల) సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా,వి. నరేష్ తెలిపారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డెంగ్యూ ఫీవర్ సర్వేను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 120 ఇండ్లలో ఫీవర్ సర్వే నిర్వహించామని, అందులో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసి వారికి మలేరియా,డెంగ్యూ, ఆర్‌డిటి పరీక్షలు నిర్వహించామన్నారు. వారికి కూడా నెగిటివ్ వచ్చిందన్నారు. మలేరియా, డెంగీలతో పాటు సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి ప్రయత్నిస్తున్నామని అన్ని గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించామన్నారు. జ్వర లక్షణాలు ఉన్నట్లయితే మా యొక్క సిబ్బందితో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకొని రావాలని ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంట్లో ఇంటి ఆవరణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. టైఫాయిడ్ డయేరియా వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చుకొని వడపోసి తాగాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బీపీ టెస్టులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఎ. రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,పంచాయతీ సెక్రెటరీ రేణుక, ఏఎన్ఎం విజయ,ఆశా కార్యకర్తలు భవాని,స్వర్ణ, బూబమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి





**సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**చిలుకూరు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్**

**కోదాడ,జులై 29(నినాదం):** సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ హెచ్ ఎస్ నందు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకి బహుమతులు ఇచ్చామని ఈ సంవత్సరం కుడా ఇస్తామని బాగా చదువుకోవాలనిఅన్నారు. జీవితంలో స్థిర పడాలంటే పదవ తరగతి మొదటి మైలు రాయి అని జీవితంలో స్థిర పడాలంటే తరువాత ఏమి చదవాలో పదవ తరగతి లోనే నిర్ణయించుకోవాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్ బాషలపై పట్టి సాధించిన తదుపరి భవిష్యత్ కొరకు మ్యాథ్స్, సైన్స్ బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సబ్జెక్ట్ పై విజ్ఞాన్ని పెంచుకొని శిక్షణ ద్వారా స్కిల్స్ డెవలప్ చేసుకుని, పర్సనాలిటీ ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థిలకు కంప్యూటర్, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలపై ప్రాథమిక అవగాహన కోసం కంప్యూటర్ ల్యాబ్ లను పాఠశాలలకు అందిస్తామని అన్నారు.

**అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో కలిసి భోజనం**

అంతకుముందు అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లల పేర్లు అడిగి తెలుసుకున్నారు. ధరణి అనే అమ్మాయి తెలంగాణ లోని 33 జిల్లా ల పేర్లు కలెక్టర్ కి వివరించగా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ ...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గర్భిణీల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఓపీ రిజిస్టర్, ఏఎన్‌సి రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం పశు వైద్యశాలని సందర్శించి వర్షాకాలంలో పశువులకి వాక్సిన్స్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపిడిఓ గిరిబాబు,ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఆయుష్ డాక్టర్ సుశీల, ఏపీవో నిర్మల, స్టాఫ్‌నర్సు రజని, పంచాయతీ కార్యదర్శి షరీఫ్ ఉద్దీన్ అంగన్వాడి టీచర్ కవిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ దవాఖానను 30 పడకలుగా మార్చాలి




**నూతనకల్ జులై 29, నినాదం:** గ్రామీణ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మండల కేంద్రానికి 30 పడకల దావఖానగా మార్చాలని ధర్నా నిర్వహించి. వైద్యాధికారి సందీప్, సిహెచ్ఓ చరణ్ లకు వినతి పత్రం అందజేశారు. పివైఎల్ జిల్లా కోశాధికారి రవి,పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి భరత్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. మాట్లాడుతూ ప్రభుత్వ దావఖాన పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందని ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే 30 పడకల దావఖాన మార్చాలని అదనపు డాక్టర్లు నియమించి అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. నైట్ వాచ్మెన్ నియమించి అందుబాటులో స్టాఫ్ నర్స్ ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్, శ్రీను,పాపయ్య, రవి,వెంకన్న,శృతి, హాసన్,శ్రీనివాస్,దేశోజు మధు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన ఎస్సై



**నూతనకల్ జులై 29 (నినాదం):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డు సైదులు అనే వ్యక్తి రెండేళ్ల క్రితం ఐఫోన్ మొబైల్ బొడ్రాయి పండుగ సమయంలో పోగొట్టుకున్నాడు. రూ 95వేల విలువ గలిగిన మొబైల్ ఫోన్ బాధితుడికి ఎస్సై ప్రవీణ్ కుమార్ గుర్తించి సదరు వ్యక్తికి అప్పగించారు. స్పందించి ఫోన్ తిరిగి వచ్చేలా చేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా సింగరేణీ సీఎండీ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి జులై 29, (నినాదం):** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం పుట్టినరోజు సందర్భంగా సింగరేణి కాలరీస్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం భూపాలపల్లి అధ్యక్షులు శ్రీ బుక్యా మోహన్. బానోత్ రాములు, బాబురావు, దేవేందర్ ఆధ్వర్యంలో అమృత వర్షిని అనాథ ఆశ్రమంలో వృద్ధులకు బట్టలను పంపిణీ చేశారు. అలాగే కేటీకే ఓసి టులో బలరాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి, ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రమాకాంత్, అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా అందించాలి

**వ్య.కా.సం. నేత ధనుంజయనాయుడు**



**హుజూర్‌నగర్, జులై 29 (నినాదం):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు రెమి డాల రాజుతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సందర్భం గా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 10000 రూపాయల ఆత్మీయ భరోసాను అందిస్తామని ఇచ్చిన వాగ్దా నాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేర్చడం పట్ల ఆయన హర్షం ప్రకటిస్తూ ముఖ్యంగా ఎలాంటి జీవనాధారం లేని వ్యవసాయ కార్మికులకు తక్షణమే ఆత్మీయ భరోసా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అత్యంత నిరుపేదలైన కేవలం రెక్కాడితే గాని డొక్కాడని దారిద్య రేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపాలిటీలోనూ అలాగే కార్పొరేషన్లలో కూడా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ స్లం ఏరియాలో జీవనం కొనసాగిస్తున్న అందరికీ జాబ్ కార్డులు ఇచ్చి ఆత్మీయ భరోసా అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలో నిర్మించి అందులో నిరుపేదలైన వ్యవసాయ కార్మికుల పిల్లలకు నిర్బంధ ఉచిత విద్య అందించాలని వారికి పౌష్టికాహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బయోమెట్రిక్ ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు

**గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల అకస్మిక తనిఖీ**


**మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని జూలై 29( నినాదం) :** బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం ఆయన మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. గద్దలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ , ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని ఆదేశించారు. ఆయన వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం



**మంచిర్యాల ప్రతినిధి, జూలై29(నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పైకప్పు పెచ్చులుడి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. భవనం పైకప్పు పెచ్చులు ఊడి ఎప్పుడు ఏ ఉద్యోగపై కూలుతుందో అని వైద్య సిబ్బంది నిత్యం క్షణక్షణం భయం భయంగా విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తున్నారు. దూర ప్రాంతం వైద్యం కోసం వచ్చే రోగులు సైతం జంకుతున్నారు. చిన్నపాటి వర్షం పడిన నీరు కారుతుంది. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ఆస్పత్రి పరిశీలించిన ఫలితం లేదు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల ఆసుపత్రికి రోగులు తాకిడి పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ.. మహారాష్ట్ర సరిహద్దులో హైఅలర్ట్



**ఆగస్టు 3 వరకు మావోయిస్టు పార్టీ వారోత్సవాలు**

**నిఘా పెంచిన కోటపల్లి సరిహద్దు పోలీసులు ముమ్మర తనిఖీలు ఫర్రి పాయింట్లపై ప్రత్యేక దృష్టి**

చెన్నూర్ జూలై 29 (నినాదం న్యూస్) చెన్నూర్ నియోజకవర్గం లోని కోటపల్లి, నీల్వాయి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కొనసాగుతున్న విస్తృత వాహన తనిఖీలు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో రామగుండం కమిషనర్, అంబర్ కిషోర్ ఝా మంచిర్యాల డీసీపీ జైపూర్ ఏసీపీ ఆదేశాల మేరకు చెన్నూర్ కోటపల్లి నీల్వాయి పోలీసులు ప్రత్యేక తనిఖీలు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ విస్తృతంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని గ్రామాలలో గ్రామస్తులను మావోయిస్టు వారోత్సవాలపై అవగాహన పరుస్తూ ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేనియెడల 100కు ఫోన్ చేసి తెలపాలని అన్నారు రోడ్డుపై వాహనాల తనిఖీ చేస్తూ అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు మావోయిస్టులు అడవులలో ఉండి హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ సాధించే దేమి లేదు జనజీవన స్రవంతిలో కలసి తమ కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలని,లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటూ పథకాలను అందిస్తుందని చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్ తెలిపారు ఈ తనిఖీల్లో కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ నీల్వాయి ఎస్ ఐ లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలి



**ఆసిఫాబాద్, జూలై 29(నినాదం న్యూస్) :** మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూలూరు యాదగిరి తో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు మాత్రమే ఉపయోగపడతాయని అన్నారు. దీనికోసం ప్రజలంతా అటవీ శాఖతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్ కులకర్ణి, ఝాన్సీరాణి, సెక్షన్ అధికారులు మహేందర్, సతీష్, విజయ్, బీట్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**





**ఆసిఫాబాద్ ,జూలై 29 (నినాదం న్యూస్) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఉషేగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, విద్యా బోధన, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఇప్పటినుండే సాధన చేసే విధంగా ఉపాధ్యాయులు కార్యచరణ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**మంచిర్యాల ప్రతినిధి, జూలై 29(నినాదం):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జి సుభాష్ యాకరన్ అన్నారు. మంగళవారం ఆర్ జీ పీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి అధ్యక్షతన మంచిర్యాల జిల్లా స్థాయి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయితిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలు గెలిచేలా నాయకులు, కార్యకర్తలు ప్రణాళికలు రూపొందించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామంలోని సమస్యలను స్థానిక నేతలు దగ్గరుండి పరిష్కరించాలన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్న గ్రామీణ నాయకులను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పట్టణ, గ్రామీణ స్థానిక పాలనలో అనుభవం ఉన్న నాయకులతో మండలాల సమావేశం నిర్వహించాలని తెలిపారు. సర్వోదయ సంకల్ప 3 రోజుల శిబిరాలను ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంచాయితీ చట్టాలను బలోపేతం చేసేలా ఆర్థిక సంస్కరణలు, ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ నాయకులూ, మంచిర్యాల జిల్లా మాజీ... జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవోదయం పిలుస్తోంది

కార్పొరేట్ పాఠశాలలు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య తో పాటు విద్యార్థులను అత్యున్నతంగా తీర్చిదిద్దుతూ కాగజ్ నగర్ లోని జవహర్ నవోదయ విద్యాలయం ఆదర్శంగా నిలుస్తుంది. నవోదయ విద్యాలయాల్లో 2026 27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశానికి దేశవ్యాప్తంగా నోటిఫికేషన్ విడుదలైంది. దరఖాస్తు సమర్పణకు జూలై 29వ తేదీ ప్రకటించిన ఆగస్టు 13 కు గడువు పెంచారు. పూర్తి వివరాలతో నినాదం కథనం..




**దరఖాస్తు ఆగస్టు 13 వరకు గడువు పెంపు**

**మంచిర్యాల ప్రతినిధి, జులై 29(నినాదం):** జవహర్ నవోదయ విద్యాలయ సమితి 2026-27 విద్యా సంవత్స రంలో ఆరో తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ ఇటీవల విడుదల చేసింది. జులై 29 వరకు దరఖాస్తు చివరి రోజు కాక మంగళవారం గడువును ఆగస్టు 13 కు పొడిగించారు. సీబీఎస్ఈ సిలబస్ బోధన ఉంటుంది. ఎంపికైన విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ఉచితంగా బోధనతో పాటు, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫారమ్ కూడా అందిస్తారు.

## ఇవి అర్హతలు..

నవోదయ విద్యాలయం అడ్మిషన్స్ అర్హతలు దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు ప్రైవేట్/ప్రభుత్వ/ ప్రభుత్వ అనుబంధ పాఠ శాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి. విద్యార్థి వయస్సు 2014 మే1 నుంచి 2016 జూలై 31 తేదీ మధ్యలో(ఈ తేదీలతో సహా) జన్మించి ఉండాలి. విద్యార్థి ఐదో తరగతి చదువుతో పాటు, అదే జిల్లాలో నివాసాన్ని కలిగి ఉండాలి. మొత్తం సీట్లను రూరల్, అర్బన్ కోటా కింద విభజిస్తారు. ప్రతి నవోదయ విద్యాలయంలో 80 సీట్లు ఉండగా గ్రామీణ విద్యార్థులకు 60 సీట్లు, నగర(అర్బన్) విద్యార్థులకు 20 సీట్లు లభిస్తాయి. గ్రామీణ కోటాలోకి రావాలంటే, విద్యార్థి 3వ, 4వ, 5వ తరగతులను పూర్తిగా గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదివి ఉండాలి. ఈ కాలంలో ఒక్క రోజు నగర పాఠశాలలో చదివినా, ఆ విద్యార్థు లను నగర కోటాలో పరిగణలోకి తీసుకుం టారు. విద్యాలయంలో ప్రవేశాల పరీక్ష ఎంపిగా పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. విద్యార్థుల మార్కుల ఆధారంగానే ప్రవేశాలు ఉంటాయి.

**దరఖాస్తు చివరి తేదీ 2025 ఆగస్టు 13 సీబీఎస్ఈ సిలబస్..**

ఆరవ తరగతిలో ప్రవేశం పొందుతే ఇంటర్మీడియట్ వరకు సీబీఎస్ఈ విద్యను ఉచితంగా అందిస్తారు. ఏటా 9వ తరగతి విద్యార్థులను ఇతర రాష్ట్రాలకు పంపిస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి వారిని ఇక్కడికి తీసుకు వస్తారు. అధునా తన వసతులతో కూడిన గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఆరవ తరగతి నుంచి కంప్యూటర్ విద్యను అందిస్తారు. లిచదు వుతోపాటు ఇతర రంగాల్లో శిక్షన నవోద య విద్యాలయంలో చదువుతో పాటు విద్యార్థుల అభిరుచికి అనుగు ణంగా క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం, యోగ, కరాటే వంటి వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. క్రమశిక్షణ, దేశభక్తి, సేవా బావం అలవాటు పడేలా స్కౌట్స్, ఎన్ సీ సీ నిర్వహిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది.

# సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లు



**మంథని జూలై 29 (నినాదం) :** 2025 - 2026 విద్యా సంవత్సరమునకు గాను మంథని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల లో (బాలురు) ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎం.పి.సి, బై.పి.సి గ్రూపులలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయుటకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఊటూరి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో మొదటి సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 31న నిర్వహించడం జరుగుతుందని, పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలురు అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తీసుకొని రాగలరని తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 29(నినాదం) :** జిల్లా లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ రాబోయే మూడు నెలల కాలంలో రీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసినందున సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపడుతున్నామన్నారు ప్రభుత్వం ఆసుపత్రులలో ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు సందర్శిస్తామని తెలిపారు. ఆసుపత్రులలోని జ్వర వార్డులలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది, మందుల వివరాలు, ల్యాబ్ లలో చేస్తున్న వైద్య పరీక్షలు, వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పారిశుధ్య నిర్వహణ, ఇప్పటి వరకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి నమోదైన కేసుల వివరాలు, జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు చెన్న కేశవ్, వైద్యులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల పంచమి వేడుకలు



**మంథని జూలై 29 ( నినాదం):** మంథని మండలంలోని గాజులపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సంతాన నాగేంద్ర స్వామి ఆలయంలో నాగుల పంచమి వేడుకలను భక్తులు మంగళవారం వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు , అర్చనలు చేశారు. రాహు కేతు కుజదోష నివారణ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌతం శశికళ సత్యనారాయణ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**పెద్దపల్లి,జూలై29(నినాదం) :** సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులుసమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృథా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా కూలీలకు రేన్ కవర్స్ అందజేత

**గర్రెపల్లి మాజీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్**



**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం):** గత వారం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వ్యవసాయ నాట్ల పనులకు వెళ్తున్న మ హిళా కూలీలకు రైన్ కవర్స్ అందజేశారు. సుల్తా నాబాద్ మండలం చిన్నకల్వల, ఐతరాజ్ పల్లి గ్రా మాలలో మంగళవారం ఉదయం గర్రెపల్లి మాజీ సర్పంచ్, సుల్తానాబాద్ మండల మాజీ సర్పంచు ల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ అందిం చిన రైన్ కవర్స్ ను గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు మహిళా కూలీలకు అందజేశారు. ఈ వర్షా కాల దృష్ట్యా రానున్న రోజుల్లో అధిక వర్షాలు కు రిసే నేపథ్యంలో వ్యవసాయ పనులకు వెళ్తున్న మహిళా కూలీలు తడవకుండా ఉండటానికి ఈ రేన్ కవర్స్ ఎంతగానో ఉపయోగ పడతాయని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గుర్రం సత్తయ్య గౌడ్, ఐత రాజ్ పల్లి మాజీ వార్డు సభ్యులు మడ్డి సాయి కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఏరుకొండ మొండయ్య గౌడ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గుర్రం భూమయ్య గౌడ్, గుర్రం లక్ష్మణ్ గౌడ్, మెరుగు భూమయ్య, దాసరి రమణారెడ్డి, సురేష్, తిరుపతి, ధర్మయ్య, రామ కృష్ణ, మనోజ్ మహిళలు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా చెట్ల కొమ్మలు

**నస్పూర్ జూలై 29(నినాదం):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ నస్పూర్ డిస్పెన్సరీలో చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయి. అంబులెన్స్ పార్కింగ్ షెడ్డు పైన చెట్ల కొమ్మలు వేలాడుతూ ఉన్నాయి. కార్మికులు కార్మికేత రులు డయాబెటిస్ పరీక్షల నిమిత్తం షెడ్డు కింద కూర్చొని అల్పాహారం , భోజనం చేస్తుం టారు. విధులు నిర్వహించే వాహనాల డ్రైవర్లు మీద పడు తుందో అని ంభయం భయంగా ఉన్నారు. ఇటీవల అంబులెన్స్ రేకుల షెడ్డు పై చెట్ల కొమ్మలు పడి ధ్వంసం చేశాయి. అయినప్పటికీ అధికారులకు తెలిసిన ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో వాహనాల డ్రైవర్ల సైతం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తు న్నారు. ఇప్పటికైనా జిఎం స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## రైతులకు కొరత లేకుండా
# యూరియా సరఫరా చేయాలి
### కలెక్టర్‌తో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, జూలై 29 (నినాదం):** రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లుతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్‌ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం
### రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

**నల్లగొండ ప్రతినిధి జులై 29 (నినాదం):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళ వారం ఆయన నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోనిర్వహించిన నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రాష్ట్రంలో 89లక్షల రేషన్‌కార్డులు ఉండేవని, రెండు కోట్ల 80 లక్షల మంది సభ్యులు ఉండేవారని, ఆ సంఖ్య ఇప్పుడు 97 లక్షలకు పెరిగిందని, మూడు కోట్ల 15 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. సమాజంలో ఎక్కువ శాతం మంది పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు.

నాగార్జునసాగర్ నియోజక వర్గంలోనే కొత్తగా 10800 రేషన్ కార్డు ఇస్తున్నామని, 52,000 మందికి కొత్తగా లబ్ధిదారులను చేర్చడం జరిగిందని తెలిపారు. అర్హులైనవారందరికి రేషన్‌కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగు తుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గత 3సార్లు గరిష్టస్థాయికి నీరు చేరడం అదృష్టం అని అన్నారు.



వ్యవసాయశాఖ, ఇరి గేషన్‌శాఖ సమన్వయంతో గత యాసంగి ,వానకాలం కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించడం జరిగిందని, దేశంలో ఇప్ప టివరకు ఇంతపంట పండలేదన్నారు. పంట పండించడమే కాకుండా ప్రతి గింజ కొంటున్నామని తెలి పారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహకారం అంది స్తానని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపం చంలో నాగార్జున్ సాగర్ ప్రాజెక్టు గొప్పదనాన్ని మర్చిపోలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయలేదని అన్నారు. నల్గొండ జిల్లాలో 4లక్షల 65398 రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా 62155 ఇచ్చామని, నాగార్జునసాగర్ నియో జకవర్గంలో కొత్తగా 10747 కార్డులు ఇవ్వడం సంతోషమని, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత పవర్, అలాగే రైతు రుణమాఫీ, రైతుభరోసా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదిసంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, నియోజకవర్గ అభివృద్ధి పట్టించు కోలేదని అన్నారు. గడచిన 18ఏళ్లలో మొదటిసారిగాజూలైలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి అన్నిగేట్లు తెరవడం చారిత్రాత్మకమని అన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ పెద్దవూర మండలంలోని 1200 కొత్తకార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రేషన్‌కార్డు స్కాలర్షిప్, పాఠశాలలు, ఆరోగ్య విషయాలకు లబ్ధి పొందేందుకు ప్రయోజనం చేకూరుస్తుందని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, చనిపోయిన వారి పేర్లు తొలగించడం, కొత్తవారిని ఎక్కించడంలో ప్రజలు సహకరించాలని, త్రిపురా రం, పెద్దవూర మండలాలలో ప్రజా పాలన సందర్భంగా దర ఖాస్తుల సమర్పణలో తప్పిపోయిన గ్రామాల్లో త్వరలోనే సరి చేస్తా మని, ధాన్యం కొనుగోలులో పెద్దపురం మండల పిఎసి ఎస్ జిల్లాలోని 3వ అతిపెద్ద కేంద్రంగా నిలిచిం దని, సన్న బియ్యంలో సైతం పెద్దవూర రెండవ స్థానంలో ఉందని, రేషన్ కార్డు రాని వారికి వారంలో ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తదితరులు ఉన్నారురాష్ట్ర పౌరస రఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సత్యం, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పాల్గొన్నారు.

# గురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి
### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం





కరీంనగర్ బ్యూరో (నినాదం): గంగాధరలోని మహాత్మ జ్యోతిబా పూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు బీసీ బాలుర వసతి గృహంలో తరగతి గదులను, స్టోర్ రూమును, వాంటాగదిని పరిశీలించారు. విద్యార్థులు కూర్చుండేందుకు సరఫరా చేసిన గ్రీన్ మ్యాట్లను ఉపయోగించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం నుండి సరఫరా ఆయన ప్రతి వస్తువును విద్యార్థుల కోసం వినియోగించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశ్రాంతి తీసుకుంటున్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్యం వస్తే అప్రమత్తంగా ఉండాలని హాస్టల్స్ సిబ్బందికి సూచించారు. నిర్దిష్ట సమయం ప్రకారం వైద్యాధికారితో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మెడికల్ రిజిస్టర్ను తనిఖీ చేసి విద్యార్థులకు ఇచ్చిన మందులను పరిశీలించారు. విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం అందజేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఇక్కడ వంటగది సరుకుల గదిని తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. తరగతి గదులు పరిశీలించిన కలెక్టర్ ఆరవ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్,తధితరులు ఉన్నారు

## చదువుతోనే
# సమాజంలో గౌరవం
### కేంద్రీయ విద్యాలయం ప్రారంభించిన కలెక్టర్



**మంచిర్యాల ప్రతినిధి,జూలై 29, (నినాదం):** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం హాజీపూర్ మండలం గుడిపేటలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయాన్ని షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, 13వ పటాలము కమాండెంట్, సమన్వయకర్త శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య జరుగుతుందని తెలిపారు. ఏ పాఠశాలలో అయినా ఒక ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలలో వివిధ ప్రాంతాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందించబడతాయని, కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్ లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము నేర్చుకున్న క్రమశిక్షణతో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతారని తెలిపారు. ఏకాగ్రతతో కష్టపడే వారు విజయం సాధిస్తారని, తమ జీవితంలో ఎదుర్కొనే హెచ్చుతగ్గులను అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కని కలిసిన టిఎన్జీవో ఉద్యోగులు



**నిజామాబాద్ ప్రతినిధి జులై 29 (నినాదం):** జిల్లా కేంద్రానికి విచ్చేసిన మహిళా శిశు సంక్షేమ శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు, ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రివర్యులు, దనసరి సీతక్క ని ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశానికి మంత్రి సీతక్క హాజరు కాగా టీఎన్జీవో పక్షాన, మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఉద్యోగుల సమస్యలైన పెండింగ్ బిల్లులు, పి ఆర్ సి, ఈ హెచ్ ఎస్ అమలుతో కూడిన ఇతరత్రా అంశాలపై, అంగన్ వాడి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి , కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్ , జిల్లా జాయింట్ సెక్రటరీ జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మంగమ్మ, విజయలక్ష్మి, సునీల్, అంగన్వాడి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అనురాధ తదితరులున్నారు.

NINADAM CINEMA

# మహావతార్ నరసింహ అద్భుతం
### చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్

ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణ గాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి.




ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.





## సతీలీలావతిగా
# లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## తరుణ్‌కు హిట్ ఇచ్చిన
# నువ్వులేక నేను లేను..



2002లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అందమైన కుటుంబ ప్రేమకథ చిత్రం 'నువ్వు లేక నేను లేను'. హీరో తరుణ్ కు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా ఇది. కానీ ఈ సినిమాలో అసలు మొదటగా మహేశ్ బాబుతో చేయాలనుకున్న విషయం ఆసక్తి కరంగా మారింది. తాజాగా ఈ సినిమాకి దర్శకత్వం వహించిన కాశీ విశ్వనాథ్ ఒక ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయం వెల్లడించారు.. సినిమా స్క్రిప్ట్ రెడీ అయిన తర్వాత, నిర్మాత సురేష్ బాబు ఈ కథను మహేశ్ బాబుతో చేద్దామా? అని అడి గారు. దానికి కాశీ విశ్వనాథ్ స్పందిస్తు – 'మహేశ్ తో సినిమా అంటే ఇంకా ఆలస్యం అవుతుంది. ఆయన డేట్స్ కోసం పెద్ద లైన్ ఉంటుంది. ఇప్పటికే నాకు ఆలస్యమైంది. ఇదే తరుణ్‌కు బాగా సరిపోతుందని చెప్పారు. అలా చివరికి మహేశ్ బాబు అవకాశాన్ని వదిలివేయడం తో తరుణ్ ఛాన్స్ దక్కించుకున్నాడు. ఈ చిత్రం విడుదలై మంచి విజయాన్ని సాధించడంతోపాటు, ఆయన కెరీర్‌కు మరోమైలురాయిగా నిలిచింది' అని తెలిపారు..ఒక కథ, ఒక నిర్ణయం.. నటుడి భవిష్యత్తునే మార్చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనం.

## చందమామల కథ స్ఫూర్తితో
# విశ్వంభర

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'కి సంబంధించిన ఆసక్తికర విషయాల కోసం చిరు అభిమానులతో పాటు సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంగతులు పంచుకున్నారు. దీని టీజర్ విడుదలయ్యాక 'అవతార్'కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై మాట్లాడారు. టీజర్ నాకు నచ్చింది కాబట్టి నేను రిలీజ్ చేశాను. అందులో కనిపించిన పాప కాస్ట్యూమ్‌ను చూసి అందరూ నేను అవతార్ సినిమా కాపీ చేసి దాన్ని రూపొందించానని అన్నారు. టీజర్‌లో కనిపించిన కొండలు,ఆ పాప చెవులు చూసి అలా భావించారు. కానీ, కొండలను 'అవతార్' కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు కూడా పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చూసి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను. అవతార్ చూసి కాపీ కొట్టాననే బదులు ఈ కథలను చూసి కాపీ కొట్టాను అంటే చాలా ఆనందించేవాడిని. చందమామ కథల్లో జ్వాలాదీపం అనే సిరీస్ ఉంటుంది. అందులో ఉన్నవే అవతార్‌లో చూపించారన్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్స్ ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. మెయిన్ హీరోయిన్ త్రిష, సెకండ్ లీడ్ ఆషిక వాళ్లిద్దరు మాత్రమే ఉన్నారు. విడిగా నటీమణులు కొన్ని పాత్రల్లో కనిపిస్తారు. స్క్రీన్‌పై వీళ్లందరూ చాలా ఫ్రెష్‌గా ఉంటారు. వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే దీని విడుదల ఆలస్యమవుతుంది. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.




## కింగ్డమ్ నుంచి రగిలే రగిలే
# లిరికల్ సాంగ్ విడుదల
### తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య

విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకె క్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడి సేలా.. శత్రువు బెదిరేలా.. పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీజర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చి తంగా విడుదల చేయాలని భావిం చాం. ఈ సినిమా విడుద లకు ముందు ము ఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈమాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకో వాలని ఉంది. ఈ సినిమా విషయం లో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ-వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురా నుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.



s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741